RNI NO.TELTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

మంగళవారం 21.01.2025 | సంపుటి : 11 సంచిక : 193 | పేజీలు : 12 వెల: రూ. 4/-

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

అమెరికానే ఫస్ట్..

ఇదే నా విధానం..

2025 మనకు స్వేచ్ఛాయుత సంవత్సరం

అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి ట్రంప్ ప్రమాణం

ప్రమాణస్వీకారం చేయించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి

అమెరికా ఫస్ట్ అనేదే నా నినాదం. దేశంలో నేటి నుంచి స్వర్ణయుగం ప్రారంభమైంది. మన అనేక ఆటుపోట్లను, సమస్యలను ధైర్యంగా ఎదుర్కొని నిలబడ్డాం. దేశ సరిహద్దుల రక్షణ మాకు చాలా కీలకం. శాంతిభద్రత విషయంలో మరింత కఠినంగా ఉండాలి. అమెరికా విద్యా వ్యవస్థలో మార్పులు రావాలి. ఇవాళ్టి నుంచి అమెరికా ప్రపంచ దేశాల గౌరవం పొందుతుంది. దేశంలో నేర ఘటనలు తగ్గించాల్సిన అవసరం ఉంది. అమెరికా పేరు నిలబెట్టేందుకు ప్రజలంతా ముందుకు రావాలి.

– అమెరికా అధ్యక్షుడు ట్రంప్

తొలుత బాధ్యతలు స్వీకరించిన ఉపాధ్యక్షుడు జెడి వాన్స్

కార్యక్రమానికి ప్రపంచదేశాల నుంచి విచ్చేసిన అతిరథ మహారథులు

భారత్ నుంచి హాజరైన విదేశాంగ మంత్రి జైశంకర్, ముఖేశ్ అంబానీ

వాషింగ్టన్(జనంసాక్షి): అమెరికా నూతన అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకారం చేశారు. వాషింగ్టన్‌లోని క్యాపిటల్ హిల్ రోటుండాలో అట్టహాసంగా జరిగిన ఈ కార్యక్రమానికి ప్రపంచ దేశాలకు చెందిన పలువురు అగ్రనేతలు, పారిశ్రామిక, టెక్ దిగ్గజాలు, అతిరథ మహారథులు హాజరయ్యారు. వీరందరి సమక్షంలో అగ్రరాజ్యం 47వ అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణస్వీకారం చేశారు. గతేడాది నవంబర్‌లో జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన 78 ఏళ్ల ట్రంప్ చేత అమెరికా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జాన్ రాబర్ట్స్ ప్రమాణం చేయించారు. 1861లో అబ్రహాం లింకన్ ప్రమాణస్వీకారం చేయడానికి ఉపయోగించిన బైబిల్, తన బైబిల్‌ను చేతిలో పట్టుకొని ట్రంప్ బాధ్యతలు స్వీకరించారు. ట్రంప్ కంటే ముందు ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ప్రమాణ స్వీకారం చేశారు. దేశ, విదేశీ అతిథులతో క్యాపిటల్ హిల్ రోటుండా కిటకిటలాడింది. ప్రమాణస్వీ కారోత్సవానికి ముందు జో బైడెన్‌ను కలిసేందుకు ట్రంప్ శ్వేత సౌధానికి వెళ్లగా.. ఆయనకు బైడన్ దంపతులు సాదరస్వాగతం పలికారు. పరస్పరం కరచాలనం చేసుకున్నారు. అనంతరం శ్వేతసౌధం నుంచి వాషింగ్టన్ డీసీ క్యాపిటల్ హిల్‌లోని రోటుండా ఇండోర్‌లో జరిగే ప్రమాణస్వీకా రోత్సవానికి జో బైడెన్, ట్రంప్ ఒకే వాహనంలో వెళ్లారు. భారత్ తరఫున ఈ ప్రమాణస్వీకారోత్సవానికి కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ హాజరయ్యారు. ప్రధాని నరేంద్ర మోదీ తరఫున హాజరైన జైశంకర్.. ట్రంప్‌నకు మోదీ రాసిన లేఖను అందజేసారు. మెరికా అధ్యక్షుడి ప్రమాణస్వీకార వేడుకకు భారత్ తరఫున ప్రాతినిధ్యం వహించే అరుదైన

మిగతా 2లో..

కంగ్రాట్స్ మై డియర్ ఫ్రెండ్'..

అమెరికా 47వ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన ట్రంప్‌నకు ప్రధాని మోదీ అభినందనలు తెలిపాడు. ట్రంప్ తో మరోసారి కలిసి పనిచేసేందుకు ఆసక్తిగా ఉన్నానని పేర్కొన్నారు. ఇరు దేశాలు ప్రయో జనం పొందడానికి, ప్రపంచానికి మంచి భవిష్యత్తు అందించడానికి ఎదురుచూస్తున్నట్లు తెలిపారు పదవీకాలం విజయవంతంగా సాగాలని భారత ప్రధాన మంత్రి మోదీ ఆకాంక్షించారు

పెట్టుబడులే లక్ష్యంగా సీఎం రేవంత్ దావోస్ పర్యటన

దావోస్‌లో నాలుగు రోజుల పాటు జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో పాల్గొననున్న ముఖ్యమంత్రి బృందం

హైదరాబాద్,జనవరి20(జనంసాక్షి): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం దావోస్ చేసుకుంది. ఆయనవెంట ఐటి మంత్రి శ్రీధర్ బాబు, ఐటి సెక్రటరీ జయేశ్ రంజన్ ఇతర ప్రతినిధులు ఉన్నారు. సింగపూర్ పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకుని ఆదివారం రాత్రి దావోస్ పర్యటనకు బయలు దేరింది. దావోస్‌లో నాలుగు రోజుల పాటు జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో పాల్గొంటారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరం వేదికగా తెలంగాణకు ఉన్న సానుకూలతలను చాటి చెప్పి పెట్టుబడులను తెచ్చే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి బృందం దావోస్ పర్యటనకు వెళ్లింది. పెట్టుబడుల ఆకర్షణ లక్ష్యంగా దావోస్ లో రేవంత్ రెడ్డి పర్యటన కొనసాగుతుంది. ప్రపంచ అగ్రశ్రేణి పరిశ్రమలు, సంస్థల అధినేతలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీకానున్నారు. పెట్టుబడుల గమ్యస్థానంగా తెలంగాణను ప్రపంచానికి పరిచయం చేసేందుకు దావోస్ పర్యటనను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తోంది. గత ఏడాది దావోస్ పర్యటన సందర్భంగా రాష్ట్రానికి రూ.40 వేల కోట్ల పెట్టుబడులను ప్రభుత్వం సమీకరించింది. ఈసారి

మిగతా 2లో..

కేసు పోలీసుల చేతుల్లో ఉండుంటే..

మరణశిక్ష పడేది

: సీఎం మమతా బెనర్జీ

కోల్‌కతా(జనంసాక్షి): దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఆర్జీకర్ ఆస్పత్రి వైద్యురాలిపై హత్యాచారం కేసులో దోషి సంజయ్ రాయ్‌కి న్యాయస్థానం జీవిత ఖైదు విధించిన సంగతి తెలిసిందే.దీనిపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందించారు. ఈ తీర్పుపై తాను సంతృప్తి చెందలేదని అన్నారు."జూనియర్ వైద్యురాలి హత్యాచార ఘటనకు

మిగతా 2లో..

సంజయ్‌రాయ్‌కి జీవిత ఖైదు

ట్రెయినీ వైద్యురాలిపై హత్యాచారం కేసులో శిక్షవిధింపు

బాధితురాలి కుటుంబానికి రూ.17 లక్షల పరిహారం

కోల్‌కతాలోని సీల్దా కోర్టు సంచలన తీర్పు

నేను నిర్దోషిని..

కారణం లేకుండానే కేసులో ఇరికించారు

తీర్పుకు ముందు సంజయ్ వాదన

కోల్‌కతా,జనవరి20(జనంసాక్షి): కోల్‌కతా ఆర్‌జీకర్ మెడికల్ కాలేజీలో ట్రెయినీ వైద్యురాలిపై హత్యాచారం కేసుకు సంబంధించి దోషి సంజయ్ రాయ్ కి కోల్‌కతాలోని సిల్దా కోర్టు జీవిత ఖైదు శిక్ష వేస్తూ తీర్పు నిచ్చింది. ఈ కేసులో ఇప్పటికే విచారణను పూర్తి చేసిన కోల్‌కతాలోని సీల్దా కోర్టు.. గత శనివారం సంజయ్ రాయ్ దోషి అని తేల్చింది. ఈ కేసులో సోమవారం తీర్పును వెలువరిస్తామని చెప్పిన కోర్టు.. తాజాగా అతడికి జీవిత ఖైదు విధిస్తూ తీర్పును ఇచ్చింది. ఇక సంజయ్ రాయ్ కి ఏం శిక్ష విధిస్తారని దేశం మొత్తం తీవ్ర ఉత్కంఠగా ఎదురుచూస్తుండగా.. అతడికి జీవిత ఖైదు విధించారు. మరోవైపు ఇంత దారుణంగా హత్యాచారం చేసిన సంజయ్ రాయ్ కి ఉరిశిక్ష విధించాలనే డిమాండ్లు వెల్లువెత్తాయి. కేసులో తీర్పు ఇవ్వడానికి ముందుగా సీల్దా కోర్టు జడ్జి జస్టిస్ అనిర్బన్ దాస్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసు అరుదైనది అని తాను భావించడం లేదని.. అందుకే చనిపోయే వరకు జైలు శిక్ష అనుభవించాలని తీర్పును ఇస్తున్నట్లు ప్రకటించారు. ఇదే సమయంలో ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన బాధితురాలి తల్లిదండ్రులకు రూ. 17 లక్షల పరిహారం చెల్లించాలని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని కోర్టు ఆదేశించింది. 2023 ఆగస్ట్ 9వ తేదీ రాత్రి కోల్‌కతాలోని ఆర్జీకర్ హాస్పిటల్ సెమినార్ రూమ్‌లో నిద్రిస్తున్న

మిగతా 2లో..

అమెరికాలో కాల్పులు.. హైదరాబాద్ యువకుడి మృతి

హైదరాబాద్(జనంసాక్షి): అమెరికాలో కాల్పుల కలకలం చోటుచేసుకుంది. ఈ ఘటనలో హైదరా బాద్‌కు చెందిన ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. చైతన్యపురి పరిధిలోని ఆర్కేపురం గ్రీన్ హిల్స్ కాలనీకి చెందిన కొయ్యాడ చంద్రమౌళికు మారుడు రవితేజ మృతి చెందాడు.అతడి మరణ వార్త విని కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. 2022 మార్చిలో అమెరికా వెళ్లిన రవితేజ మాస్టర్స్ పూర్తి చేసి ఉద్యోగ అన్వేషణలో ఉన్నాడు. వాషింగ్టన్‌లో దుండగుల కాల్పుల్లో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు.

మైనింగ్‌కు వ్యతిరేకంగా గ్రామస్తుల పోరుబాట

మైలారం గ్రామంలో ఆందోళనకు దిగిన ప్రజలు

ప్రొఫెసర్ హరగోపాల్‌తోపాటు పలువురి అదుపులోకి తీసుకున్న పోలీసులు

అరెస్టులతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు • పోలీసులు, గ్రామస్థులకు మధ్య వాగ్వాదం

నాగర్‌కర్నూల్(జనంసాక్షి): నాగర్‌కర్నూల్ జిల్లా బల్మూర్ మండలం మైలారంలో గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. 'మైనింగ్ వద్దు.. గుట్ట ముద్దు' అనే నినాదంతో రైతులు నేటి నుంచి రిలే నిరాహార దీక్షలకు సన్నద్ధమయ్యారు. దీంతో పోలీసులు ముందస్తుగా పలువురు రైతులు, స్థానికులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తమ గ్రామానికి చెందిన రైతులను అక్రమంగా అరెస్ట్ చేశారని, వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు పెద్ద ఎత్తున మహిళలు, రైతులు రోడ్డుపైకి చేరి నిరసనకు దిగారు. అరెస్టు చేసిన రైతులను వెంటనే విడుదల చేయకపోతే ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించారు. పురుగుల మందు

మిగతా 2లో..

పోలీసులు తమ గ్రామంలో ప్రవేశించుకుండా ముళ్లకంచె వేసిన గ్రామస్థులు

మహిళా కమిషన్ సభ్యులకే

జీతాలు చెల్లించలేని పరిస్థితి

హరీశ్‌రావు

హైదరాబాద్(జనంసాక్షి): సీఎం రేవంత్‌రెడ్డి మాటలు కోటలు దాటుతాయని కానీ చేతలు మాత్రం గల్లీ కూడా దాటదని, ప్రతి నెలా మొదటి తారీఖున ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తున్నామన్న సీఎం, మంత్రుల మాటలు నేతి బీరకాయలో నెయ్యి చందంగా మారాయని అనేకసార్లు రుజువయ్యాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకే కాదు.. మహిళల హక్కులను కాపాడే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన మహిళా కమిషన్ సభ్యులకు గత సంవత్సర కాలం నుంచి రేవంత్ రెడ్డి ప్రభుత్వం జీతాలు ఇవ్వడం లేదని తాజాగా నా దృష్టికి వచ్చింది అని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఈ ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో మహిళా కమిషన్‌కు రూ. 2 కోట్ల 42 లక్షలు కేటాయించినప్పటికీ విడుదల

మిగతా 2లో..

జీవాంజి దీప్తికి గవర్నర్ ప్రతిభా పురస్కారం

పలువురికి అవార్డులను ప్రకటించిన రాజ్‌భవన్

హైదరాబాద్(జనంసాక్షి): 'గవర్నర్ ప్రతిభా పురస్కారాలు-2024' అవార్డులను తెలంగాణ గవర్నర్ కార్యాలయం ప్రకటించింది. ఈ అవార్డులకు ఎంపికైన 8 మంది జాబితాను వెల్లడించింది.వివిధ రంగాల్లో సేవలందించిన వ్యక్తులు, సంస్థలకు ఈ అవార్డులను ప్రదానం చేస్తారు. ఈ నెల 26న తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఈ అవార్డులను అందించనున్నారు. ఈ మేరకు గవర్నర్ కార్యాలయ ముఖ్యకార్యదర్శి దాన కిశోర్ ప్రకటన విడుదల చేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా నాలుగు రంగాలకు చెందిన వారికి ఏటా పురస్కారాలు ఇవ్వాలని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ నిర్ణయించారు. పర్యావరణ పరిరక్షణ, దివ్యాంగుల సంక్షేమం, క్రీడలు, సాంస్కృతిక విభాగాల్లో గత ఐదేళ్లుగా ఉత్తమసేవలు అందిస్తున్న వారికి గవర్నర్ ప్రతిభా పురస్కారాలు ఇవ్వనున్నారు. సంస్థలు, వ్యక్తులకు వేర్వేరు కేటగిరీల్లో ఈ అవార్డులు ఉంటాయి. అవార్డు కింద రూ.2 లక్షలు, జ్ఞాపిక ఇవ్వనున్నారు.

అవార్డుకు ఎంపికైన వారు..

దుశర్ల సత్యనారాయణ, అరికపూడి రఘు, పారా ఒలింపిక్ విజేత జీవాంజి దీప్తి, ప్రొఫెసర్ ఎం.పాండురంగారావు, పి.బి.కృష్ణ భారతికి సంయుక్తంగాధ్రువాంశు ఆర్గనైజేషన్, ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రి, ఆదిత్య మెహతా ఫౌండేషన్, సంస్కృతి ఫౌండేషన్

రేవంత్ పాలన అవినీతిమయం

బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపణ

నిజామాబాద్(జనంసాక్షి): రేవంత్ ప్రభుత్వ పాలన పూర్తి అవినీతిమయంగా మారిందని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. బీజేపీ నిజామాబాద్ జిల్లా కార్యాలయంలో రాజ్యాంగ సంవిధాన గౌరవ ధివస్‌పై

మిగతా 2లో..

ప్రియుడిని చంపిన ప్రియురాలికి ఉరిశిక్ష

తిరువనంతపురం స్థానిక కోర్టు సంచలన తీర్పు ఆమె నేరాన్ని తక్కువగా చేయరాదని భావించిన కోర్టు

2లో

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
21.01.2025

రాహుల్‌గాంధీకి ఊరట

క్రిమినల్ కేసు విచారణను నిలిపివేసిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ,జనవరి20(జనంసాక్షి):
కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి భారీ ఊరట లభించింది. కేంద్ర హోం శాఖ మంత్రి అమి త్‌షా, బీజేపీపై చేసిన వ్యాఖ్యలకు గానూ దాఖలైన పరువు నష్టం కేసులో ఆయనపై క్రిమినల్ చారణను సుప్రీంకోర్టు నిలిపివేసింది. 2018 లో బెంగళూరులో జరిగిన విలేకరుల సమావేశంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షాపై రాహుల్ గాంధీ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. అమిత్ షా ఓ హత్య కేసులో నిందితుడని రాహుల్ ఆరోపించారు. ఆ ఘటనలో రాహుల్‌పై క్రిమినల్ డిఫమేషన్ కేసు బుక్ చేశారు. రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ కార్యకర్త నవీన్ ఝా పరువునష్టం కేసు దాఖలు చేశారు. దీనిపై ట్రయల్ కోర్టు విచారణ జరిపింది. విచారణ సందర్భంగా వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలన్న రాహుల్ అభ్యర్థనను కోర్టు తిరస్కరించింది. దీంతో రాహుల్.. జార?ండ్ హైకోర్టును ఆశ్రయించారు. అయితే, ఈ విషయంలో జోక్యం చేసుకోవడానికి కోర్టు నిరాకరించింది. దీంతో రాహుల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

RC No. 03/COMM/HYDRAA/ 2024-25. Dt: 20.01.2025
Department:
MUNICIPAL ADMINISTRATION DEPARTMENT – TELANGANA
COMMISSIONER HYDRAA
Tender ID: 570636
Subject: Supply of 55 Mahindra Scorpio Classic with customisation from manufacturers or Authorized dealers to HYDRAA

Bid Submission Start Date & Time	21/01/2025 1	1:00 AM
Bid Submission Closing Date & Time	04/02/2025	01:00 PM
Opening of Technical Evaluation:	04-02-2025,	2PM
Opening of Price / Financial Bid:	04-02-2025,	2.30 PM

Details are available on www.eprocurement.telangana.gov.in
Contact Person Mobile no. MTO, HYDRAA, TG, SEC'BAD
+91 8712596725
Sd/- COMMISSIONER, HYDRAA, SEC'BAD, TELANGANA.

RC No. 04/COMM/HYDRAA/ 2024-25. Dt: 20.01.2025
Department:
MUNICIPAL ADMINISTRATION DEPARTMENT – TELANGANA
COMMISSIONER HYDRAA
Tender ID: 570627
Subject: Procurement of 21 Nos. of DRF Trucks [Customized Emergency Response Vehicles] Having GVW of 10-12 Ton Capacity to the Commissioner, HYDRAA, Secunderabad along with 3 years of Warranty

Bid Submission Start Date & Time	21/01/2025	11:00 AM
Bid Submission Closing Date & Time	04/02/2025	11:00 AM
Opening of Technical Evaluation:	04-02-2025,	12PM
Opening of Price / Financial Bid:	04-02-2025,	12.30 PM

Details are available on www.eprocurement.telangana.gov.in
Contact Person Mobile no. MTO, HYDRAA, TG, SEC'BAD
+91 8712596725
Sd/- COMMISSIONER, HYDRAA, SEC'BAD, TELANGANA.

పెట్టుబడులే లక్ష్యంగా సీఎం రేవంత్

దావోస్ పర్యటన

అంతకు మించి పెట్టుబడులను తేవడమే లక్ష్యంగా తమ పర్యటన కొనసాగుతుందని సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల అధికారులతో సమీక్షలో వెల్లడించారు. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, రాష్ట్రంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి ప్రాజెక్టులతో అంతర్జాతీయ దిగ్గజ కంపెనీలు పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శిస్తాయనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు హైదరాబాద్ అడ్డాగా మారింది. ఐటీ, ఏఐ, ఫార్మా, తయారీ రంగాలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలతోపాటు ఇటీవల ప్రకటించిన పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి విధానం (క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ)పై ప్రముఖ కంపెనీలు ఆసక్తి ప్రదర్శిస్తున్నాయి. గత ఏడాది దావోస్ పర్యటనతోపాటు అమెరికా, దక్షిణ కొరియా పర్యటనలతో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయి. కాగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో మరో భారీ ఐటీ పార్కు ఏర్పాటు కానుంది. రూ.450 కోట్లతో కొత్త ఐటీ పార్కును ఏర్పాటు చేసేందుకు

సింగపూర్‌కు చెందిన క్యాపిటల్ ల్యాండ్ కంపెనీ ముందుకు వచ్చింది. సుమారు 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో అత్యాధునిక సౌకర్యాలతో ఈ ఐటీ పార్కును ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. దావోస్ వేదికగా మంగళవారం నుంచి నాలుగు రోజులపాటు జరిగే 'ప్రపంచ ఆర్థిక ఫోరం' వార్షిక సదస్సులో ఈ బృందం పాల్గొననుంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కంపెనీలు ఈ సదస్సుకు హాజరు కానున్న నేపథ్యంలో.. ఆ వేదికపై తెలంగాణలో కంపెనీల ఏర్పాటుకు ఉన్న అనుకూలతలను వివరించి, హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి పెట్టుబడుల గమ్యస్థానంగా పరిచయం చేయనున్నారు.ప్రపంచ ఆర్థిక సదస్సులో "ఒక దేశం ఒకే పెవిలియన్' గా భారత్ గా ప్రదర్శన జరగనుంది. దావోస్ లో 6 రాష్ట్రాలకు అవకాశం కేంద్ర ప్రభుత్వం కల్పించింది. ఎపి, తెలంగాణ, తమిళనాడు, మహారాష్ట్ర, యూపీ, కేరళ రాష్ట్రాలకు అవకాశం లభించింది. ముగ్గురు సిఎంలు మాత్రమే హాజరయ్యేందుకు కేంద్రం అనుమతించింది. చంద్రబాబు, రేవంత్ రెడ్డి, ఫడణవీస్ లు మాత్రమే హాజరు కానున్నారు. భారత్ నుంచి హాజరయ్యే ప్రతినిధి బృందంలో ఐదుగురు కేంద్రమంత్రులు ఉండనున్నారు. రేపు సిఐఐ సెషన్ లో గ్రీన్ హైడ్రోజన్ పై ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు బృందం చర్చ జరపనున్నారు. ఈ సందర్భంగా రోజుకు కనీసం పదిమందికి పైగా సమావేశాల్లో పాల్గొననున్నారని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

రేవంత్ పాలన అవినీతిమయం

సోమవారం వర్క్ షాప్ నిర్వహించింది. ఈ వర్క్‌షాప్‌లో ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. పసుపు బోర్డు దేశానికే గర్వకారణమని చెప్పారు. పసుపు బోర్డు సాధించిన ఎంపీ ధర్మపురి అరవింద్‌కు అభినం దనలు తెలిపారు. ప్రభుత్వంలో 13 కుంభకోణాలు జరిగాయని.. వాటిని ఆధారాలతో సహా బయట పెట్టినా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి ఎఫ్.ఆర్.బి.ఎం పరిధిని దాటి విపరీతంగా అప్పులు చేస్తున్నారని ఆరోపించారు.

మహిళా కమిషన్ సభ్యులకే జీతాలు చెల్లించలేని పరిస్థితి

చేసింది రూ. 20 లక్షలకు మించి లేదు. న్యాయమూర్తులతో సమా నంగా వ్యవహరించబడే మహిళా కమిషన్ సభ్యులకే జీతాలు చెల్లించలేక పోతే ఈ ప్రభుత్వం సామాన్య మహిళల హక్కులను ఏ విధంగా కాపాడుతుంది..? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. వెంటనే మహిళా కమిషన్ సభ్యుల పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని, ఇక నుంచి మొదటి తారీఖునే మహిళా కమిషన్ సభ్యులకు జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కోరుతున్నానని హరీశ్‌రావు తెలిపారు.

మైనింగ్‌కు వ్యతిరేకంగా గ్రామస్తుల పోరుబాట

డబ్బాతో రోడ్డుపై బైఠాయించి ఆందోళన ఉధృతం చేశారు. గ్రామంలోనికి పోలీసులను రానీయకుండా ముళ్లకంచెలు వేశారు. మైలారం గ్రామస్తులు చేపట్టిన ఈ ఆందోళనకు మద్దతు తెలపడానికి హైదరాబాద్ నుండి బయలుదేరి వచ్చిన పౌరహక్కుల నేతలు ప్రొఫెసర్ హరగోపాల్, గడ్డం లక్ష్మణ్ లను కూడా పోలీసులు వెల్దండ వద్ద అడ్డగించి అరెస్టు చేసి పీఎస్‌కు తరలించారు. దీంతో మైలారం గ్రామంలో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. మైనింగ్ కు వ్యతిరేకంగా గ్రామస్తుల నిరసన కొనసాగుతోంది. అయితే రైతులు, గ్రామస్తులను పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసింది. అక్రమ అరెస్టులు ఆపాలంటూ గ్రామస్తులు డిమాండ్ చేసారు. గ్రామానికి పోలీసులు రాకుండా కంచె ఏర్పాటు చేశారు.

రూ.200 నోటు రద్దు ప్రచారాలు నమ్మొద్దు

ఆ ఆలోచన లేదన్న ఆర్‌బిఐ

నకిలీ నోట్లను అరికట్టేందుకు చర్యలు చేపడుతున్నామని వెల్లడి

ముంబై(జనంసాక్షి): ప్రస్తుతం మార్కెట్‌లో 500 మరియు 200 రూపాయల నోట్లు ఎక్కువగా చెలామణిలో ఉన్నాయి. దీనికి సంబంధించి రిజర్వ్ బ్యాంక్ కీలక ప్రకటన చేసింది. ఆర్‌బీఐ నోటిఫికేషన్ కూడా జారీ చేసింది. మార్కెట్లో నకిలీ రూ.200 రూపాయల నోట్లు వస్తున్నాయని, నకిలీ నోట్లను అరికట్టేందుకు చర్యలు చేపడుతున్నామని ఆర్బీఐ తెలిపింది. కొందరు రూ.200 రూపాయల నోట్లను రద్దు

చేస్తున్నట్లు పుకార్లు సృష్టిస్తున్నారని, అలాంటిదేమి లేదని స్పష్టం చేసింది. ఇలాంటి వార్తలను ప్రజలు నమ్మవద్దని సూచించింది. 2000 రూపాయల నోట్లపై నిషేధం తర్వాత దేశంలో నకిలీ 200, 500 రూపాయల నోట్ల చెలామణి నిరంతరం పెరుగుతోందని ఆర్‌బిఐ తెలిపింది. ఇలాంటి పరిస్థితిని క్యాష్ చేసుకోవడానికి కేటుగాళ్లు రంగంలోకి దిగి నోట్లను రద్దు చేస్తున్నట్లు పుకార్లు సృష్టిస్తున్నారని ఆర్బీఐ తెలిపింది. లావాదేవీల సమయంలో ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హెచ్చరించింది. ఇటీవల తెలంగాణలో 200 రూపాయల నోట్లకు కలర్ జిరాక్సులు తీయించి చలామణి చేస్తున్న ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

తెలంగాణ ప్రభుత్వము
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ)
నాగర్‌కర్నూల్ జిల్లా
జి2/1726/2024 తేది: 19-12-2024
గెజిట్ నెం.81/2024
భూసేకరణ, పునరావాస, పున:స్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పున:స్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1) ప్రకారము
ఫారం – 6
ప్రాథమిక ప్రకటన
నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలములోని గుండూర్ గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ.7.10 గుంటలు భూమి మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం క్రింద ప్రజా ప్రయోజనార్థం అనగా డిస్ట్రిబ్యూటరి కెనాల్-64 (ఎంజెఆర్-2) నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టరు, నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ॥లు 7.10 గుం॥ భూమి డిస్ట్రిబ్యూటరి కెనాల్-64 (ఎంజెఆర్-2) నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను ప్రాథమిక ప్రకటన చేయడమైనది. సేకరించదానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.
షెడ్యూల్
గ్రామము: గుండూర్ మండలం:కల్వకుర్తి జిల్లా:నాగర్‌కర్నూల్

క్ర స.	సర్వే నెం. / ఎస్‌డి నెం.	పట్టా/ ఇనాం etc.,	భూ వర్గీ కరణ మెట్ట/ ఆరు తడి/ తరి	భూ సేకర ణకు ప్రతి పాదించిన విస్తీర్ణం ఎ.సెం/ ఎ.గుం	పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల యితర వ్యక్తులు	సరిహద్దులు ఉ	ద	తూ	ప	చెట్లు		నిర్మాణములు	
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
1	429	పట్టా	మెట్ట	0.24	గుండాల భారతయ్య తండ్రి కిష్టయ్య (0.12) గుండాల లింగమయ్య తండ్రి కిష్టయ్య (0.12) గుండాల లక్ష్మమ్మ భర్త నిరంజన్ గుండాల లక్ష్మయ్య తండ్రి రాములు గుండాల జంగమ్మ భర్త బాలయ్య	430	413	428	ఖాళీ	ఖాళీ	ఖాళీ	ఖాళీ	ఖాళీ
2	428	పట్టా	మెట్ట	0.23	గుండాల లక్ష్మమ్మ భర్త నిరంజన్ (0.05) సంబి జంగయ్య తండ్రి వీరప్ప (0.05) భాషమోని రాంచంద్రయ్య తండ్రి కృష్ణయ్య (0.13) సంబి మల్లయ్య తండ్రి భీరయ్య సంబి ప్రమీలమ్మ భర్త వీరప్ప గుండాల కృష్ణయ్య తండ్రి బాలయ్య	430	414	427	429	ఖాళీ	ఖాళీ	ఖాళీ	ఖాళీ
3	427	పట్టా	మెట్ట	0.32	భాషమోని రాంచంద్రయ్య తండ్రి కృష్ణయ్య (0.02) సంబి వీరన్న (0.08) సంబి లక్ష్మయ్య (0.02) సంబి శ్రీనివాసులు తండ్రి రాంచంద్రయ్య (0.10) సంబి జంగయ్య తండ్రి చంద్రయ్య (0.10) సంబి సూరమ్మ భర్త రాంచంద్రయ్య సంబి చంద్రయ్య తండ్రి వీరప్ప సంబి చిన్న వీరప్ప తండ్రి భీరయ్య సంబి ఈరమ్మ భర్త యర్ర వీరప్ప సంబి ఆంజనేయులు తండ్రి వీరయ్య	430	415	426	428	ఖాళీ	ఖాళీ	ఖాళీ	ఖాళీ
4	415	పట్టా	మెట్ట	0.01	లక్ష్మయ్య తండ్రి నర్సింహ్మ (0.01) గందం కిరణ్ ప్రసాద్ తండ్రి శంకరయ్య భాషమోని రాములమ్మ భర్త లక్ష్మయ్య మాడ్గుల గోపాల్ తండ్రి చిన్న నిరంజన్ మాడ్గుల జానయ్య తండ్రి బాలయ్య మాడ్గుల శేఖర్ తండ్రి చిన్న నిరంజన్	427	416	425	414	ఖాళీ	ఖాళీ	ఖాళీ	ఖాళీ
5	426	పట్టా	మెట్ట	0.01	భాషమోని లక్ష్మయ్య తండ్రి నర్సింహ్మయ్య (0.01) తిమ్మసాని పార్వతమ్మ భర్త శ్రీనివాసులు తిమ్మసాని జ్ఞానేశ్వర్ తండ్రి వెంకటేశ్వర్లు తిమ్మసాని వీరయ్య తండ్రి పుల్లయ్య టి.నాగేష్ తండ్రి నారాయణ భాషమోనా రాంచంద్రయ్య తండ్రి కృష్ణయ్య భాషమోని రాములు తండ్రి నర్సింహ్మ తిమ్మసాని వెంకట్రాపమ్మ భర్త బాలరాం భాషమోని లక్ష్మయ్య తండ్రి నర్సింహ్మయ్య బోగరాజు రాములు తండ్రి మల్లయ్య గుర్రపటి శేఖర్ రెడ్డి తండ్రి రాంరెడ్డి	432	425	436	427	ఖాళీ	ఖాళీ	ఖాళీ	ఖాళీ
6	425	పట్టా	మెట్ట	1.08	లక్ష్మయ్య తండ్రి నర్సింహ్మ (0.08) భాషమోని రవీందర్ తండ్రి కృష్ణయ్య (0.03) మాడ్గుల జానయ్య తండ్రి బాలయ్య (0.15) మాడ్గుల శేఖర్ తండ్రి చిన్న నిరంజన్ (0.11) మాడ్గుల గోపాల్ తండ్రి చిన్న నిరంజన్ (0.11)	426	418	426	415	ఖాళీ	ఖాళీ	ఖాళీ	ఖాళీ
7	418	పట్టా	మెట్ట	2.06	భాషమోని రాములమ్మ భర్త లక్ష్మయ్య బోగరాజు సత్యనారాయణ తండ్రి మల్లయ్య బోగరాజు కృష్ణయ్య తండ్రి మల్లయ్య బోగరాజు బాలయ్య తండ్రి మల్లయ్య గుండ్లపల్లి మానస భర్త రమేష్ బాబు	425	408	424, 419	416, 417, 410	ఖాళీ	ఖాళీ	ఖాళీ	ఖాళీ
8	408	పట్టా	మెట్ట	1.03	మన్మదరెడ్డి (0.26) శేఖర్‌రెడ్డి (0.29) నరేందర్ రెడ్డి (0.29) రోడ్డు (0.02) బూజాల చంద్రమ్మ భర్త జోగిరెడ్డి బూజాల మల్లమ్మ భర్త జోగిరెడ్డి బూజాల కృష్ణారెడ్డి తండ్రి నారాయణరెడ్డి బూజాల చంద్రశేఖర్‌రెడ్డి తండ్రి రాంరెడ్డి బూజాల శ్రీనివాస్‌రెడ్డి తండ్రి నారాయణరెడ్డి బూజాల భరత్‌కుమార్ రెడ్డి తండ్రి రాంరెడ్డి బూజాల వెంకట్‌రెడ్డి తండ్రి నారాయణరెడ్డి బూజాల సంతోష్‌రెడ్డి తండ్రి మన్మదరెడ్డి బూజాల నారాయణరెడ్డి తండ్రి జోగిరెడ్డి బూజాల యాదమ్మ భర్త రాంరెడ్డి బూజాల లింగమ్మ భర్త జనార్దన్‌రెడ్డి	418	407	372	409	ఖాళీ	ఖాళీ	ఖాళీ	ఖాళీ
9	409	పట్టా	మెట్ట	0.32	శ్రీనివాస్‌రెడ్డి (0.31) ముత్యం రెడ్డి (0.12) ఎస్. అలివేలు భర్త రాంరెడ్డి బూజాల చంద్రశేఖర్‌రెడ్డి తండ్రి రాంరెడ్డి బూజాల కృష్ణారెడ్డి తండ్రి నారాయణరెడ్డి బూజాల వెంకట్‌రెడ్డి తండ్రి నారాయణరెడ్డి బూజాల లక్ష్మారెడ్డి తండ్రి ముత్తిరెడ్డి బూజాల జోగిరెడ్డి తండ్రి నారాయణరెడ్డి బూజాల ముత్తిరెడ్డి తండ్రి లక్ష్మారెడ్డి బూజాల కొండల్‌రెడ్డి తండ్రి ముత్తిరెడ్డి బూజాల చంద్రమ్మ భర్త జోగిరెడ్డి బూజాల మల్లమ్మ భర్త జోగిరెడ్డి బూజాల మల్లమ్మ భర్త జోగిరెడ్డి బూజాల లింగారెడ్డి తండ్రి శేఖర్‌రెడ్డి బూజాల నరేందర్‌రెడ్డి తండ్రి శేఖర్‌రెడ్డి బూజాల రాంరెడ్డి తండ్రి పుల్లారెడ్డి	410	406	408	404, 405	ఖాళీ	ఖాళీ	ఖాళీ	ఖాళీ
				మొత్తము 7.10									

భూసేకరణ, పునరావాస, పున:స్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పున:స్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1)ని అనుసరించి సంబంధిత వ్యక్తులందరి దృష్టికి ఇట్టి విషయాన్ని తెస్తూ ఈ ప్రకటన జారీ చేయడమైనది.
సదరు చట్టంలోని సెక్షన్ 12లో గల అధికారాలను అనుసరించి జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు, ప్రత్యేక ఉప కలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్ మరియు వారి సిబ్బందికి సదరు భూమిలో ప్రవేశించి సర్వే మరియు యితర పనులు చేపట్టుటకు అధికారమివ్వనైనది.
సదరు చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి జిల్లా కలెక్టరు గారి అనుమతి లేకుండా షెడ్యూల్‌లో ప్రకటించిన భూములకు సంబంధించి క్రయ, విక్రయాలు లేదా ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని తెలియ చేయడమైనది.
సదరు చట్టంలోని సెక్షన్ 15 ననుసరించి ప్రతిపాదిత భూసేకరణపై ఏమైన అభ్యంతరములుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల సంబంధిత వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేదీ నుండి 60 (అరువది) దినముల లోగా ప్రత్యేక ఉప కలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్ గారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకొన వచ్చును.
భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇసుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.
పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పనివేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.
ఇట్టి ప్రతిపాదించిన భూసేకరణ తెలంగాణ ప్రభుత్వము నీటిపారుదల శాఖ జి.ఒ.ఎం.ఎస్.నెం.51, తేది: 25.07.2017 ద్వారా భూసేకరణ, నష్టపరిహారము, పునరావాస, పునరుపాధి కల్పన చట్టము, 2013లోని అధ్యాయము-॥ మరియు అధ్యాయము-॥। అనగా సామాజిక ప్రభావిత అధ్యాయము మరియు ఆహార భద్రత నుండి మినహాయింపును ఇవ్వడము జరిగినది.

సం/- స్పెషల్ డిప్యూటి కలెక్టర్ (భూ.సే), యూనిట్-1, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్
సం/- అదనపు కలెక్టర్, నాగర్‌కర్నూల్
సం/- జిల్లా కలెక్టర్, నాగర్‌కర్నూల్

DIPR RO.No.601/LA/PP/Advt/Pub/2024-25

ప్రియుడిని చంపిన ప్రియురాలికి ఉరిశిక్ష

తిరువనంతపురం,జనవరి20(జనంసాక్షి):
కేరళ రాజధాని తిరువనంతపురం కోర్టు మరో కీలక తీర్పు వెల్లడించింది. ప్రియుడిని చంపిన కేసులో ప్రియురాలికి ఉరిశిక్ష విధిస్తూ సంచలన తీర్పు ఇచ్చింది. 2022లో కేరళలో విషం కలిపిన కూల్‌డ్రింక్ ఇచ్చి ప్రియుడు శరోన్ రాజ్‌ను ప్రియురాలు గ్రీష్మ చంపిన ఘటన సంచలన సృష్టించింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. పూర్తి ఆధారాలు సేకరించి కోర్టుకు సమర్పించారు. ఆధారాలను పరిశీలించిన తిరవనంతపురం కోర్టు.. గ్రీష్మకు ఉరిశిక్ష విధిస్తూ కోర్టు వెలువరించింది.

కేసు పోలీసుల చేతుల్లో ఉంటే..

మరణశిక్ష పడేది: సీఎం మమతా

సంబంధించిన కేసులో దోషికి మరణశిక్ష విధించాలని మేమంతా డిమాండ్ చేశాం. కానీ, అలా జరగలేదు. ఈ కేసును బెంగాల్ పోలీసుల నుంచి బలవంతంగా సీబీఐకి బదిలీ చేశారు. ఒకవేళ ఈ కేసు దర్యాప్తు బెంగాల్ పోలీసుల చేతుల్లోనే ఉంటే దోషికి మరణశిక్ష పడేలా శాయశక్తులా ప్రయత్నించేవారు. అసలు విచారణ ఎలా జరిగిందో తెలియదు. రాష్ట్ర పోలీసులు విచారించిన ఇలాంటి అనేక కేసుల్లో దోషులకు మరణశిక్ష పడింది. ప్రస్తుత తీర్పు సంతృప్తికరంగా లేదు" అని విలేకరుల ఎదుట సీఎం మమతా పేర్కొన్నారు.కాగా.. గతేడాది ఆగస్టు 9వ తేదీ రాత్రి ఆర్జీకర్ ఆసుపత్రి సెమినార్ రూమ్‌లో ఒంటరిగా నిద్రిస్తున్న జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన ప్రకంపనలు సృష్టించింది. ఈ కేసు బెంగాల్ పోలీసుల నుంచి సీబీఐకి బదిలీ అయింది.

సంజయ్‌రాయ్‌కి జీవిత ఖైదు

జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం, ఆపై హత్య జరగడం దేశంలో తీవ్ర సంచలనాన్ని రేపింది. మొదట కోల్‌కతా పోలీసులు ఈ కేసు విచారణ ప్రారంభించగా.. పశ్చిమ బెంగాల్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలతో సీబీఐ రంగంలోకి దిగింది. ఈ నేపథ్యంలోనే స్పెషల్ కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసిన సీబీఐ.. ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్ పేరును మాత్రమే అందులో చేర్చింది. అయితే ఈ ఘటనలో సామూహిక అత్యాచారం విషయాన్ని ఛార్జిషీట్‌లో పేర్కొనలేదు. ఆర్జీకర్ మెడికల్ ఆస్పత్రి ఆవరణలోని సీసీటీవీలో నమోదైన దృశ్యాల ఆధారంగా సంజయ్ రాయ్ ని గతేడాది ఆగస్ట్ 10వ తేదీన కోల్‌కతా పోలీసులు అరెస్ట్ చేశారు. ఇదే కేసులో అరెస్ట్ అయిన ఆర్జీకర్ మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్, తాలా పోలీస్ స్టేషన్ మాజీ ఆఫీసర్ ఇంఛార్జ్ అభిజిత్ మండల్‌లకు ఇప్పటికే బెయిల్ లభించింది. ఈ ఘటనలో సాక్ష్యాలు తారుమారు చేశారనే ఆరోపణలపై వారు అరెస్టు కాగా.. అరెస్ట్ తర్వాత 90 రోజుల్లో పోలీసులు, సీబీఐ ఛార్జిషీట్ ÷ల్ చేయకపో వడంతో వారికి బెయిల్ వచ్చింది. జంజర్యాయ్‌కు జీవిత ఖైదు శిక్ష విధించింది. అతడు మరణించే వరకు జైల్లోనే ఉంచాలని కోర్టు తన తీర్పులో స్పష్టం చేసింది. అలాగే సంజయ్‌రాయ్‌కు రూ.50 వేల జరిమానా సైతం కోర్టు విధించింది.

కారణం లేకుండానే కేసులో ఇరికించారు : సంజయ్

దేశవ్యాప్తంగా పెను సంచలనం రేపిన ఆర్జీకర్ ఆస్పత్రి వైద్యురాలిపై హత్యాచారం కేసులో దోషి సంజయ్ రాయ్ కోర్టులో తన వాదనను వినిపించాడు. శిక్ష ఖరారు చేయడానికి ముందు తన వాదనను వినిపించుకోవడానికి జడ్జి అతడికి అవకాశం కల్పించారు. తాను ఏ నేరం చేయలేదని ఈ సందర్భంగా సంజయ్ కోర్టుకు వెల్లడించాడు .'నేను ఈ నేరం చేయలేదు. ఏ కారణం లేకుండానే నన్ను ఇందులో ఇరికించారు. నన్ను దోషిగా నిలబెట్టారు. ఈ కేసుకు సంబంధించి పలు ఆధారాలు ధ్వంసమ య్యాయని నేను విన్నాను. నన్ను ఇరికించారో, లేదో దానిని బట్టి మీరే నిర్ణయించుకోండి. నాతో బలవంతంగా కాగితాలపై సంతకాలు చేయించారు. నేను అమాయకుడిని. నేను ఎప్పుడూ రుద్రాక్ష ధరిస్తాను. నేను నేరం చేసి ఉంటే.. అవి ఘటనాస్థలంలోనే ఊడిపోయి

అమెరికానే ఫస్ట్..

గౌరవం తనకు దక్కిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ వేడుకకు ముకేశ్ అంబానీ దంపతులు సైతం హాజర య్యారు. పలువురు అమెరికా మాజీ అధ్యక్షులు సతీస మేతంగా ఈ వేడుకకు విచ్చేశారు. బిల్ క్లింటన్, హిల్లరీ క్లింటన్, జార్జి డబ్ల్యూ బుష్, లారా బుష్ తదితరులు విచ్చేశారు. బరాక్ ఒబామా హాజరైనప్పటికీ మిచెల్లీ ఒబామా మాత్రం ఈ వేడుకకు రావడంలేదని ముందే ప్రకటించారు. అమెరికా సుప్రీంకోర్టుకు చెందిన తొమ్మిది మంది జడ్జిలు ఈ వేడుకకు హాజరయ్యారు. ట్రంప్ క్యాబి నెట్‌లో చోటు దక్కించుకున్న నేతలతో పాటు వివేక్ రామ స్వామి, టెస్లా అధిపతి ఎలాన్ మస్క్, జెఫ్ బెజోస్, మార్క్ జుకర్ బర్గ్, సుందర్ పిచాయ్ తదితరులు పాల్గొన్నారు.

'అమెరికా ఫస్ట్' అనేదే నా నినాదం: డొనాల్డ్ ట్రంప్

'అమెరికా ఫస్ట్' అనేదే తన నినాదమని అమెరికా నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన అనంతరం ఆయన ప్రసంగించారు. "అమెరికా అనేక ఆటుపోట్లను, సమస్యలను ధైర్యంగా ఎదుర్కొని నిలబడింది. దేశ సరిహద్దుల రక్షణ మాకు చాలా కీలకం. శాంతిభద్రత విషయంలో మరింత కఠినంగా ఉండాలి. అమెరికా విద్యా వ్యవస్థలో మార్పులు రావాలి. అమెరికా పేరు నిలబెట్టేందుకు ప్రజలంతా ముందుకు రావాలి" అని ట్రంప్ పిలుపునిచ్చారు.భారత్ తరఫున ఈ ప్రమాణస్వీకారోత్స వానికి కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ హాజరయ్యారు.

హైదరాబాద్‌లో టాచ్యోన్ ఐటి సోల్యూషన్స్

గ్లోబల్ డెలివరీ సెంటర్‌ను ప్రారంభించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి): ఐటి రంగంలో మేటి సేవలు అందిస్తున్న హైదరాబాద్ లో మరో సరికొత్త ఐటి కంపెనీ టాచ్యోన్ ఐటి సోల్యూషన్స్ కొ

ఉద్యాన పంటలపై ఫోకస్ చేయాలి

- వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి

హైదరాబాద్, జనవరి 20 (జనంసాక్షి) : ఉద్యాన పంటలపై అధికారులు ఫోకస్ చేయాలని వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి అన్నారు. రైతు కమిషన్ కార్యాలయంలో ఉద్యాన వన పంటలపై ఆ శాఖ ఉన్నతాధికారులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, కమిషన్ సభ్యులు కేవీఎన్ రెడ్డి, రాంరెడ్డి గోపాల్ రెడ్డి, భవానీ రెడ్డి తోపాటు హార్టికల్చర్ డైరెక్టర్ ఐఏఎస్ షేక్ యాస్మిన్ బాషా, ఉద్యానవన శాఖ అధికారి బాబు, రైతు కమిషన్ ఏడీఏ అధికారి సంధ్యారాణి, వ్యవసాయ అధికారి హరి వెంకట ప్రసాద్, సుస్థిర వ్యవసాయ ప్రతినిధి భాస్కర్ పాల్గొన్నారు. రాష్ట్రంలో కూరగాయల పంటల సాగుపై దృష్టి సారించాలని కమిషన్ అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఫెస్టిసైడ్ వాడకం తగ్గించేలా చూడాలని అధికారులకు కోదండరెడ్డి సూచించారు. తక్కువ కాలంలో ఎక్కువ దిగుబడి వచ్చేలా కూరగాయల సాగు అవుతున్నాయని, దాని ద్వారా రైతులు, వినియోగదారులు అనారోగ్యానికి గురవుతున్నారని, సేంద్రియ సాగు ను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. వంకాయ, బెండకాయ సాగులో విపరీతంగా ఫెస్టిసైడ్ వాడుతున్నట్లు అధికారులు కమిషన్ దృష్టికీ తెచ్చారు. క్లస్టర్ సాగులను ప్రోత్సహించాలన్నారు. ప్రభుత్వ సబ్సిడీలను క్లస్టర్ విధానంలో సాగుచేసే రైతులకు మరింత చేరేలా చూడాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉద్యాన పంటలు సాగుచేసే రైతులతో సమావేశాలు, అవేర్నెస్ ప్రోగ్రామ్స్ పెట్టాలన్నారు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి దిశానిర్దేశం చేశారు. త్వరలో హైదరాబాద్ చుట్టుపక్కల జిల్లాలో కూరగాయలు సాగయ్యే తోటలను సందర్శించి రైతులతో ముఖాముఖీ కార్యక్రమాన్ని పెట్టాలని కమిషన్ ఈ సమావేశంలో నిర్ణయం తీసుకుంది. పురుగు మందులను విచ్చలవిడిగా వాడకాన్ని కట్టడి చేయడానికి మండల వ్యవసాయ అధికారి దృష్టి సారించాలన్నారు. దానిపై రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి అధికారులు మానిటరింగ్ చేయాలన్నారు.

ఇంజనీరింగ్ విభాగం ప్రక్షాళన జరిగేనా?

- పుష్కరకాలం పూర్తి చేసుకున్న వారికి ప్రత్యేక మినహాయింపు..!
- అండ దండ లేకుంటే ఆరు నెలలకు ఒకసారి స్థానచలనం

ఖమ్మం జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి) : ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌లోని ఇంజనీరింగ్ విభాగం పరిపాలన అస్తవ్యస్తంగా మారింది. ఉద్యోగులు అందరినీ సమదృష్టితో చూడాల్సిన ఒక అధికారి నచ్చినవారికి అర్హత లేకున్నా ప్రాధాన్యత పోస్టులు కేటాయిస్తూ, నచ్చని వారిని ప్రాధాన్యత లేని పోస్టులకు పంపుతూ ఆ విభాగంపై తన పట్టు బిగించాడు. గత ప్రభుత్వ హయాం నుండే ఈ తంతు ప్రారంభమై ఆ విభాగంలో పెనువేసుకుపోయాడు. ప్రభుత్వం మారినప్పటికీ తన పట్టును మాత్రం అలానే కొనసాగిస్తూ ఉన్నతాధికారులను సైతం తప్పుదోవ పట్టిస్తున్నాడు. టెక్నికల్ విభాగంలో సరైన విద్యార్హత లేని ఓ ఔట్సోర్సింగ్ ఉద్యోగిని డ్రాయింగ్ బ్రాంచ్ లో విధులు కేటాయించడం ఆయన ఏకచత్రాధిపత్యానికి అడ్డం పడుతుంది.

పలుకుబడి ఉంటే ఒకలా.. లేకుంటే మరోలా

కార్పొరేషన్ లో పనిచేసే ప్రతి ఉద్యోగికి సమాన హక్కులు ఉంటాయి. వారి వారి అర్హతలను బట్టి వారికి విధులు కేటాయించాల్సి ఉంటుంది. అయితే ఇంజనీరింగ్ విభాగంలో మాత్రం అందుకు కాస్త భిన్నంగా వ్యవహరించడం పరిపాటిగా మారింది. అధికారుల, రాజకీయ అండదండలు ఉన్నవారికి అర్హత లేనప్పటికీ కోరుకున్న విధులు కేటాయించడం, అవేమీ లేని వారికి ప్రాధాన్యత లేని విధులు కేటాయించడం అక్కడ పరిపాలన తీరును తేటతెల్లం చేస్తోంది. రాజకీయ అండ దండలు ఉన్న కొంతమంది వర్క్ ఇన్స్పెక్టర్లను పుష్కరకాలం గడిచినప్పటికీ స్థాన చలనం చేయకపోవడం, ఎలాంటి అండదండలు లేని వర్క్ ఇన్స్పెక్టర్లను పదేపదే స్థానచలనం కల్పించడం పదేపదే జరుగుతుంది. సోమవారం ఉన్నతాధికారులు ఇచ్చిన ఉత్తర్వుల్లో దీర్ఘకాలికంగా పాతుకుపోయిన కొంతమందిని బదిలీ చేసినప్పటికీ, వివిధ డివిజన్లో ఎన్నో ఏళ్లుగా పనిచేసే వర్క్ ఇన్స్పెక్టర్లను బదిలీ చేయకపోవడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటో వారికే తెలియాలి. వీటి వెనుక ఇంజనీరింగ్ విభాగంలో పనిచేసే అధికారి హస్తం ఉన్నట్లు ఉద్యోగులు చర్చించుకుంటున్నారు. ఇంజనీరింగ్ విభాగంపై కమిషనర్ దృష్టి సారించి పూర్తిస్థాయి ప్రక్షాళన చేస్తేనే పాలన గాడిన పడే అవకాశాలు ఉన్నాయి.

ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభం

ములుగు బ్యూరో,జనవరి20(జనం సాక్షి): ములుగు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి లో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా,స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.,ఎస్పి శభరిష్,అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావులతో కలసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరంటెండెంట్ జగదీష్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ మోహన్ లాల్, డిపిఓ దేవ్ రాజ్, ఎపిడి బాలస్వామి,కిసాన్ సెల్ అధ్యక్షులు రాజేందర్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

కవిత ఫొటో మార్ఫింగ్‌పై చర్యలు తీసుకోండి

- సైబర్ క్రైమ్ కు ఫిర్యాదు చేసిన తెలంగాణ జాగృతి మహిళా విభాగం

హైదరాబాద్, జనవరి 20 (జనంసాక్షి) : పసుపు బోర్డు విషయంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఫోటోలను మార్ఫింగ్ చేసి ఎక్స్ అనే సామాజిక మాధ్యమంలో పోస్ట్ చేసిన అరవింద్‌ఆర్మీ అనే హ్యాండిల్‌తో పాటు దీని వెనక ఉన్న వాళ్లపై కేసు నమోదు చేయాలని తెలంగాణ జాగృతి మహిళా విభాగం సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు సోమవారం నాడు మేడ్చల్ జిల్లా తెలంగాణ జాగృతి మహిళా అధ్యక్షురాలు, కార్పొరేటర్ లలిత యాదవ్ ఆధ్వర్యంలో పలువురు సైబర్ క్రైమ్ పోలీసులను కలిసి ఫిర్యాదు పత్రాన్ని అందించారు. ఫోటోలు మార్ఫింగ్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఒక రాజకీయ పార్టీ సంబంధించిన కీలక నాయకుడి ఆర్మీ అంటూ సోషల్ మీడియాలో విచ్చలవిడిగా అసత్య ప్రచారాలు చేస్తుండడమే కాకుండా ఫోటోను మార్ఫింగ్ చేస్తున్నారని పేర్కొన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో జాగృతి నాయకులు వాసగౌని శోభ గౌడ్, బండారి లావణ్య, స్వప్న రెడ్డి, సింగిరెడ్డి విమల రెడ్డి, శ్రీలత, మహేశ్వరి, రత్న, పెంటమ్మ, ఉన్నారు.

వ్యవసాయ బావులకు త్రీఫేస్ కరెంట్ సరఫరా

- చెన్నారావుపేట విద్యుత్ ఏఈ జోగానంద్
- 'జనంసాక్షి' కథనానికి స్పందన

చెన్నారావుపేట, జనవరి 20 (జనం సాక్షి) : వ్యవసాయ బావులకు విద్యుత్ అధికారులు త్రీఫేస్ కరెంటును సరఫరా చేశారు. సోమవారం "జనం సాక్షి" దినపత్రికలో వ్యవసాయ బావులకు త్రీఫేస్ కరెంట్ కట్... ఎండుతున్న మొక్కజొన్న పంటలు...అని వచ్చిన కథనానికి చెన్నారావుపేట విద్యుత్ ఏఈ జోగానంద్ వెంటనే స్పందించారు. విద్యుత్ లైన్ మెన్ రాంచందర్, జూనియర్ లైన్ మెన్ ప్రవీణ్ లకు మండలంలోని కాల్ నాయక్ తండ గ్రామంలోని రైతుల వ్యవసాయ బావులకు త్రీఫేస్ కరెంటును సరఫరా చేయాలని సోమవారం ఆదేశించారు. దీంతో వారు వెంటనే త్రీఫేస్ కరెంటును సరఫరా చేశారు. రైతులు తమ వ్యవసాయ బావుల కింద సాగు చేస్తున్న మొక్కజొన్న పంటలు ఎండిపోకుండా విద్యుత్ మోటార్ల ద్వారా సాగునీటిని వదిలి కాపాడుకున్నారు. అలాగే రైతులు తమ వ్యవసాయ బావులకు సంబంధించిన పెండింగ్ లో ఉన్న విద్యుత్ బకాయిలు చెల్లించి విద్యుత్ అధికారులు, సిబ్బందికి సహకరించాలని విద్యుత్ ఏఈ జోగానంద్ కోరారు.

నల్గొండలో దిగజారిన ప్రతిపక్షాలు

- ప్రజలు డిపాజిట్లు కోల్పోయేలా ఓడించినా బుద్ధి రాలేదు
- ప్రజల్ని భయందోళనలకు గురిచేసేలా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్లగొండ బ్యూరో, జనవరి20 (జనం సాక్షి) : గతంలోనే తిరుమలగిరి-సూర్యపేట రహదారిలో మీ భూములు పోయాయి,ఫ్లైఓవర్ తో మళ్లీ భూములు కోల్పోతారని ప్రతిపక్షపార్టీలు ప్రజలను భయాందోళనలకు గురిచేసేలా తప్పుడు ప్రచారం చేస్తున్నారని రోడ్డు భవనాలు, సినిమాట్రోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ప్రజలు డిపాజిట్లు కోల్పోయే విధంగా ఓడించినా.. సిగ్గు లేకుండా మాట్లాడటం విడ్డూరమన్నారు. దిగజారి రాజకీయాలు చేస్తే ప్రజలు సహించరన్నారు.అర్వపల్లి -దానంచెర్ల వెళ్లే రహదారిపై అర్వపల్లి వద్ద ఫ్లైఓవర్ వస్తుందని, మీ భూములు పోతాయని లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారు.అర్వపల్లి సర్కిల్ దగ్గర దగ్గర ప్రమాదాల నివారణకు జంక్షన్ ఇంప్రూవ్ మెంట్ వర్క్స్ చేయడంలో భాగంగా సర్వే జరుగుతుంది తప్పితే ప్రత్యేకంగా ఫ్లైఓవర్ నిర్మాణం జరగడం లేదని తెలిపారు.జంక్షన్ ఇంప్రూవ్ మెంట్ పనుల వల్ల ప్రజలది ఒక్క ఇంచు భూమికూడా పోదు.ఇందులో ఎటువంటి అపోహలకు తావులేదని తెలియజేశారు.తెలంగాణకు సంబంధించిన గౌరెల్లి-భద్రాచలం రహదారి గానీ, పెద్దఅంబర్ పేట్,రామోజీ ఫిల్మ్ సిటీ,బాట సింగారం ఫ్లైఓవర్లు కట్టించడం జరిగిందని చెప్పారు.ఎన్.హెచ్-65 ఆరు లేన్లుగా విస్తరించే పనులను వచ్చే మూడు నెలల్లో పనులు ప్రారంభించి,18 నెలల్లో పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటా.ప్రమాద రహిత రహదారిగా మార్చి,2 గంటల్లో విజయవాడకు చేరేలా రోడ్డును అభివృద్ధి చేస్తామన్నారు.161.518 కిలోమీటర్ల పొడవైన రీజినల్ రింగు రోడ్డు ఉత్తర భాగానికి 7104.06 కోట్ల రూపాయలతో 5 ప్యాకేజీలుగా విభజించి టెండర్లు పిలవడం జరిగింది. ఫిబ్రవరి14వ తారీఖున టెండర్లు ఓపెన్ చేసి పనులు ప్రారంభిస్తాం.దక్షిణ భాగం డీపీఆర్ కోసం ఇప్పటికే టెండర్లు పిలవడం జరిగిందని చెప్పారు.నల్గొండ జిల్లా వెలిమినేడు వద్ద ఒక డ్రైపోర్టును నిర్మించాలని ముఖ్యమంత్రితో చర్చించి,నిర్మలాసీతారామన్ కి లేఖ రాయడం జరిగిందని పేర్కొన్నారు.బందర్ పోర్ట్,కాకినాడ పోర్ట్ నుంచి గుండ్రాంపల్లి దగ్గర వెలిమినేడు వద్ద డ్రైపోర్టు ఏర్పాటు చేయాలని ప్రయత్నిస్తున్నాం.గుండ్రాంపల్లి దగ్గర నుంచి రీజినల్ రింగ్ రోడ్డుకు చాలా దగ్గరగా ఉండటం వల్ల తెలంగాణవ్యాప్తంగా సరుకు రవాణాకు సులువుగా ఉంటుందని ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు.2009 లో మంత్రిగా ఉన్నప్పుడు కేంద్రమంత్రిగా ఉన్నటువంటి జైపాల్ రెడ్డి తో మాట్లాడి 4 లైన్ల రహదారిగా విస్తరించడం జరిగిందన్నారు.అప్పుడు కాంట్రాక్టు తీసుకున్న జీఎమ్మార్ సంస్థ 2022 నాటికి 6 లైన్లుగా విస్తరించేలా పనులు చేయాలని నిబంధన ఉన్నప్పటికి రాష్ట్ర విభజన వల్ల నష్టపోయామని ఆర్బిట్రేషన్ కు వెళ్లడం జరిగింది.నేను కేంద్రమంత్రివర్యులు నితిన్ గడ్కరీ ని అనేకసార్లు కలిసి 6 లేన్లు విస్తరించే పనులు మొదలు పెట్టేలా ఒత్తిడి తీసుకురావడం జరిగింది.రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఎక్కడా ప్రజలకు ఇబ్బందులు రాకుండా రహదారులను ప్రణాళికబద్ధంగా అమలు చేస్తున్నాం అన్నారు.

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల ప్రతినిధి, జనవరి 20 (జనంసాక్షి) : ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులపై సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం నాడు మంచిర్యాల జిల్లా నస్పూర్ లో గల కలెక్టర్ కార్యాలయ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావులతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.బెల్లంపల్లి మండల కేంద్రానికి చెందిన కె. లక్ష్మణ్, ఇతరులు తమ దరఖాస్తులో బెల్లంపల్లి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉన్న 24 చెట్లను ఎలాంటి అనుమతులు లేకుండా తొలగించడం జరిగిందని, ఈ విషయంపై తగు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. నస్పూర్ మండలం కృష్ణకాలనీకి చెందిన దొంతుల మొండయ్య తాను రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్నానని, మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మందమర్రి పట్టణం 3వ జోన్ పాలచెట్టు ఏరియాకు చెందిన బొంకూరి మల్లిక తన కుటుంబం 20 సంవత్సరాలుగా అద్దె ఇంట్లో నివసిస్తున్నామని, రెండు పడకల ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి గ్రామానికి చెందిన అఖిలపక్ష నాయకులు తమ దరఖాస్తులో ప్రభుత్వం నూతనంగా మండలాలు ఏర్పాటు చేస్తున్న దృష్ట్యా చంద్రవెల్లి గ్రామపంచాయతీని నూతన మండలంగా ఏర్పాటు చేయాలని కోరారు. నస్పూర్ మండలం శ్రీరాంపూర్ కాలనీకి చెందిన పోలు మౌనిక తనకు నూతన రేషన్ కార్డు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. తాండూర్ మండలం రేచిని గ్రామపంచాయతీ ప్రజలు తమ గ్రామంలో 5 వేల జనాభా ఉందని, ప్రజల సౌకర్యార్థం నూతన మీ-సేవ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైపూర్ మండలం రసూల్పల్లికి చెందిన కుమ్మరి ప్రశాంత్ జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా చేపట్టిన భూ సేకరణలో తన భూమి, ఇల్లుతో సహా ఉన్నప్పటికీ వ్యవసాయ భూమిగా పరిగణించి తక్కువ నష్టపరిహారం లెక్కించారని, ఇంటి నివాస స్థలంగా పరిగణించి పరిహారం అందించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాసిపేట మండలం పల్లంగూడ గ్రామానికి చెందిన అల్లంల స్వామి తమ కుటుంబానికి చెందిన భూమికి సంబంధించి కోర్టులో కేసు కొనసాగుతుందని, ఇట్టి భూమికి రైతు భరోసా పథకం వర్తింపచేయవద్దని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణం కన్నాలబస్తీకి చెందిన బైరి కిరణ్ కుమార్ తాను కొనుగోలు చేసిన ఇంటిలో వేరొకరు తమ సామాగ్రిని ఉంచి తన ఇంటి స్థలాన్ని ఆక్రమించుకున్నారని, ఇట్టి స్థలానికి వారికి పట్టా మంజూరు ప్రక్రియ నిలిపివేసి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణానికి చెందిన ఈ. సుమలత తాను ఇద్దరు పిల్లలతో ఒంటరిగా జీవిస్తున్నానని, నిరుపేద అయిన తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తాండూర్ మండలం రేచిని గ్రామపంచాయతీకి చెందిన నాగుల అంజయ్య తాను పంట సాగులో అన్ని ప్రమాణాలను పూర్తిగా పాటించానని, తనకు పంటల మినహాయింపు వర్తింపచేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్లు గడ్డం లక్ష్మణ్, హరగోపాల్ అరెస్టుకు ఖండన

- పౌరహక్కుల సంఘం, చైతన్య మహిళా సంఘం

హైదరాబాద్, జనవరి 20 (జనంసాక్షి) : నాగర్ కర్నూల్ జిల్లా మైలారం గ్రామంలో గుట్టధ్వంసం చేయడానికి వ్యతిరేకంగా గ్రామస్తులు చేపట్టిన రిలేనిరహార దీక్షలకు వ్యతిరేకంగా ప్రభుత్వం అమలుచేస్తున్న నిర్బంధం లో భాగంగా దీక్ష ప్రారంభానికి వెళుతున్న ప్రొఫెసర్లు లక్ష్మణ్ గడ్డం, హరగోపాల్‌లను వెల్దండ పోలీసులు అరెస్ట్ చేయడాన్ని పౌరహక్కుల సంఘం, చైతన్య మహిళా సంఘం వేర్వేరు ప్రకటనల్లో తీవ్రంగా ఖండించారు. వారిని వెంటనే విడుదల చేయాలని పౌరహక్కుల సంఘం ప్రధాన కార్యదర్శి నారాయణరావు, చైతన్య మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ జ్యోతి, కో-కన్వీనర్స్ రాధ, శ్రీదేవి వేర్వేరు ప్రకటనల్లో డిమాండ్ చేశారు. గుట్టవిధ్వంసం తో మైలారం గ్రామ ప్రజల జీవించేహక్కు ప్రమాదంలో పడుతుందని,శాస్త్రవేత్తలు చెబుతున్న కానీ ప్రభుత్వం పెడచెవిన పెడుతున్నదని, మైనింగ్‌కు సంబంధించి ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా మైనింగ్ చేయడానికి వీలు లేదని చట్టాలు చెబుతున్నప్పటికీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎమ్మెల్యే వంశీకృష్ణలు కలిసి అక్రమానికి పాల్పడుతున్నారని, ప్రజాస్వామ్యంగా నిరాహారదీక్ష చేయాలని అనుకున్న గ్రామస్తులను, హరగోపాల్, లక్ష్మణ్ గడ్డంలను అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం, వెంటనే అరెస్ట్ చేసిన వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

రోడ్డుప్రమాదంలో ఇద్దరు మైదరాబాదీల మృతి

తిరుపతి, జనవరి 20 (జనంసాక్షి) : తిరుపతి జిల్లా రేణిగుంట-కడప ప్రధాన రహదారిలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. తిరుమల శ్రీవారి దర్శించుకుని హైదరాబాద్ వెళ్తుండగా ప్రమాదం జరిగింది. రేణిగుంట-కడప ప్రధాన రహదారిలోని కుక్కల దొడ్డి వద్ద ప్రైవేట్ బస్సును కారు ఢీకొనడంతో ఈ ఘటన సంభవించింది. కారులో ప్రయాణిస్తున్న భార్యాభర్తలిద్దరూ అక్కడకక్కడే మృతి చెందారు. హైదరాబాద్ లోని పటాన్ చెరువుకు చెందిన సందీప్ (45) అంజలీదేవి(40)గా పోలీసులు గుర్తించారు. విషయం తెలుసుకున్న రేణిగుంట ఎస్ఐ అరుణ్ కుమార్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని, మృతదేహాలను ఆసుపత్రికి తరలిస్తున్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
21 జనవరి 2025
తెలంగాణ

నిందించడం తగదు



ప్రస్తుతం తెలంగాణ మరియు దేశవ్యాప్తంగా జరుగుతున్న చర్చల్లో బీసీ కుల గణన దేశంలోనూ రాష్ట్రంలోనూ జనాభాపరంగా బడుగు బలహీన వర్గాలు అధిక సంఖ్యలో ఉన్నమాట కాదు అనలేని సత్యం దానిలో కూడా కొంత చైతన్యం కలిగిన బీసీలు మాత్రమే అధికారంలో పదవుల్లో భాగస్వామ్యం పొందుతున్నారు అత్యంత వెనుకబడిన కులాలైన రజక, క్షౌర, గంగపుత్ర కురుమ ఉదాహరణకు పేర్కొనని అనేక కులాలు వీటికి దూరంగా ఉన్నారు అయితే ఈ సామాజిక అసమానతలకు కారణమైన మూలాలను సరి చేయకుండా కేవలం కులగణ ను మాత్రమే చేస్తే సమస్య పరిష్కారం కాదు దేశ సంపద ఆర్థిక వనరులు పూర్తిగా వికేంద్రీకరించబడి ఆ వర్గాలు కూడా వాటిని అనుభవించాలి ఒకటి అరా తప్ప చాలామంది ఉద్యోగాలను చదువుల్లోనూ అదే కులానికి చెందిన ప్రయోజనం పొందిన వారే తిరిగి పొందుతున్నారు కుల గణన చేసినప్పుడు ఆ కులాల్లోని ఎంతమంది ప్రయోజనం పొందారు లెక్కలు తేల్చాలి నేటి కూడా ప్రయోజనాలు పొందని వారికే అవకాశాల్లో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి. ఇక్కడ మరొక విషయం చెప్పాలంటే తల్లి కడుపున జన్మించే వరకు వ్యక్తిగా తన జ్ఞానం కలిగే వరకు ఏ వ్యక్తికైనా తన కులం తెలియదు. పూర్వికులు చేసిన కొన్ని తప్పిదాలు మొత్తం అగ్రవర్ణాలకు రుద్దడం సరికాదు అగ్రవర్ణాల్లో కూడా చాలామంది ఇండ్లు లేక పేదరికం తో కష్టాలు అనుభవిస్తున్నారు ఉదాహరణకు బ్రాహ్మణ కులంలో ఎంత మంది ముఖ్యమంత్రులు మంత్రులు ఉన్నారు ఉదాహరణకు తెలంగాణనే చూసుకుంటే ఒక్క శ్రీధర్ బాబు మినహా ఎవరు కూడా ఎమ్మెల్యేలు గాలేరు కార్పొరేషన్ చైర్మన్లుగా, ఆధిపత్య స్థానాల్లో లేరు కేవలం వారి నాలెడ్జ్ ఐఏఎస్ ఐపీఎస్ గ్రూప్ వన్ సర్వీసులో కొద్దిమంది ఎన్నికవుతున్నారు నేటి పెరిగిన అవకాశాల్లో అవి కూడా దూరమై చాలామంది ప్రైవేట్ రంగాల్లో ఉపాధి కోసం వెతుకుతున్నారు మన దేశంలో పేదరికనికి సరైన కొలమానం లేదు ఒకవేళ నిజమైన పేదవాన్ని గుర్తించడానికి రాజకీయ జోక్యాలు పలుకుబడులు ఉంటాయి చాలా రాష్ట్రాలు వాటి పరిధిలో గల ఉద్యోగాల నియామకాల్లో విద్యాసంస్థల లో అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్లు అమలు చేయట్లేదు కేవలం కొన్ని రాష్ట్రాల్లో మాత్రమే అమలు చేస్తున్నారు దీన్ని నిందించడం మాని పేదరిక నిర్మూలనకు ప్రాతిపదిక తీసుకొని పేదవారు ఏ కులం లో ఉన్న ఆర్థిక ప్రాతిపదికన కూడా రిజర్వేషన్ మిళితం చేసి అత్యంత వెనుకబడిన కులాలకు ముందుగా రాజకీయ విద్య ఆర్థిక సామాజిక ప్రయోజనాలను మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి జనసంఖ్య చూసుకున్నట్లయితే కొన్ని కులాల ప్రజల సంఖ్య ఎక్కువగా మరికొన్ని కులాల సంఖ్య చాలా తక్కువగా ఉంటుంది ఉదాహరణకు పెరిక, జంగమ, వడ్డెర, రజక, క్షౌర మొదలగు కులాల జనాభా చాలా తక్కువ ఒక రాష్ట్రానికి ఇంకో రాష్ట్రానికి పొంతన కూడా లేదు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పిస్తే అందులో తక్కువ జనాభా కలిగి అత్యంత వెనుకబడిన కులాలకు న్యాయం జరుగుతుందా మేధావులు ఆలోచించాలి దశాబ్దాల కాలంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ రిజర్వేషన్లు అమలు జరుగుతున్న ఆ కులాల వారు సామాజిక ఆర్థి క శక్తులు గా ఎదిగారా? మనువాద వ్యవస్థ సృష్టించిన కుల వ్యవస్థను మనం నిర్మూలించగ లమా ఆధునిక కాలంలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞా నం పెరిగినా కూడా అదే స్థాయిలో కులాల యొక్క ప్రభావం ఎవరికి వారే వారి అస్తిత్వంగా ఏకమై కులతత్వాన్ని మరింత పెంచుతున్నారు ఈ విషయంలో లోతైన అధ్యయనం చేయవల సిన అవసరం ఉంది. ఎస్సీలో మాలా మాదిగ ఏ వర్గం ఆ వర్గం విభజన వద్దని కొందరు, కావాలని కొందరు పోరాటం చేస్తూనే ఉన్నారు. ఉన్నత న్యాయస్థానాల తీర్పులు వచ్చినా కూడా ఆ సమస్య నేటికీ పరిష్కారం కాలేదు అందుకే కుల సమీకరణ శాస్త్రీయంగా జరుగుతూ నేటి కూడా వెనుకబడ్డ ప్రజలకు న్యాయం జరగాలి. అభివృ ద్ధికి కొలమానం కులంకారాదు ఎప్పుడో తరాల వారు చేసిన తప్పులను నేటి అగ్రవర్ణ పేదలకు అంటించరాదు తప్పు ఎవరు చేసిన తప్పే చాలా మంది అగ్రవర్ణాల్లో పుట్టి బాధలు అనుభవిస్తూ మేము ఈ కులంలో ఎందుకు పుట్టామని బాధ పడుతున్న వారు కూడా ఉన్నారు. సమస్య మూలాలను వెతకకుండా సమస్యను ఒక వర్గంపై అందులో బాధ్యులుగాని వారిపై నెట్టడం తప్పు.భ్రష్టు పట్టిన రాజకీయ స్వార్థంతో సమస్యలు పెరుగుతూనే ఉన్నాయి. న్యాయం జరిగేవాడికి జరుగవలసిందే

ఉమాశేషారావు వైద్య
లింగాపూర్, కామారెడ్డి

కొత్త మాట

ఒకరు నలుగురిని
పదేపదే మోసం
చేస్తున్నారంటే
వాళ్ళు మోసగాళ్ళు
అని అర్థం
ఒకరి చేతిలోనే
నలుగురు
పదేపదే మోసపోతున్నారంటే
వాళ్ళు వెర్రి వాళ్ళని అర్థం
తెలియక మోస పోతే కాదు
తెలిసి మోస పోవడం అవివేకం.

కొత్త అనిల్ కుమార్

ప్రేమంటే ఇదేనా..!?



ఇంద్రధనుస్సును చుట్టి
గాజులుగా అలంకరించాను
పొద్దు పొడుపును తెచ్చి
నుదుటన బొట్టుగా దిద్దాను
నెలవంకను తురిమి
కొప్పులో అలంకరించాను
ప్రకృతి సోయగాలతో
నిన్ను పోల్చి అలరించాను

జ్ఞాపకాల ఊయలలో
ఊగిపోతూ తరించిపోయాను
క్షణం క్షణం నీ అడుగులతో
జతకట్టి నడిచాను
మరో ప్రపంచం లేదన్నట్లు
నీ ప్రాపంచికంలో ఓలలాడాను
మది వీణను మీటుతూ
నీ పేరును గానం చేసాను

ప్రతి కవిత అల్లికలోను
నీ భావమే నా ధ్యానమైనాను
అప్పుడే మరచిపోయావా
రంగు కాగితాల వలయంలో
చుట్లు తిరిగి మాయమైనావు

అప్పటికప్పుడు ఆనందంలో
భవిష్యత్తును తొక్కుకున్నావు
నేల రాలిన పిందెలా మారి
నేలకే బరువైనావు
నిలకడలేని ప్రేమను
తలగడగా మార్చుకున్నావు
ప్రేమా నీకు తెలుసా
నాలోని నీపై గల తపనకు
నువ్విచ్చిన మార్కులెన్నో

నరెడ్డుల రాజారెడ్డి
సెల్ : 9666016636

తరాల కథకు తుది ఘట్టం!

ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు?
కాలగర్భంలో కలిసినాకనా?
నీ కలలన్నీ ఆకాశానికి చేర్చేదెప్పుడు?
నీ కన్నీటి సుడుల్ని దాటి ఈదేదెప్పుడు?

ఈ కష్టాలెప్పుడూ ఉండేవే!
ఈ కన్నీళ్లెప్పుడూ ఉబికి వచ్చేవే!
వీటిని దాటి ఆలోచించు!
అందరిలా ఒకే కాడన కట్టబడకు!

గొర్రెలా నీ పరిధిని minimize చేసుకోకు!
Insecurityలో పడి బతుకమాకు!
నిన్ను అడ్డుపడే గోడల్ని కూల్చెయ్!
కుక్కలా సంచరించు!
పక్షిలా విహరించు!

అవి స్వేచ్ఛా జీవులు!
వాటికున్న స్వేచ్ఛ కూడా లేదు నీకు!
ఇంకా నీకు ఆలోచనా శక్తి ఉందనుకోవాలా?
జ్ఞానానికీ – తెలివికీ మధ్య భేదం ఎరుగవా?

ఇంకెన్నాళ్లు?
ఇలా కుక్కిన పేనులా
ఒకడి కాలు కింద చెప్పులా
ఇంకెన్నాళ్లు?

నిన్ను పాతాళంలోకి తొక్కే కాళ్లను
ఎగరేసుకుంటూ బోరునీటిలా పైకి రా!
నిన్ను పతంగిలా సాపు చేయాలని చూసే
కళ్లకి ఉరితాడై బిగువు!

నీ నుండి ప్రాణగాలిని వేరు చేయచూస్తే
సుడిగాలై వాడి గుండెల్లో సునామి సృష్టించు!
నిన్ను మట్టిలో పాతేయ్య జూస్తే
నీ ఎముకల కత్తిని వాడి గొంతులో దిగేసి పో!

పది తరాలైనా – వాడి జాతంతా
సమానత్వపు చెప్పుని తొడుక్కొని
మీ ఇంట్లో వచ్చి బుక్కెడు తిని పోతారు!

అప్పుడు వాడి శవాన్ని రాజవీధుల్లో ఊరేగించు!
అసమానత్వపు అంగీ తొడుక్కొని వస్తే
నీ చెప్పుతో వాడి చెంప పగలగొట్టు!
వాడి శవాన్ని కుక్కలకు ఆహారంగా పెట్టు!

ఆ రాత్రి వాటి బొజ్జల్ని తడుముకుంటూ హాయిగా పడుకుంటాయి!
పెట్టినందుకు – నిన్ను వెయ్యినోళ్లా కీర్తిస్తాయి!
నువ్వు పోతే – స్వర్గానికి అధిపతి అవుతావు!

-బాలాజీ పోతుల
(మ్యాథ్స్ టీచర్)
8179283830
నారాయణఖేడ్, సంగారెడ్డి.

సామాజిక ఉద్యమాలలో భాగమే

రైతు ఉద్యమాలు



వ్యవసాయం, దాని అనుబంధ రంగాలతో భారతదేశంలో జీవనోపాధికి అతిపెద్ద వనరు. దాని గ్రామీణ కుటుంబాలలో 70 శాతం ఇప్పటికీ వారి జీవనోపాధికి ప్రధానంగా వ్యవసాయంపై ఆధారపడి ఉన్నాయి, 82 శాతం మంది రైతులు చిన్న సన్నకారు. 2017-18లో మొత్తం ఆహార ధాన్యాల ఉత్పత్తి 275 మిలియన్ టన్నులు (మెట్రిక్ టన్నులు)గా అంచనా వేయబడింది. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద పప్పుధాన్యాల ఉత్పత్తిదారు (25% ప్రపంచ ఉత్పత్తి), వినియోగదారు (27% ప్రపంచ వినియోగం) , దిగుమతిదారు (14%). భారతదేశం యొక్క వార్షిక పాల ఉత్పత్తి 165 మెట్రిక్ టన్నులు (2017-18), భారతదేశం పాలు, జనపనార , పప్పుల ఉత్పత్తిలో అతిపెద్ద ఉత్పత్తిదారుగా నిలిచింది. 2012లో ప్రపంచంలోని రెండవ అతిపెద్ద పశువుల జనాభా 190 మిలియన్లతో. ఇది వరిలో రెండవ అతిపెద్ద ఉత్పత్తిదారుగా ఉంది. , గోధుమలు, చెరకు, పత్తి, వేరుశెనగలు, అలాగే రెండవ అతిపెద్ద పండ్లు, కూరగాయల ఉత్పత్తిదారు, 10.9% , ప్రపంచ పండ్లు, కూరగాయల ఉత్పత్తిలో వరుసగా 8.6%.

మన దేశం ప్రపంచ వాణిజ్య సంస్థలో భాగస్వామిగా చేరినప్పటి నుంచి రైతాంగం, వ్యవసాయ రంగం పరిస్థితి మరింత వేగంగా క్షీణించడం ప్రారంభమైంది. 2022 నాటికల్లా రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని, స్వామినాథన్ సిఫారసుల ప్రకారం వ్యవసాయ పంటలకు కనీస మద్దతు ధర ఇస్తామని నమ్మబలికిన ఎన్డీయే పాలనలో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. గెలిచే వరకు మద్దతు ధర గురించి ఊదరగొట్టి, గెలిచిన తర్వాత సి2 ం 50 సూత్రం (ఉత్పత్తికి అయ్యే ఖర్చుకు అదనంగా అందులో సగభాగం కలిపి ఆ మొత్తంపై లెక్కగట్టటం) ప్రకారం తాము కనీస మద్దతు ధర ఇవ్వలేమని సుప్రీంకోర్టుకు ఎన్డీఏ ప్రభుత్వం అఫిడవిట్ సమర్పించడం ద్వారా తన రైతు వ్యతిరేక విధానాన్ని బయట పెట్టుకొన్నది.

ఇప్పటికే దేశంలోని 52 శాతం వ్యవసాయ కుటుంబాలు అప్పుల్లో కూరుకుపోయి. ఉన్నాయని, వారి నెత్తిపై సగ టున 74,121 రూపాయల అప్పు ఉందని అధికారిక గణాంకాలు వెల్లడిస్తున్నాయి. మార్కెట్లో వ్యవసాయ పంటల ధరలు గిట్టుబాటు కాక, పెట్టిన పెట్టుబడులు తిరిగి రాక అప్పుల సుడి గుండంలో చిక్కుకుంటున్న రైతు కుటుంబాల్లో ఆత్మహత్యల పరంపర కొనసాగుతున్నది. 2013 నుండి 2022 వరకు అధికారిక లెక్కల (ఎన్సీఆర్బీ) ప్రకారమే గత పదేళ్లలో లక్షా ఇరవై వేల మందికి పైగా రైతులు ఆత్మ హత్య చేసుకున్నారంటే రైతాంగం పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

వ్యవసాయ పంటలపై కార్పొరేట్ శక్తులకు అధి కారాన్ని కట్టబెట్టే విధంగా మోదీ ప్రభుత్వం తీసుకు వచ్చిన ఉరితాళ్ల వంటి మూడు వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా 13 నెలల పాటు ఢిల్లీ కేంద్రంగా రైతులు వీరోచితంగా పోరాడినప్పటికీ 750 మంది రైతులు చనిపోయినారు అంతిమంగా రైతుల విజయం. ఓ ఫలితంగా ప్రభుత్వం కనీన మద్దతు ధర చట్టబద్ధత అవకాశాల పరిశీలన కోసం ఉద్యమ నాయకత్వానికి రాతపూర్వక ఇచ్చింది.

అయితే మూడు సంవత్సరాలు దాటినా దీనిపై ఎలాం పురోగతి లేకపోగా తిరిగి దొడ్డి దారిన ఆ మూడు నల్ల చట్టాలను అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధం అవుతోది. దానిలో భాగంగానే కొత్త వ్యవసాయ మార్కెట్ విధానాన్ని తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నది.

అటవీ సంరక్షణ నియమాల పేరుతో 2006 అటవీ హక్కుల చట్టానికి పాతరేయటానికి పూనుకున్నది. అటమీ సంరక్షణ నియమాల బిల్లు ఆమోదం పొందితే అడవు లకు, అడవుల్లో నివసించే జన సమూహాల హక్కులకు ముప్పు ఏర్పడుతుందని పార్లమెంట్ సభ్యులకు కాన్స్టిట్యూషనల్ కండక్ట్ గ్రూపు తరపున 155 మంది. మాజీ ఐఏఎస్ అధికారులు తమ సంతకాలతో లేఖ రాశారు. అయినా కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గకుండా ఆ బిల్లును ఆమోదింప చేసు కుంది. మరోవైపు విద్యుత్ బిల్లు-2020ని చట్టం చేయడా నికి మార్గం సుగమం చేసు కుంది. కచ్చితంగా ఇది వ్యవ సాయ రంగంపై పెను భారం మోపే బిల్లు అనొచ్చు. వ్యవసాయ రంగంలో పని చేసే వారంతా రైతులే. వీరిలో కౌలు రైతులు, మహిళా రైతులు, వ్యవసాయ కూలీల పరిస్థితి మరింత దారుణంగా వుంది. రైతును.. వ్యవసాయ రంగాన్ని రక్షించుకోలేక పోతే దేశంలో ఆహార కొరత ఏర్పడే ప్రమాదం వుంది. ఇప్పటికైనా రైతులు, రైతు సంఘాలు మేల్కొనాలి ప్రమాదంలో ఉన్న వ్యవసాయః రంగాన్ని కాపాడుకోవడానికి ముందుకు రావాలి. ఉద్యము శక్తుల ఐక్యత ద్వారానే రైతాంగాన్ని, వ్యవసాయ రంగానీ కాపాడుకోగలుగతాం.

2.సాధారణంగా దేశాభి వృద్ధికి పారిశ్రామిక రం గం, సేవల రంగం కీలక మైనవి. దీనికి భిన్నంగా మన దేశంలో వ్యవ సాయ రంగమే కీలక రం గంగా మారింది. మూల ధన సాంద్రత, సాంకే తిక పరమైన వనరుల ఉపయోగంతో పారిశ్రామిక రంగంలో ఉపాధి అవకాశాలు పెరగడం లేదు ఇక సేవల రంగం లోనైతే మానవ వనరుల నైపుణ్యం అంతంత మాత్రంగా ఉండడం వలన ఆ రంగ పురోగ మనం స్వల్పంగానే ఉంది. ఫలితంగా దేశ ప్రగ తికి వ్యవసాయ రంగమే నేడు ఆధారంగా ఉంది.

మన ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక రైతు..

1950లలో 70 శాతం దేశ ప్రజలు వ్యవ సాయ రంగం పైనే ఆధారపడి ఉండేవారు. ఆ శాతం 2024 నాటికి 46 శాతంగా ఉంది. అంటే ఇంకా ఎక్కువగా ప్రజలు వ్యవసాయ రంగంపై ఆధారపడే జీవిస్తున్నారన్న మాట! సాగు భూమి విస్తీర్ణం కూడా అమెరికా, చైనా తరువాత మన దేశంలోనే ఎక్కువ. అయితే రైతులకు ఇచ్చిన హామీలను మన పాలకులు నెరవేర్చనందు వలన పెట్టుబడికి చేసిన అప్పుకు వడ్డీ కూడా చెల్లించ లేక రైతులు ఆత్మ హత్యలు చేసుకుంటున్నారు. గత 30 ఏళ్లలో రైతులు, రైతు కూలీలు నాలుగు లక్షల మంది ఆత్మహత్య చేసుకున్నారని నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో డేటా తెలియజేస్తోంది. రైతులు పండించిన పంటలకు ప్రభుత్వాలు సరైన గిట్టుబాటు ధరను కల్పించి, వాటిని కొనుగోలు చేసినప్పుడే రైతులు సుభిక్షంగా ఉంటారు అలాగే దేశం కూడా! పొరుగు దేశమైన చైనాతో పోల్చుకుంటే మన రైతుల పరిస్థితి కడు దయనీయంగా ఉంది. 1980లో మనదేశంలో రైతుల తలసరి ఆదాయం 582 డాలర్లు కాగా, చైనాలో 307 డాలర్లు మాత్రమే! 2024 వచ్చేటప్పటికి చైనాలో రైతుల తలసరి ఆదాయం 25,015 డాలర్లకు పెరగగా మన రైతులు 10,123 డాలర్లు మాత్రమే పొందగలిగారు.రైతుల ఉత్పత్తులకు మద్దతు ధర లభించ కపోవడంతో 1990-91లో వ్యవసాయ రంగ వాటా జీడీపీలో 35 శాతం కాగా, 2022-23 లో 15 శాతానికి పడిపోయింది. వ్యవసాయ రంగంపై ఆధారపడిన శ్రామిక జనాభా మాత్రం 60 శాతం వరకు ఉంది. కొన్ని అధ్యయనాలు చెబుతున్నట్టుగా భారతీయ రైతులు అభివృద్ధి నిచ్చెనలో అట్టడుగున ఉండటమే కాకుండా... దాదాపు పాతికేళ్లుగా ఏటా నష్టాలను చవిమలున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్న యెడల 3.00 గం.లలోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును. చూస్తున్నారు. శాశ్వత పేదరికం నుండి రైతు లను బయట పడేయడానికి ఏకైక మార్గం వ్యవ సాయ ధరలకు హామీ ఇవ్వడం కోసం ఒక చట్ట బద్ధమైన ఫ్రేమ్ వర్కు రూపొందించడం. కనీస మద్దతు ధరకు హామీ ఇచ్చే చట్టం మార్కె ట్లను అస్తవ్యస్తం' చేస్తుందని కేంద్రం కొన్నేళ్ల క్రితం సుప్రీంకోర్టుకు తెలపడం గమనార్హం.

1991లో నూతన ఆర్థిక విధానాన్ని చేప ట్టిన తరువాత వ్యవసాయ రంగం నుండి శ్రామి కులు పారిశ్రామిక రంగానికి బదిలీ అవుతారని భావించడం జరిగింది. అలాగే గ్లోబలైజేషన్ వలన వ్యవసాయ ఉత్పత్తులు విదేశీ మార్కెట్లోకి వెళ్లడం వలన రైతులు లాభపడతారని అనుకున్నారు. ఈ విధానం వచ్చి 30 ఏళ్లు గడిచి పోయాయి. అయినా అనుకున్నవేవీ జరగలేదు.ప్రపంచ వాణిజ్య సంస్థ ఆశయాలలో ముఖ్యమైనవి -విదేశీ వాణిజ్యం ద్వారా ప్రపంచ దేశాల ప్రజల జీవన ప్రమాణాలు పెంచడం. ఉద్యోగ కల్పన చేయడం, ఉత్పత్తులను ప్రపంచ వ్యాప్తంగా అమ్ముకుని లాభాలను ఆర్జించేటట్లు చేయడం! ఈ నేపథ్యంలో మన పాలకుల ప్రపంచ దేశాల ఆకలి తీర్చుతున్న భారత రైతుల ఉత్పత్తులను ప్రపంచ మార్కెట్లో అమ్మి లాభాలు పొందే విధంగా కార్యాచరణ చేపట్టాలి. పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వాలు సమ కూర్చిన వనరులకు సమానంగా రైతులకు కూడా ఇచ్చినప్పుడే దేశం ప్రపంచానికి అన్నం పెట్టే స్థాయిలో ఉంటుంది.

డాక్టర్. రక్కిరెడ్డి ఆదిరెడ్డి
కాకతీయ విశ్వవిద్యాలయం
సెల్ నెంబర్ : 9849577610

నేతల్లారా! నడిచి తెలుసుకోండి!

నేతల్లారా! నడవండి, నడిచి దేశంలోని గ్రామాలు చూడండి!
పట్టణాలు చూడండి!
పీడత, తాడిత ప్రజల జీవితాలు చూడండి!
భారతదేశం ప్రజలు ఎట్ల బతుకుతున్నారో చూడండి!

వైద్యం కోసం ఆదివాసీ గ్రామాల నుంచి వ్యాధి గ్రస్తులను, గర్భిణీ స్త్రీలను ఎలా వాగులు, వంకలు దాటుతు జనం తీసుకుని వెళుతున్న, గోస పడుతున్న పరిస్థితి ని చూడండి! అరికాళ్లకు గాయాలు కానివ్వండి,మోకాళ్ల చిప్పలు పగలనివ్వండి! అప్పుడు తెలుస్తుంది కోవిడ్ లో వలస కార్మికులు,అసంఘటీత కార్మికులు నడిచిన వేల కిలోమీటర్ల నొప్పులు,వేదనలు! పాదాల నుంచి కారిన రక్తం,పాదాల ముద్రలు హైవే రోడ్ల మీద కనిపించిన సందర్భం గురించి ఎవరికి ఎరుక? అందుకే లీడర్లు ఎందుకోసం అయినా ఒక సారి నడవాలి!

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ యాత్రలు చూసి నేర్చుకోండి భారత్ జోడో యాత్రలో వేల కిలోమీటర్లు నడిచి రాహుల్ గాంధీ నేల మీది నిజం చవి చూసాడు, ఇంకా చూస్తున్నాడు! కష్ట జీవులతో నేరుగా కలిసి కష్టంను తెలుసు కున్నాడు!ఇంకా తెలుసుకుంటున్నాడు!బీజేపీ నేతలకు కంటిలో కునుకు లేకుండా చేస్తున్నాడు! అక్రమ కేసుల పాలు అవుతున్నా, ఆ కండ్లలో భయం లేదు! దేశం మీద, దేశ పిడిత, తాడిత ప్రజల మీద ప్రేమ తప్ప,విద్వేష వ్యతిరేక భావన, ప్రేమ సందేశం తప్ప వేరే మాటే, ఆనోట మరో మాట లేదు!రాదు అనే పరిస్థితి ని దేశం చూస్తున్నది!రాహుల్ రెండో సారి మణిపూర్ నుంచి న్యాయ్ యాత్ర చేసాడు!మరో యాత్రకు సిద్ధం అవుతున్నాడు. రాజ్యాంగం పుస్తకం ను చేతిలో పట్టుకుని, దాని విలువను చెబుతున్నాడు రాహుల్ గాంధీ!ప్రస్తుతం పార్లమెంట్ లో విపక్ష నేతగా తన కర్తవ్యం ను నిజాయితీ గా నిర్వహిస్తున్నాడు.ఇంకా చాలా మంది నేతలకు విషయం తెలువాలి అంటే పాద యాత్ర చేయాలి అనే పరిస్థితి వచ్చింది. 80 కోట్ల మంది భారతీయులు ప్రభుత్వం ఇచ్చే 5 కేజీ ల ఉచిత రేషన్ మీద బతికే పరిస్థితి రావడానికి కారకులు ఎవరు? ఈ పాలకులు కాదా? దేశానికీ స్వతంత్రం వచ్చి 75 ఏండ్లు దాటినా ఇంకా ఇలాంటి ఉచితాల కోసం అర్రులు చాచి నిలబడాలా? ఇంటికో ఉద్యోగం ఏది? ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయి?కష్టపడి పని చేసి బతుకాలనీ ఉన్న,ఎలాంటి ఉపాధి లేని 45 కోట్ల మందికి పాలకులు ఇచ్చే సందేశం ఉచిత రేషనా! ఈ మెహర్బాని ఓట్లు,సీట్లు,అధికారం కోసమే కదా!వ్యవసాయం చేస్తూ ఈ దేశానికీ బుక్కెడు బువ్వ పెడుతున్న అన్నదాతల పరిస్థితి,అగ్రికల్చర్ ఎకనామీ పట్టదా? నోట్ ల రద్దు సభబే అని సుప్రీం కోర్టు సమర్దించింది.. 58 మంది వేసిన పిటిషన్ లకు సంబందించిన తీర్పు ఇది.ఐదుగురు జడ్జిలలో ఒకరు భిన్న అభిప్రాయం వ్యక్తం చేసారు.దాదాపు నోట్ల రద్దు కరెక్ట్ కాదన్నారు.పీఎం నరేంద్ర మోడీ పదిన్నర ఏండ్ల పాలనలో పీఎం నరేంద్ర మోడీ కి మొత్తం అనుకూలమే! మరి రైతు చట్టాలను రద్దు చేయాలని 378 రోజులు రైతులు ఆందోళన చేయడం,750 మంది ఊపిరి కోల్పోవడం,అనంతరం పీఎం ఆ చట్టాలను తన తప్పు అంగీకరిస్తూ రద్దు చేయడం జరిగింది.పీఎం నిర్ణయం తప్పు అని

తేలినట్లే కదా!

బలంతో పని లేకుండానే!

నెహ్రూ మొదలు ఇందిరా గాంధీ,రాజీవ్ గాంధీ,అటల్ బీహారి వాజపేయ్,పీవీ నర్సింహా రావు,మన్మోహన్ సింగ్ చివరికి చాలా తక్కువ కాలం పీఎంగా ఉన్న చంద్రశేఖర్ కాలంలోనూ చాలా ఆరోపణలు వచ్చాయి,పార్లమెంట్‌లో హంగామా జరిగిన దాఖలాలు ఉన్నాయి.కోర్టులకు కూడ వెళ్లగా ప్రభుత్వలకు కోర్టులు హెచ్చరికలు,సూచనలు ఇచ్చిన,తప్పు బట్టిన దాఖలాలు ఉన్నాయి.కొందరికి శిక్షలు కూడ పడ్డాయి. 64 కోట్ల బోఫర్స్,మారుతి,అంతులే కుంబకోణం, హర్షద్ మెహత, ఇండియన్ బ్యాంకు, యూరి యా, జీప్, దూర్ సంచార్, తహల్ కా,పెట్రోల్ పంపుల పంపిణి, 2జి, బొగ్గుబ్లాక్ల కేటాయింపు, మదుకోడా,హౌసింగ్,ఎస్ బ్యాంక్,కామన్ వెల్త్,ఇలా ఎన్నో కుంబకోణాలు తెర మీదికి వచ్చాయి.బోఫర్స్ వల్ల వీపీ సింగ్ కాంగ్రెస్ నుంచి బయటి కి వచ్చారు.అయన కాలం లోనూ ఆరోపణలు వచ్చాయి.

మోడీ బలం ఉందని!

కానీ పీఎం నరేంద్ర మోడీ తమకు బలం ఉందని కాలంలో రాఫైల్,పెగసిస్ ఇలా ఏమి బయటకు వచ్చినా దానికి దేశం హితం,రక్షణ పేరుమీద,విపక్షాల గొంతును పార్లమెంట్‌లో నొక్కివేయడం,బయట ప్రజా ఆందోళనల ను నిర్లక్ష్యం చేయడం, ఇప్పుడు యావత్ దేశం ఇబ్బంది పడిన నోట్ల రద్దు విషయం లో కూడ ప్రభుత్వం కు అనుకూల తీర్పు రావడంతో లీగల్‌గా ఎవరు కూడ నోరు మెదపని పరిస్థితి వచ్చిందంటే అతిషయోక్తి కాదు.సర్కార్ దేశం సేవలోనే ఉంది అనే విధంగా సపోర్ట్ లభించింది.సర్కార్ నియామకాలు సర్కార్ చేయడం వల్ల,అంతా వారి చేతుల్లోనే ఉండడం వల్ల సెక్యూలరిజం,ప్రజాస్వామ్యం,రాజ్యాంగంకు విలువ లేని పరిస్థితి ఉంది.రాజీవ్ గాంధీ పీఎంగా ఉన్నపుడు 400 దాకా ఎంపిలు కాంగ్రెస్ కు ఉండేవారు,అయినా పార్లమెంట్ లో బయట ఇంతగా ఒత్తిళ్ళు లేవు,పార్లమెంట్ లో,బయట మాట్లాడే అవకాశం ఉండేది.2019 పార్లమెంట్ ఎన్నికల్లో 303 సీట్లు వచ్చాయి.80 కోట్ల మంది ఓటర్లలో 23 కోట్ల మంది ఓట్లు వేసారు.57 కోట్ల మంది బీజేపీకి ఓటు వేయలేదు.ఇదే వాస్తవం,నిజం,ఏం జరుగుతుందో ఇప్పటికైనా అభిప్రాయం ఒక్కటే అయినా విడివిడిగా దేశం హితం మాట్లాడే విపక్షాలు ఇండియా కూటమి పేరిట ఒక్కటి అయ్యాయి.సంతోషం!ఇటీవల పార్లమెంట్ ఎన్నికల్లో కాస్త రుజువు కూడ అయ్యింది.

ఇండియా కూటమి ఒక్కటి ఎప్పుడైతది!

అయితే ఇంకా దేశ ప్రజలకు అనుమానాలు రాకుండా మేము ఒక్కటి అయిపోయాము అని రుజువు చేయాలి.ఢిల్లీ లో ఫిబ్రవరి ఐదున జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా కూటమి చీలింది, అనే అభిప్రాయాలూ జనంలో ఉన్నాయి. ప్రభుత్వం ఒడిలో మీడియా విషయాన్ని మరింత ఆజ్యం పోసి వెలిగిస్తున్నది.దేశం లో ప్రజాస్వామ్యం ను కాపాడాలి. కులం, మతం పేరు మీద దేశం లో తమ అధికారం ను నిలుపుకోవడం కోసం హిందూ, ముస్లిం, సిక్కు, ఈసాయి రాజకీయాలు చేస్తున్న వారికి, చీటికి, మాటికీ తమ భాద్యతల నుంచి తప్పుకోడానికి దేవుడి బూచిని ముందుకు తెస్తున్న వారి గురించిన నిజం తెలుసు కోవాలి.ఇప్పటికైనా ఇండియా కూటమి ఒక్కటి అయి బుద్ధి చెప్పాలి.అవాజ్ దో ఇండియా ఏక్ హై!.అందుకే ప్రారంభం లో నేను చెప్పాను.కొంత అరికాళ్ళకు నొప్పులు,గాయాలు రానివ్వండి! మోకాళ్ళ చిప్పలు పగల నివ్వండి అప్పుడు గాని ఈ దేశం నేల మీది పీడిత,తాడిత ప్రజల మనోభావాలు,అసమానతలు,అధిక ధరలు,నిరుద్యోగం,ఆర్థిక ఇబ్బందులు తెలియవు!.ఛలో కార్ల నుంచి ఇప్పటిదాకా నేల మీద దిగని నేతలు దిగి చూడండి!

ఇప్పటికైనా మణిపూర్ కు వెళ్ళండి మోదీజీ!

పార్లమెంట్ ఎన్నికలు అయి పోయాయి. అబ్ బార్ 400 పార్ పక్కన బెడితే బీజేపీ కి 240 సీట్లు మాత్రమే వచ్చాయి. కాంగ్రెస్ కు 100,మొత్తం కూటమికి 230 సీట

పెద్దగుట్టలో మైనింగ్ మాఫియా..?

- బీసీ పాలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

పెబ్బేరు, జనవరి 21 (జనంసాక్షి) : గత ప్రభుత్వంలో మైనింగ్ పనులను దక్కించుకొని ప్రజలకు వ్యతిరేకంగా పనులు చేస్తున్న ఆంధ్ర కాంట్రాక్టర్లను తరిమికొడదామని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రజలకు పిలుపునిచ్చారు. పెబ్బేరు మండలం శాఖాపూర్ గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు సోమవారం గ్రామ శివారులోని పెద్దగుట్ట పలుగురాళ్ల మైనింగ్ గుట్టను ప్రజలతో కలిసి సందర్శించారు. గుట్టపై రాళ్ళను తవ్వుతున్న యంత్రాలు పనులు చేస్తున్న ఎస్వీఆర్ సిబ్బందిని అనుమతులపై ఆరా తీశారు. అనుమతులు చూపించడంలో నిర్లక్ష్యం చేయడంతో మైనింగ్ అధికారులతో ఫోన్లో మాట్లాడగా అనుమతులపై సమాధానం దాటవేయడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం రాచాల యుగంధర్ గౌడ్ విలేకరులతో మాట్లాడుతూ, పలుగురాళ్ల గుట్ట పశువులకు గొర్రెలకు, మేకలకు ఆధారంగా ఉంటుందని పనులు ప్రారంభమైనప్పుడే ప్రజలు నిరసన వ్యక్తం చేశారు కానీ పనులు తీసుకున్న ఎస్.వి.ఆర్ కాంట్రాక్టర్ గ్రామస్థుల ఆందోళన పట్టించుకోకుండా యేదేచ్ఛగా భారీ యంత్రాల సహాయంతో బ్లాస్టింగ్ చేసి గుట్టను తవ్వి సొమ్ము చేసుకుంటున్నాడన్నారు. బ్లాస్టింగ్ చేయడంతో ఇండ్లు దెబ్బతినడమే కాకుండా సమీప పొలాలలో రాళ్లు మట్టి పడి పంటలకు ఇబ్బంది కలగడంతో పాటు రైతులు సైతం బిక్కు బిక్కు మంటు పొలాల దగ్గరకు వెళ్తున్నారన్నారు. ప్రజలకు రైతులకు ఇంత అన్యాయం జరుగుతున్న అడిగే నాధుడు కరువయ్యాడని, సాధించుకున్న తెలంగాణలో అధికారంలోకి వచ్చిన నాయకులు ఉమ్మడి రాష్ట్రంలో జరిగినట్లుగానే ఆంధ్ర కాంట్రాక్టర్లు దోపిడీకి పాల్పడడం చూస్తే వాటా ఉన్నట్లు అర్థమవుతుందన్నారు. వనపర్తి ఎమ్మెల్యే మెగారెడ్డి జోక్యం చేసుకొని కాంట్రాక్టు రద్దు చేయించి ప్రజలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎస్వీఆర్ కాంట్రాక్టును రద్దు చేసుకోవాలని, లేనిపక్షంలో మొండికేసి పనులు చేస్తే బీసీ పొలిటికల్ జెఎసి ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి పలుగురాళ్ల గుట్టపై కవాతు నిర్వహిస్తామని హెచ్చరించారు.

తాటిపాముల క్రషర్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు..

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి , జిల్లా మైనింగ్ అధికారి గోవిందరాజులను కలిసి తాటిపాముల గ్రామంలో ఆర్‌బిఆర్ క్రషర్ యాజమాన్యం చేస్తున్న బ్లాస్టింగ్ వల్ల దెబ్బతిన్న ఇండ్లను పరిశీలించాలని, అక్రమ మైనింగ్ నిర్వహిస్తున్న కాంట్రాక్టర్లపై చట్టపరమైన చర్యలు తీసుకొని, ప్రజలను కాపాడాలని వినతి పత్రాలు అందజేశారు. స్పందించిన కలెక్టర్ వెంటనే తాటిపాముల గ్రామాన్ని సందర్శించి ప్రజలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఎసి జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి వజగౌని వెంకటన్న గౌడ్, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్ గౌడ్, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, మదనాపూర్ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు, పెద్దమందడి మండల అధ్యక్షుడు అన్నెల రమేష్ సాగర్ నాయకులు రాఘవేందర్ గౌడ్, గౌతమ్ శంకర్, దేవర శివ, మ్యాదరి రాజు, వసంత చారి, నాగరాజు యాదవ్, గ్రామస్తులు సంద కేశవులు, ఎనుముల మన్యం, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

శంషాబాద్ మున్సిపాలిటీ నెంబర్‌వన్‌గా తీర్చేదిద్దుతాం

- స్థానిక ఎన్నికల్లో విజయదుందుభి మోగిస్తాం
- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

శంషాబాద్, జనవరి 20 (జనంసాక్షి) : శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో హెచ్ఎండిఏ నిధులు 50 కోట్ల రూపాయలతో నిర్మాణాలు పూర్తి ఆయన వాటికి, నిర్మాణంలో కొనసాగుతున్న పనులకు సోమవారం కమిషనర్ సుమన్ రావు, మున్సిపల్ చైర్మన్ సుష్మా రెడ్డి, వైస్ చైర్మన్ గోపాల్ యాదవ్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. రూ. 5 కోట్లతో నిర్మిచానున్న 50 పడకల ఆస్పత్రి భవనానికి, రూ.2 కోట్ల 95 లక్షలతో నిర్మించనున్న అవుట్ డోర్ స్టేడియం పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గడిచిన 5 సంవత్సరాలలో శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులు చేపట్టాం, అవి పూర్తయి కొన్ని కొనసాగుతున్నాయని, రానున్న రోజుల్లో ఇవి కూడా పూర్తి చేసి స్థానిక ఎన్నికల్లో విజయ దుందిబి మోగిస్తామన్నారు. శంషాబాద్ మున్సిపాలిటీని దిక్సూచిగా నిలుపుతామన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని శంషాబాద్ మున్సిపాలిటీ నంబర్‌వన్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు కౌన్సిలర్లు రేఖ గణేష్ గుప్తా, అజయ్ కుమార్,అయిల్ కుమార్, సంజయ్ యాదవ్, మేకల వెంకటేష్ ముదిరాజ్, భారతమ్మ, కొండా ప్రవీణ్ గౌడ్, బద్రు నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటేష్ గౌడ్, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలను అభివృద్ధి చేస్తాం..

- మంత్రి జూపల్లి కృష్ణారావు
- పేద విద్యార్థుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి
- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జనవరి 20 (జనంసాక్షి) : రాష్ట్రంలోని గ్రంథాలయాలను అభివృద్ధి చేస్తామని ఆబ్కారీ, పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి, వారి సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి అన్నారు. సోమవారం షాద్ నగర్ గ్రంథాలయ అభివృద్ధి కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, ఎమ్మెల్సీ కోదండరామ్, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి. షాద్ నగర్ గ్రేట్-1 శాఖ గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా మదన్ మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్‌గా నక్క బలరాజ్ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని సోమవారం రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన పట్టణంలోని గ్రంథాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ తాను గ్రాడ్యుయేట్ పూర్తి చేయడానికి హైదరాబాద్ అప్జల్ గంజ్‌లోని స్టేట్ సెంట్రల్ లైబ్రరీ ఎంతో ఉపయోగ పడిందని తెలిపారు. విద్యార్థులు పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడానికి గ్రంథాలయాలను బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాలను బలోపేతం చేయడంలో యువత ముందుకు రావాలని.జిల్లాలో ఉన్న గ్రేడ్-1 గ్రంథాలయాన్ని డిజిటల్ గ్రంథాలయాలుగా మారుస్తాము. అదేవిధంగా విద్యార్థులకు బాల్యం నుండే గ్రంథాలయాలకు వెళ్లి తమ కావాల్సినటువంటి సమాచారాన్ని సేకరించే విధంగా ప్రోత్సహించాలని అన్నారు. వ్యక్తి యొక్క వ్యక్తిత్వ వికాసంలో విద్య అనేది చాలా కీలకమైన పాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరు పుస్తకాలను పఠించే అలవాటు చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల చదువు కోసం ఎంతగానో కృషి చేస్తుందని అన్నారు. దేశంలో గొప్ప రాజకీయ నాయకులు మేధావులు గ్రంథాలయాలలో ఎన్నో పుస్తకాలు పఠించి జ్ఞానాన్ని సంపాదించి గొప్పవారైనారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ వైస్ చైర్మన్ నక్క బాలరాజ్, వీరేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి శ్రీను,సంయుక్త కార్యదర్శులు కుమ్మరి చంద్రశేఖర్, సింగపాగ అనిల్ కుమార్, కార్య నిర్వాహక కార్యదర్శి సుదర్శన్ గౌడ్, సభ్యులు పటేల్ రోడ్డు ఫయాజ్, కత్తి చంద్రేశకర్, కాట్న రాజేష్, కృష్ణారెడ్డి, శివరాములు యాదవ్, ఆలోనిపల్లి రాజు గౌడ్, రవి, రేకల శ్రీకాంత్ గౌడ్, జట్టు అనిల్ కుమార్ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గడిచిన పదేళ్లలో బీసీలపై ప్రేమ ఏమైంది..?

- బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్

హైదరాబాద్ సిటీ, జనవరి 20 (జనంసాక్షి) : దేశవ్యాప్తంగా మొత్తం జనాభా లెక్కలతో పాటు కులాల వారీగా అన్ని సామాజిక వర్గాల జనాభా లెక్కలను ప్రజల ముందు ఉంచవలసిన అవసరం ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులగణకు ఆదేశాలు ఇదివరకే ఇచ్చారని బిసి స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ బీసీ జనాభా ఎంత ఉన్నదో అంతకు తగినట్టుగా విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో రిజర్వేషన్లు లేకపోవడంతో వారు చట్టసభలలో తగిన ప్రాధాన్యత పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న, చేసిన కుల గణన బీసీల రాజకీయ రిజర్వేషన్లకు ఆర్థిక అసమానతల పరిష్కారానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. యావత్ బీసీ కులాలు ఈ సందర్భంగా తమ హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. రాజకీయ ప్రాధాన్యంలో , ప్రభుత్వాల నుంచి పొందే అవకాశాలలో భారీ వ్యత్యాసాలు, అసమానతలు ఉన్నాయన్నారు. వీటిని సమతుల్యం చేసేలా ప్రత్యేక బీసీ కమిషన్ తో పూర్తి సమాచారాన్ని సేకరించి రిజర్వేషన్ ఫలాలు అందరి బీసీలకు ఈ కులగణనను లెక్కలతో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని రాహుల్ గాంధీ ఇచ్చిన మాట తప్పదని బీసీలు భావించడం అభినందనీయమని అన్నారు. గత ప్రభుత్వం ఒక్కరోజు సమగ్ర కుటుంబ సర్వే అసలు ఎందుకు చేశారో? ఆ లెక్కలు ఎక్కడున్నాయో..? అందులో బీసీ జనాభా శాతం ఎంతో..? ఆ లెక్కలు బయట పెట్టకుండా పదేళ్లపాటు ఏం చేశారో ఎవరికీ తెలియదని ఆరోపించారు. కానీ ఇప్పుడు ఆ పార్టీకి చెందిన ఒక ఎమ్మెల్సీ బీసీలు 52% పైగా ఉన్నారని అంటున్నారని ఈ లెక్క వారికి తెలిసినప్పుడు తమ పార్టీ ఒక దశాబ్ద కాలం అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు బీసీలకు గుర్తింపు రాలేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో బీసీలకు చట్టసభలలో ఎన్ని సీట్లు ఇచ్చిందో అధికారంలో బీసీల ప్రాధాన్యత ఏంటో మన కళ్ళ ముందు కనిపిస్తున్నదని అన్నారు. తెలంగాణలో భారత రాష్ట్ర సమితి పార్టీ 2014 -22 వరకు 8 సంవత్సరాల పాటు టిఆర్ఎస్ పార్టీగా 2022 నుంచి రెండేళ్ల పాటు బిఆర్ఎస్ పార్టీగా మొత్తం పదేళ్లు అధికారంలో ఉండి ఏ రోజు కూడా బీసీ కుల గణన గురించి రిజర్వేషన్ల గురించి మాట్లాడలేదని అధికారం కోల్పోయిన తర్వాత బీసీల కులగణనపై మొసలి కన్నీరు కారుస్తున్నారని, గతంలో బీసీలతో ఒక్క మాట ముచ్చట లేకుండా ఎలాంటి కమిటీ వేయకుండా 33 శాతం ఉన్న రిజర్వేషన్ 23 కి తగ్గించినప్పుడు ఆ ఎమ్మెల్సీ ఎందుకు కేసీఆర్ ను ప్రశ్నించి ఎన్నికలను అడ్డుకోలేదని ఆక్షేపించారు. ఎందుకు బీసీలపై జరుగుతున్న దాడులను అన్యాయాలను అరికట్టడానికి బీసీ అట్రాసిటీ చట్టాన్ని తీసుకురాలేకపోయారని, వీటన్నిటినీ ప్రశ్నించేందుకు అప్పుడు ఒక్క బహిరంగ సభకు అయినా ఎందుకు పిలుపునివ్వలేదని ప్రశ్నించారు.

జీహెచ్ఎంసీ పార్కు స్థలం అన్యాక్రాంతంపై మేయర్ ఆగ్రహం

హైదరాబాద్, జనవరి 20 (జనంసాక్షి) : జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్ 36లో జిహెచ్ఎంసి కి చెందిన పార్కు స్థలం అన్యాక్రాంతంపై మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మేయర్ అన్యాక్రాంతం అయిన పార్కు స్థలాన్ని డిసి ప్రశాంతి, ఇతర విభాగాల అధికారులతో కలిసి పరిశీలించారు. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ వెనుక భాగంలో గల పార్కు స్థలంలో బయట ఉన్న జిహెచ్ఎంసి బోర్డును ఓ ప్రైవేట్ వ్యక్తి తొలగించి అట్టి బోర్డును ఎవరికీ కనిపించకుండా పెట్టి జిహెచ్ఎంసి పార్కు స్థలంలో పైప్ లైన్ వేసి కూరగాయలు పండించుకుంటున్నట్లు పరిశీలినలో మేయర్ దృష్టికి వచ్చింది. పార్కు పక్క ఫ్లాట్ వ్యక్తి తన సరిహద్దులో పెద్ద ప్రహరీగోడ నిర్మించుకోవడంతో నిచ్చెన వేసుకొని పార్కులోకి దిగి ఖాళీ స్థలంలో కూరగాయలు పండించుకుంటున్నట్లు తెలిసింది. ప్రైవేటు వ్యక్తి పార్కు స్థలాన్ని ఆక్రమించుకొని కూరగాయలు పండించుకుంటున్న నేపథ్యంలో వెంటనే టౌన్ ప్లానింగ్ అధికారులు సర్వే చేసి పార్కు స్థలంలో ఉన్న కాంపౌండ్ వాల్, పార్కులోని కూరగాయల మొక్కలను తొలగించేందుకు చర్యలు చేపట్టాలని, జీహెచ్ఎంసీ బోర్డును యథావిధిగా ఏర్పాటు చేయాలని మేయర్ అధికారులను ఆదేశించారు. అన్యాక్రాంతమైన సుమారు 15 వేల కోట్ల రూపాయల విలువ గల భూమిని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కాపాడారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... జిహెచ్ఎంసి పార్కు స్థలాన్ని గాని, ఖాళీ స్థలాలను కబ్జా/ఆక్రమించినా ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. క్రిమినల్ కేసులు పెట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మేయర్ వెంట డిసి ప్రశాంతి, ఈఈ విజయ్ కుమార్, సహాయ వైద్య ఆరోగ్య అధికారి భార్గవ్ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

అందరి ఆమోదం తోటే లబ్ధిదారుల ఎన్నిక

- పేద ప్రజల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

చంద్రుగొండ (అశ్వారావుపేట), జనవరి 20 (జనంసాక్షి) : ప్రజలకు అందించే ప్రతి పథకము నాలుగు గోడల మధ్య తీసుకునేదే లేదని అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ స్పష్టం చేశారు. సోమవారం అశ్వారావుపేట మండలం మోద్దులమడ ,కోయ రంగాపురం గ్రామపంచాయతీలకు 40 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన కార్యాలయాలను ఆయన ప్రారంభించి గ్రామస్తులతో సమావేశమై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టే నాలుగు పథకాలు ప్రజా ఆమోద వైద్యంతోనే అందజేస్తామని ఎవరి లాబీయింగ్ నడవదని అటువంటి విషయాలు అపోహ పడవద్దని తెలిపారు. రానున్న నాలుగు సంవత్సరాలు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలాగా తాను విచ్చేస్తానని ఎటువంటి సందేహాలు ఉన్న తనను నేరుగా వచ్చి అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

- మండలానికి ఐటిఐ స్కూలు మంజూరుకు కృషి
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ
- వీరభద్రేశ్వర దేవాలయ పాలకమండలి ప్రమాణ స్వీకారంలో మంత్రి

రాయికోడు, జనవరి 20 (జనంసాక్షి) : పార్టీల కతీతంగా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందజేయ నున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ స్పష్టం చేశారు. సోమవారం మండల కేంద్రమైన రాయికోడు లోని శ్రీ వీరభద్రేశ్వర దేవాలయ కళ్యాణ మండపంలో దేవాలయ పాలకమండలి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం సుధాకర్ రెడ్డి, మండల నాయకులతో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. చైర్మన్గా సతీష్ కులకర్ణి వైస్ చైర్మన్గా గువ్వా భీమన్న, డైరెక్టర్లు గా ఉప్పరి విట్టల్, నరసింహులు, బసంతరావు, దతూరెడ్డి, కృష్ణవేణి లు మంత్రి సమక్షంలో దేవాదాయ శాఖ జిల్లా అధికారి చంద్రశేఖర్, ఈవో శివరుద్రప్ప లు ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా మంత్రి పాలక వర్గానికి శాలువ పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి దామోదర్ మాట్లాడుతూ ఈనెల 21 నుండి అన్ని గ్రామాల్లో జరుగనున్న గ్రామ సభలలో పార్టీలకు అతీతంగా అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, నిరుపేదలకు 12,వేల రూపాయలు అందించనున్నట్లు చెప్పారు. ఏ గ్రామంలో కూడా అనర్హులకు సంక్షేమ పథకాలు అందించ కూడదన్నారు. త్వరలోనే రైకోడ్ నుంచి కప్పాడు వరకు రోడ్డు పనులు పూర్తి చేయనున్నట్లు చెప్పారు. రైకోడ్ మండలం అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తానని మంత్రి తెలిపారు అంతకుముందు హనుమాన్ మందిర్, వీరభద్రేశ్వర దేవాలయంలో మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా మంత్రికి దేవాలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ని శాలువా పూలమాలతో సన్మానించి జ్ఞాపకను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ మాజీ అధ్యక్షులు సిద్దన్న పాటిల్, తాజా మాజీ జెడ్పిటిసి మల్లికార్జున పాటిల్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింహులు, మాజీ అధ్యక్షులు బసవరాజు పాటిల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్ కుమార్, మండల స్పెషల్ ఆఫీసర్ జగదీష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు రామ్ రెడ్డి, ఎం యేసయ్య మాజీ వైస్ చైర్మన్ మహంకాళి, సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు సతీష్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జగన్మోహన్ రెడ్డి, అల్లాదుర్గం, రేగోడు, మునిపల్లి, మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేషారెడ్డి, దిగంబరావ్, సతీష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు, విదర్శన్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఏ ప్రభాకర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి పరిష్కరించాలి

- జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి
- జీహెచ్ఎంసీ వ్యాప్తంగా ప్రజావాణికి 163 ఆర్జీలు

హైదరాబాద్, జనవరి 20 (జనంసాక్షి) : ప్రజావాణికి ప్రజల నుండి వచ్చిన విన్నపాలకు ప్రాధాన్యతనిచ్చి సమస్యల సత్వర పరిష్కారానికి చొరవ చూపాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి అధికారులకు సూచించారు. జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా గ్రేటర్ లోని వివిధ ప్రాంతాల నుండి సమస్యల పరిష్కారం కోరుతూ వచ్చిన ప్రజల నుండి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డిలతో కలిసి కమీషనర్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... ప్రజావాణిలో వచ్చిన ఆర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా ఆయా విభాగాల అధికారులు శ్రద్ధ తీసుకోవాలని, సమస్య పరిష్కారం అనంతరం సంబంధిత అర్జీదారునికి తెలియజేయాలని తెలిపారు. డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజావాణిలో వచ్చిన ఆర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలించి సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి ఫోన్ ఇన్ ప్రోగ్రాం ద్వారా 3 విన్నపాలు రాగా, సత్వర పరిష్కారం నిమిత్తం ఆయా విభాగాలకు పంపించడం జరిగింది. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 55 విన్నపాలు రాగా అందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి 30, ట్యాక్స్ విభాగానికి 5, ఎఫ్.ఏ విభాగానికి 4, యు.బి.డి 3, ఇంజనీరింగ్ (మెయింటెనెన్స్), శానిటేషన్, హెల్త్, వెటర్నరీ, ఎస్టేట్స్ విభాగాలకు రెండు ఫిర్యాదుల చొప్పున రాగా, ల్యాండ్ అక్విజిషన్, విజిలెన్స్, అడ్మిన్ విభాగాలకు ఒకటి చొప్పున ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు శివ కుమార్ నాయుడు, నళిని పద్మావతి, పంకజ, గీతా రాధిక, రఘు ప్రసాద్, అశోక్ సామ్రాట్, వేణుగోపాల్ రెడ్డి, విజిలెన్స్ ఏ.ఎస్.పి శ్రీనివాస్, అడిషనల్ సి.సి.పి గంగాధర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట జిల్లా బ్యూరో, జనవరి 20 (జనంసాక్షి) : సోమవారం వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలోజిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలు పోలీస్ పరెడ్ గ్రౌండ్ లో అంగరంగ వైభవంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ఈ వేడుకలను పోలీస్ పరడే మైదానంలో నిర్వహించాలని నిర్వహణకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.పోలీస్ గౌరవ వందనం, పిల్లల సంస్కృతిక ప్రదర్శనలు, అవార్డ్స్ కొరకు 22 వరకు పెర్లు పంపాలని అన్నారు.ఈ సమావేశంలోఅదనపు కలెక్టర్ బెన్ శాలం, ఆర్.డి.ఓ. రాంచందర్ నాయక్ డి. ఎస్. పి. లింగయ్య వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి లక్ష ఉత్తరాలు

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జనవరి 20 (జనంసాక్షి) : ధర్మ సమాజ్ పార్టీ పోస్ట్ కార్డు ఉద్యమంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆద్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పలు డిమాండ్లతో కూడిన ఉత్తరాన్ని పోస్టు చేస్తున్నట్లు తెలిపారు. సోమవారం ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ ఆద్వర్యంలో స్థానిక రహదారి బంగ్లాలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నల్ల నరేందర్ మహారాజ్ మాట్లాడుతూ భారతదేశ సమస్తాన్ని అధిశాసన రూపంలో నడిపించే సుప్రీం పవర్ భారత రాజ్యాంగం అందరికీ తెలిసిన విషయమే. అందుకని భారత గణతంత్ర దినోత్సవం – భారత రాజ్యాంగ అమలు దినం ఐన రిపబ్లిక్ డే రోజు జనవరి 26 న జాతీయ జెండా వద్ద భారత రాజ్యాంగ గ్రంథాన్ని, దాని రూపశిల్పి డా. అంబేడ్కర్ చిత్రపటాన్ని అక్కడ ఏర్పాటు చేయాలని, ప్రతిరోజూ విద్యా సంస్థలలో విద్యార్థులు చదివే ప్రార్థనా స్థానంలో భారత రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞగా చదివించేలాగ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ సంస్థలను, ప్రభుత్వేతర సంస్థలను ఆదేశించాలని డిమాండ్ లేఖను రాస్తున్నామన్నారు. త్వరగా అమలు నిర్ణయాన్ని జీవో ద్వారా తీసుకుంటారనీ ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గాలయ్య, లింగస్వామి, మహేష్, శ్రీకాంత్, శివ, నర్సింగ్ పాల్గొన్నారు.

బాల్యానికి... బంధ(న)ం

- పెరుగుతున్న బాల్య వివాహాలతో ఆందోళన
- అధికారుల దృష్టికి వస్తున్నవి కొన్నే..
- చిన్న వయసులో పెళ్లి వల్ల సమస్యలు
- గ్రామీణ ప్రాంతంలో ఆగని దురాచారం
- ఆడపిల్లలపై తల్లిదండ్రుల వత్తిళ్లు
- కంప్యూటర్ యుగంలోనూ సమాజం వెనక్కి
- చట్టాలు ఉన్నా మారని తల్లిదండ్రుల ఆలోచనలు

సంసారం సాగరం అన్నారు. సంద్రంలో ఈదాలంటే గజ ఈతగాళ్లకే తరం కాదు... మరి అప్పుడే ఈత నేర్చుకున్న వారిని ఆ సంద్రంలో పడేస్తే ఒడ్డుకు చేరగలరా..? బాలల పరిస్థితి అలాగే ఉంది. తెలిసీ తెలియని వయసులో పెళ్ల పేరుతో సంసారమనే సాగరంలో పడేస్తున్న తల్లిదండ్రుల తీరు ఎందరి జీవితాలకో బంధనంగా మారుతోంది.

సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 20 (జనంసాక్షి)

కూతురుకు మూడుముళ్లు వేయిస్తే భారం తగ్గిపోతుందని కొందరు..ఎప్పటికైనా అత్తారింటికి పంపాల్సిందే కదా అని పెళ్లీడు రాకున్నా పనైపోతుందని మరికొందరు బాల్య వివాహాలకు సిద్ధపడుతున్నారు. సమాజం నాగరికత వైపు అడుగులు వేస్తున్నా చదువును ఆపేసి బాల్య వివాహాలకు ముహూర్తాలు పెడుతూనే ఉన్నారు. బాల్య వివాహమంటే ముక్కుపచ్చలారని చిన్నారుల భవితకు సంకెళ్లు వేయడమే. ఇలాంటివి సమాచారం వస్తే తప్ప అధికారులు స్పందించి ఆపగలుగుతున్నారే తప్ప.. ఎవరికి వారు చైతన్యవంతులై వీటికి అడ్డుకట్ట వేయడం లేదు. ఈ దిశగా అవగాహన కల్పించడంలో అధికార యంత్రాంగం విఫలమవుతోంది.

మారుమూల పల్లెల్లో అధికం

జిల్లాలోని మారు మూల పల్లెల్లో బాల్య వివాహాలకు అధికంగా జరుగుతున్నట్లు తెలుస్తోంది. ముక్యంగా కర్ణాటక రాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన నారాయణ్ ఖేడ్, జహీరాబాద్ నియోజకవర్గం లోని గ్రామాలలో అధికారులకు, స్థానికులకు తెలియకుండా గూట్టు చప్పుడు కాకుండా ఇరు వైపులా పెద్దలు ఒప్పందం కుదుర్చుకొని పక్కింటి వారికి కూడ తెలియకుండా వేరే ప్రాంతాలలో బాల్య వివాహాలు జరిపిస్తున్నట్టు తెలుస్తోంది. పెళ్లి తర్వాత ఐసిడిఎస్ అధికారులకు సమాచారం తెలిసి పై అధికారులకు తెలిపితే పెళ్లి జరిపించిన ఇరు వర్గాల వారు సదరు వ్యక్తిపై పోట్లాటకు దిగుతున్నట్లు ఆయా గ్రామాల వారు చెబుతున్నారు.

బాల్య వివాహాల వల్ల ఎన్నో అనర్థాలు..

బాల్య వివాహాల వల్ల చాలా అనర్థాలు కలుగుతాయి. అమ్మాయిలకు 18 ఏళ్లు తరువాతే శరీర అవయవాలు పూర్తిస్థాయిలో ఎదుగుతాయి. ఈ వయసుకన్నా ముందు వివాహం చేసుకుంటే పుట్టే పిల్లలు బలహీనంగా వుంటారు. వివాహితులైన బాలికలు బీపీ, రక్తహీనతకు గురవుతారు. పిండం ఎదుగుదల సరిగా ఉండదు నెలలు నిండకముందే ప్రవించే అవకాశం వుంది.

కొన్నిసార్లు గర్భస్రావం. జరిగే ప్రమాదం కూడా వుంది. శరీర ఎదుగుదల సంపూర్ణంగా లేకపోవడం వల్ల సాధారణ ప్రసవం జరగడం కష్టమవుతుంది. పురిటిలోనే బిడ్డ చనిపోవడానికి అవకాశాలున్నాయి.

వీరంతా నేరస్తులే..

బాల్య వివాహాల నిషేద చట్టం–2006 ప్రకారం 18 ఏళ్లలోపు ఆడపిల్లలకు, 21 ఏళ్లలోపు. మగ పిల్లలకు వివాహం చేయడం చట్ట రీత్యా నేరం బాల్య వివాహాన్ని జరిపించేందుకు ప్రయ త్నిస్తే ఇరుపక్షాలకు చెందిన తల్లిదండ్రులు, పురోహితులు, పెళ్లి సంఘాలు వ్యక్తులు, నాయకులను నేరస్తులుగా పరిగణిస్తారు. వీరందరికీ రెండేళ్ల జైలు శిక్షగాని, లక్ష రూపాయల జరిమానాగాని విధించే అవకాశముంది. బాల్య వివాహాన్ని నాన్ బెయిలబుల్ క్రైమ్‌గా పరిగణి స్తారు.



బాల్య వివాహాలపై అవగాహన కల్పిస్తున్నాం

అవగాహన కల్పిస్తున్నాం. కిశోర బాలికల కార్యక్రమంలో బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, ఇబ్బందుల గురించి వివరిస్తున్నాం. శరీరం ఎదగకుండా వివాహం చేసుకుంటే తరువాత మానసికంగా, శారీరకంగా ఎటువంటి సమస్యలు ఎచురవుతాయో తెలుపుతున్నాం. జీవన నైపుణ్యాలు భవిష్యత్తును ఎలా తీర్చిదిద్దుకోవాలి అన్న అంశాలపైనా చైతన్య పరుస్తున్నాం.

లలితా కుమారి, జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్(పిడి)

ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి

బాల్య వివాహాలపై తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలి. చట్టం ప్రకారమే వివాహం చేయాలి. బాల్య వివాహాలు చేసుకున్న వారిలో రక్తహీనత లోపం, శిశుమరణాలు వంటి సమస్యలను చూస్తున్నాం. మరి కొంత మంది ప్రాణం మీదకు తెచ్చుకుంటున్నారు. కుంటుంబ నిర్వహణపై కౌమరదశలో పూర్తిగా అవగాహన ఉండదు. దీని కారణంగా ఇబ్బందులు తప్పవు. ఈ విషయంలో తల్లి దండ్రులు బాధ్యతగా వ్యవరించడం మంచిది. బాల్య వివాహాలను అధికారులే కాదు.. స్థానిక ప్రజలు, బంధువులు అడ్డుకోవాలి.

డాక్టర్ కృష్ణమూర్తి, హెూప్ న్యూరో ఆసుపత్రి

స్పెల్-బీలో రాష్ట్రస్థాయికి ఎంపికైన రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థి

- విద్యార్థిని అభినందించిన డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు

ఖమ్మం, జనవరి 20 (జనంసాక్షి) : స్థానిక రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థి హైదరాబాద్‌లో జరిగిన రీజనల్ స్థాయి ఇంగ్లీష్ స్పెల్–బీ కేటగిరి–3 ఫోటీలలో ఒ.ఆర్యన్ షణ్ముక శ్రీరామ్ తన సత్తా చాటి ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావటం జరిగినది. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ విద్యార్థులు దేశవిదేశాలలో ఉన్నతమైన ఉద్యోగాలు సాధించడానికి కమ్యూనికేషన్ స్కిల్స్ చాలా అవసరమని ముఖ్యంగా ఇంగ్లీష్ స్కిల్స్ తో అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తారని తెలియజేశారు. రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థులకు నాణ్యమైన విద్యను, నైపుణ్యాలను, సాంకేతిక పరిజ్ఞానాన్ని, ఇంగ్లీష్ స్కిల్స్‌ను నిష్ణాతులైన ఉపాధ్యాయులచే అందిస్తున్నామని తెలియజేస్తూ రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థి ఒ.ఆర్యన్ షణ్ముక శ్రీరామ్ ఇంగ్లీష్ స్పెల్–బీ కేటగిరి–3 ఫోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపికవడం సంతోషాన్ని కలిగిస్తుందని ఆర్యన్‌ను అభినందిస్తూ రాష్ట్రస్థాయిలో విజయాన్ని సాధించాలని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థులు అన్ని రంగాలలో నైపుణ్యాలు సాధించడానికి మంచి ప్రణాళికలు అమలుపరుస్తున్నామని వివిధ పోటీలలో విద్యార్థులు విజయాలను సాధిస్తూ, సామర్థ్యాన్ని చాటుతున్నారని ఆవిష్కరణలకు ముఖద్వారంగా నిలుస్తున్నారని తెలియజేస్తూ స్పెల్–బీ పోటీలకు విద్యార్థులను సిద్ధం చేసిన ఉపాధ్యాయులను అభినందించారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ కొండా కృష్ణవేణి మాట్లాడుతూ ఒ.ఆర్యన్ షణ్ముక శ్రీరామ్ ఇంగ్లీష్ స్పెల్–బీ కేటగిరి–3 ఫోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపికవడం పట్ల ఆనందం వ్యక్తపరుస్తూ ప్రతి విద్యార్థిలోని శక్తిసామర్థ్యాలను వెలికితీస్తూ వారి లక్ష్యాలు సాధించేలాగా తీర్చిదిద్దుతున్నామని తెలియజేస్తూ ఆర్యన్‌కు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొని అభినందనలు తెలియజేశారు.

అక్షయ హాస్పిటల్ ప్రారంభించిన ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్

రాయికోడు, జనవరి 20 (జనంసాక్షి) : మండల కేంద్రమైన రాయికోడ్‌లో సోమవారం నూతనంగా ఏర్పాటు చేసిన అక్షయ హాస్పిటల్ ను రాధాకృష్ణ మెమోరియల్ స్కూల్ కరస్పాండెంట్ కె. పాండు ఆధ్వర్యంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ టెంకాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఆయన ఆసుపత్రి యజమాన్యానికి సూచించారు. మారుమూలమైన రైకోడ్‌లో ఇంత మంచి హాస్పిటల్ ఏర్పాటు చేయడం పట్ల పాఠశాల కరస్పాండెంట్ పాండుకు హాస్పిటల్ యజమాన్యానికి మంత్రి అభినందించారు. అనంతరం మంత్రికి ఆసుపత్రి యజమాన్యం శాలువా పూల మాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ వినయ్ కుమార్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ సిద్ధన్న పాటిల్, తాజా మాజీ జెడ్పిటిసి మల్లికార్జున్ పాటిల్ ,మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాలాజీ నర్సింలు, మాజీ అధ్యక్షులు బసవరాజు పాటిల్, యూత్ కాంగ్రెస్ తాజా మాజీ అధ్యక్షులు ఏ ప్రభాకర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లు కేదార్నాథ్ పాటిల్ ,ఎం యేసయ్య, మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు సతీష్, నల్లంపల్లి పిఎసిఎస్ చైర్మన్ నాగిశెట్టి, వీరభద్రేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి, వైస్ చైర్మన్ భీమయ్య, మాజీ ఎంపిటీసీలు నల్లోల ఆగమయ్య, జి కృష్ణ, జి విటల్, మహంకాళి, మాజీ సర్పంచులు వెంకటరెడ్డి, నవీన్, నాయకులు హనుమాన్ గౌడ్, జి విటల్,ఒగ్గు శ్రీనివాస్, వై మోహన్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్ పాటిల్, ఎం శివకుమార్, డాక్టర్ వెంకటేశం,ఎస్ సుభాష్, నాగభూషణం ఆర్ రాజకుమార్, రఫిక్, వీరేశం, ఆసుపత్రి సిబ్బంది, రాధాకృష్ణ మెమోరియల్ పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం భూమిలేని పేదలందరికీ వర్తింపజేయాలి

- సీపీఐ(ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్

ఖమ్మం, జనవరి 20 (జనంసాక్షి) : ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని రఘునాథపాలెం మండలానికి చెందిన భూమిలేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ఉపాధి హామీ పనితో సంబంధం లేకుండా వర్తింపజేయాలని సీపీఐ (ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం నాడు సీపీఐ (ఎం) రఘునాథపాలెం మండల కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీజ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వై విక్రమ్ మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమంలో వందలాదిమంది ప్రజలు ఈ పథకానికి దరఖాస్తులు చేసి ఉన్నారని వారన్నారు. కానీ పథకం అమలు తీరు వచ్చేసరికి నామమాత్రంగా లబ్ధిదారులందరీని కుదించినట్టుగా కనబడుతుందన్నారు. గ్రామంలో భూమిలేని పేదలు అనేకమంది ఉంటే కేవలం గ్రామానికి 10 నుంచి 20, 30 మందిని మాత్రమే లబ్ధిదారులుగా లిస్టు ప్రకటించారని వారు తెలియజేశారు. ఉపాధి హామీ పనితో సంబంధం లేకుండా భూమిలేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద 12000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో కూడా విలీనమైన గ్రామాల్లో నేటికీ వ్యవసాయ ఆధారిత ప్రాంతాలు ఉన్నాయని తెలిపారు. కార్పొరేషన్ పరిధిలో ఉన్న వ్యవసాయ కూలీలకు కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలో పేదలకు వర్తించే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం సంవత్సరానికి 12 వేల రూపాయలు వర్తింపచేయాలన్నారు. ఇప్పటికే పేదలకు ఉపాధి హామీ కోల్పోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.

కార్పొరేషన్ పరిధిలో ఉపాధి హామీ పనులు పేదలకు కల్పించే విధంగా ప్రజలందరికీ ఉపాధి హామీ జాబ్ కార్డులు ఇప్పించేందుకు చొరవ చూపాలని, లేనిపక్షంలో పేదలను సమీకరించి ఆందోళన పోరాటాలకు సిద్ధమవుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రఘునాథపాలెం మండల కార్యదర్శి ఎస్ నవీన్ రెడ్డి, నాయకులు షేక్ రహీం, అక్బర్, మైబు, షరీఫ్, యాకూబ్, లాల్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీలకు 100% రిజర్వేషన్ తో ప్రత్యేక చట్టం చేయాలి

- భద్రాచలంలో మహా ధర్నా నిర్వహించిన ఆదివాసీ నాయకులు

భద్రాచలం, జనవరి 20 (జనంసాక్షి) : ఆదివాసీలకు 100% రిజర్వేషన్ తో ప్రత్యేక చట్టం చేయాలని తెలంగాణ రాష్ట్రంలోనీ అన్ని ఐటీడీఏ(భద్రాచలం, ఉట్నూర్, ఏటూరు నాగారం)లో ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమం నిర్వహించారు. సోమవారం ఈ మేరకు భద్రాచలం కేంద్రం లో హనుమాన్ పార్కు(బ్రిడ్జి సెంటర్) నుంచి ఐటీడీఏ కార్యాలయం భద్రాచలం వరకు ర్యాలీగా వచ్చి అనంతరం పిఓ ఐటీడీఏ రాహుల్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు ఫీఓతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జీవో నెంబర్: 3, దాని అనుబంధ జీవోలను కలిపి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీలకు ఒక ప్రత్యేక చట్టం చేయాలని కోరారు. అలాగే భద్రాచలం ఏజెన్సీలో 1/ 70 చట్టం పటిష్టంగా అమలు కావాలని ఆర్ఓఎఫ్ఆర్ చట్టం ని ప్రటిష్టంగా అమలుపరుస్తూ సర్వే చేసిన ప్రతి ఆదివాసికి పోడుభూమికి హక్కు పత్రం ఇచ్చి ఆదివాసీలను సొంత సాగుదారులుగా గుర్తించాలని విన్నవించారు. ఏజెన్సీ ప్రాంతంలో పేసా చట్టం పటిష్టంగా అమలు చేయాలని, పంచాయతీరాజ్ చట్టం రద్దు చేయాలని కోరారు. ఆదివాసీలు సాగు చేస్తున్న భూములలో అందరికీ ఉచిత బోర్వెల్స్, కరెంట్ సబ్సిడీ కల్పించి వారిని ఆర్థికంగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకులు దాట్ల నాగేశ్వరావు, సోయం కామరాజు, కొరస వెంకటేశ్వర్లు, ఈసాల సురేష్, తాటి వెంకటేశ్వర్లు పాల్గొనగా ఆట రాష్ట్ర అధ్యక్షులు కల్లూరు జయ బాబు, రాష్ట్ర కార్యదర్శి సవలం వీరస్వామి, సంఘీభావం తెలిపారు.

బాలికా విద్యా బలోపేతానికి కృషి

మునిపల్లి, జనవరి 20 (జనంసాక్షి) : బాలికా విద్యా బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ఆరోగ్య శాఖా మాత్యులు దామోదర రాజానర్సింహో అన్నారు. సోమవారం నాడు మునిపల్లి మండలంలోని సాంఘిక సంక్షేమ మహిళ డిగ్రీ కళాశాల, తాటిపల్లి కస్తూర్బా పాఠశాలలను సందర్శించారు.బుదేరా డిగ్రీ కళాశాలలో జరుగుతున్న అదనపు తరగతుల భవన నిర్మాణపు పనులను,డ్రైనేజీ వ్యవస్థను, క్రీడా మైదాన నిర్మాణ పనులను, కళాశాల కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను, అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంత్రి పరిశీలించారు.అనంతరం, తాటిపల్లి గ్రామంలోనీ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ను పరిశీలించారు.కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులతో పాఠశాల అభివృద్ధిపై చర్చించారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలను సిఎస్ఆర్ నిధులతో చేపడతామన్నారు. కేజీ పాఠశాల విద్యార్థులకు విశాలమైన డైనింగ్ హాల్ నిర్మాణం, డిజిటల్ తరగతి గదుల ఏర్పాటు,ఆర్ ఓ ప్లాంట్ , అదనపు తరగతి గదుల నిర్మాణం, పేరెంట్స్ వెయిటింగ్ హాల్ నిర్మాణ పనులను సిఎస్ఆర్ ఫండ్స్‌తో చేపడుతామన్నారు.ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు సతీష్ కుమార్, మాజీ ఎంపిపి రాంరెడ్డి, అశోక్ వున్నారు.

ఖానాపురం చెరువును రక్షించండి

- అధికారులకు సిపిఎం వినతి

ఖమ్మం, జనవరి 20 (జనంసాక్షి) : ఖానాపురం చెరువు చుట్టూ ఉన్న ప్రాంతం మరియు చెరువుకి వెళ్లడానికి ఇల్లెందు మెయిన్ రోడ్ నుంచి డొంక రోడ్డు చెరువు చుట్టూ ఉన్న డొంక రోడ్డు క్రమేపి ఆక్రమణలకు గురవుతున్నదని, ఈ ఆక్రమణల వలన రాను రాను చెరువు కుంచించుకు పోతున్నదని అడిగే వారు లేక కబ్జాదారులు ఇస్టారీతిగా చెరువు స్థలాన్ని ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని, ఇదంతా గతంలో ఉన్న మరియు ప్రస్తుత అధికార పార్టీ నాయకుల అండదండలతో, అధికార బలంతో జరుగుతున్నదని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ ఆరోపించారు, తక్షణమే అధికారులు స్పందించి ఖానాపురం చెరువును కబ్జాదారుల నుండి రక్షించి చెరువు చుట్టూ ఉన్న డొంక రోడ్డును ఫార్మేషన్ చేయాలని, ఇల్లందు మెయిన్ రోడ్డు నుండి చెరువు కట్టకు వెళ్లే దారిని కూడా రోడ్డు నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. సోమవారం ఖానాపురం హవేలీ సిపిఎం కమిటీ ఆధ్వర్యంలో నాయకులు ఖానాపురం చెరువును, కబ్జాకు గురైన స్థలాలను పరిశీలించడం జరిగింది, ఈ సందర్భంగా సిపిఎం హవేలి మండల కార్యదర్శి దొంగల తిరుపతిరావు మాట్లాడుతూ గతంలో ఈ చెరువు నుండి నీటిని వ్యవసాయ భూములకు వాడుకునే వారని క్రమేపి ఖమ్మం నగరం విస్తరణలో భాగంగా ఖానాపురం గ్రామం కూడా విస్తరించి చిన్నచిన్న కాలనీలు, ప్రాంతాలుగా విస్తరించి ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం వల్ల ఆ ప్రాంతంలో ఉన్నటువంటి మురికి నీటితోపాటు పైన ఉన్న పాండురంగాపురం, జయనగర్ డ్రైనేజీ వాటర్ అంతా చెరువులోకి వదలటం వల్ల చెరువులో నీరు కూడా కలుషితమై చేపలు పట్టుకునే బెస్త వారికి కూడా ఇబ్బందికరంగా తయారైందని, అలాగే చెరువు అలుగు వద్ద రంధ్రం పడి నీరు వృధాగా కిందకు పోతుందని వృధాగా పోయే నీటిని ఆగేవిధంగా చర్యలు చేపట్టాలని, ఈ సమస్యలపై ఖమ్మం కమిషనర్ చొరవ తీసుకొని చెరువు నీరు కలుషితం కాకుండా చూడాలని కోరారు, లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పిన్నింటి రమ్య, ఎస్ నవీన్ రెడ్డి, డివిజన్ కమిటీ సభ్యులు పోతురాజు వెంకటి, కత్తుల అమరావతి, గాలి వెంకటాద్రి, మండల నాయకులు జట్ల ఆనందరావు, నల్లమల సత్యనారాయణ, మాచర్ల గోపాల్, వేదగిరి మురహరి, గడిపల్లి వెంకటేశ్వరరావు, స్థానికులు రామాచారి, వాకధాని శ్రీహరి, బుడిగ శ్రీను, పిన్నింటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రాణాలు పోతున్న పాలకులకు పట్టదా...?

ఇంకా ఎన్ని ప్రాణాలు పోతే అండర్ పాస్ నిర్మాణం చేపడతారు..?

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జనవరి 20 (జనం సాక్షి):

గత పది సంవత్సరాల నుండి అనేకమంది ప్రజలు ప్రభుత్వ ఐటిఐ దగ్గర నేషనల్ హైవే రోడ్డు దాటుతూ ప్రాణాలు పోగొట్టుకుంటే ఈ పాలకులకు పట్టదా..? ఇంకా ఎన్ని ప్రాణాలు పోతే అండర్ పాస్ నిర్మాణం చేపడతారని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, రైతు సమన్వయ సమితి మాజీ జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా తక్షణం భువనగిరి ఐటిఐ దగ్గర జాతీయ రహదారి పైన అండర్ పాస్ నిర్మాణాన్ని చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. సోమవారం అండర్ పాస్ నిర్మాణ సాధన కమిటీ ఆధ్వర్యంలో భువనగిరి ప్రభుత్వ ఐటిఐ దగ్గర నేషనల్ హైవే దాటి రామకృష్ణాపురం పెంచికల్ పహాడ్ తోపాటు ఇతర గ్రామాలకు వెళ్లడానికి అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలతో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి మద్దతుగా నర్సింహ, అమరెందర్ పాల్గొని మాట్లాడుతూ రామకృష్ణాపురం , పెంచికల్ పహాడ్ గ్రామాలతో పాటు నాలుగు మండలాలకు చెందిన 40 గ్రామాలకు పైగా ప్రజలు జాతీయ రహదారిని దాటి భువనగిరికి ఇతర ప్రాంతాలకు నిత్యము వివిధ అవసరాల కోసం విద్యా, వైద్యము, ఉపాధి, వ్యాపారము, చేతివృత్తిదారులు, రైతులు, వ్యవసాయ కూలీలు వందలాదిమంది రాకపోకలు కొనసాగిస్తున్నారని అన్నారు. కానీ రోడ్డు దాటడానికి సరైన మార్గం లేక అండర్ పాస్ నిర్మాణం చేయకపోవడంతో రోడ్డు దాటుతూ ప్రమాదాల గురై తమ విలువైన ప్రాణాలను కోల్పోతున్నారని ఇప్పటికే కేర్చుపల్లి మాజీ సర్పంచి భర్త బాలరాజు, చీమల కొండూరుకు చెందిన బుగ్గ కిష్టయ్య, పోచంపల్లికి సంబంధించి సత్తిరెడ్డి లాంటి వాళ్లు 20 మందికి పైగా చనిపోయి 80 మందికి పైగా గాయపడి అంగవైకల్యంతో వికలాంగులుగా మారారని ఆవేదన వెలిబుచ్చారు. గాయపడిన వాళ్లు తమ వైద్యం కోసం లక్షల రూపాయలు ఖర్చు చేశారని నేటికీ పని చేసే పరిస్థితులు లేరని, చనిపోయిన వ్యక్తుల కుటుంబాలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఆనాడు రోడ్డు నిర్మాణం జరిగిన నాడే అండర్ పాస్ నిర్మాణం చేపట్టేది ఉండనని ఇప్పటికైనా హైవే అథారిటీ అధికారులు, జిల్లా కలెక్టర్, స్థానిక పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు స్పందించి అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు అండర్ పాస్ నిర్మాణం కోసం తగిన బాధ్యత తీసుకోవాలని, చనిపోయిన కుటుంబాలకు 25 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, ప్రమాదంలో గాయపడి వికలాంగులైన వారికి నష్టపరిహారంతో పాటు నెల నెల పెన్షన్ ఇవ్వాలని లేకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి.ఎస్.పి రాష్ట్ర మాజీ కార్యదర్శి బట్టు రామచంద్రయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు, జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహ్మ, అండర్ పాస్ నిర్మాణ సాధన కమిటీ కన్వీనర్ సిల్వేరు ఎల్లయ్య, కో- కన్వీనర్లు
మందడి సిద్ధారెడ్డి, కంచి మల్లయ్య, సిల్వేరు మధు, కళ్లెం సుదర్శన్ రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, సిపిఎం భువనగిరి పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి అన్నంపట్ల కృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ వైచైర్మన్
అబ్బగాని వెంకటేశం, భువనగిరి మండలం మాజీ ఎంపీపీ కేశపట్నం రమేష్, మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు, పెంచికల పహాడు మాజీ సర్పంచ్ సిల్వేరు పుష్ప, బాల్ద ఐలయ్య, వీరవెల్లి మాజీ ఎంపిటిసి రాచమల్ల లక్ష్మి, కేర్చిపల్లి మాజీ సర్పంచి దయ్యాల విజయ, సింగిల్ విండో డైరెక్టర్ చింతల వెంకటరెడ్డి, ఆయా గ్రామాలకు సంబంధించిన వాకిటి వెంకటరెడ్డి, కొలను రామ్ రెడ్డి, బుగ్గ చంద్ర మౌళి, దొడ్డి దొడ్డి బిక్షపతి, కొమురవెల్లి వెంకటరెడ్డి, బాలల రాములు, భువనగిరి రాములు, శివ, రాహుల్, చంద్రమౌళి, భాగ్య మ్మ, పుష్ప, శేఖర్ రెడ్డి, అశోకు, బలరాం, పారిజాత, జనార్ధన్, అశోక్, యాదగిరి, మైసయ్య, పోషయ్య, కృష్ణ పాల్గొన్నారు.

ఏరియా హాస్పటల్ శానిటేషన్ కార్మికుల వేతనాలు విడుదల చేయాలి

ఎం. బి నర్సారెడ్డి సిఐటియు పట్టణ కన్వీనర్

సిఐటియు ఆధ్వర్యంలో ఐటీడీఏ పీవో రాహుల్ కి వినతి పత్రం

భద్రాచలం, జనవరి 20 (జనం సాక్షి):

ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వారికి వేతనాలను అందజేయాలని సిఐటియు నాయకులు ఎంపీ నర్సారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఈ మేరకు భద్రాచలం ఐటిడిఎ పిఓ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ, ఇతర విభాగాల్లో పనిచేస్తున్న 100 మంది కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల కు గత ఐదు నెలలు గా వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కార్మికులు ఎన్నో ఇబ్బందులు పడుతూ అనేకమార్లు సూపర్నెంట్, డి సి హెచ్, పిఓ, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లినా సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త సంవత్సరం, సంక్రాంతి పండగ నాడు కూడా వేతనాలు లేక, పండగ జరుపుకునే పరిస్థితి లేకపోయినదని అన్నారు. కార్మికులు పండగ పూట కూడా పస్తులు ఉండాల్సిన పరిస్థితి కాంట్రాక్టర్ కల్పించారని ఆరోపించారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గొప్పలు చెబుతూ అన్ని సమస్యలకు మేము పరిష్కారం చేస్తామని అందరి బకాయిల డబ్బులు మేము చెల్లిస్తామని బూటకపు వాగ్దానాలు చేస్తూ కార్మికులను మోసం చేస్తుందని ఆరోపించారు. కార్మికుల వినతి పత్రాన్ని స్వీకరించిన ఐటిడిఏ పిఓ మాట్లాడుతూ కార్మికుల వేతనాల విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్న ప్రస్తుత కాంట్రాక్టు ఏజెన్సీని రద్దుచేసి త్వరలోనే కొత్త వారిని కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమస్య పరిష్కారం కాకపోతే దీర్ఘకాలిక సమ్మె చేపడతామని నర్సారెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నాగరాజు హాస్పిటల్ యూనియన్ కార్మికులు రమ ,వెంకటరమణ, కుమారి, సరిత, మెహబూబ్, రమణ, కుమారి, పాల్గొన్నారు.

స్పైడ్ ఇండియా సువెన్ ఫార్మాస్యూటికల్స్ సేవలు అభినందనీయం

రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):

సువెన్ ఫార్మాస్యూటికల్స్ కంపెనీ వారు స్పైడ్ ఇండియా సంస్థ కలిసి విద్యారంగ అభివృద్ధికి చర్యలు చేపట్టడం అభినందనీయమని రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు.సూర్యాపేట ప్రాంతంలోని గురుకుల పాఠశాలలు, కళాశాలలో వసతుల కల్పనకు ముందుకు రావడం విద్యకు ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమని అన్నారు.సువెన్, స్పైడ్ ఇండియా చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని పేర్కొన్నారు.సోమవారం చివ్వెంల తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గురుకులాల పాఠశాల,జూనియర్ కళాశాలను సువెన్ ఫార్మాస్యూటికల్స్ ప్రతినిధుల బృందంతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సువెన్ కంపెనీ వారు తమ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ప్రజలకు సురక్షిత మంచినీరు అందిస్తున్నారని, ఇటీవల ఆరోగ్య శిబిరం కూడా నిర్వహించడం అభినందననీయమని చెప్పారు.ప్రజలకు అవసరమైన మెడిసిన్ ను కూడా ఇస్తున్నారని తెలిపారు. తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్, కళాశాల మరమ్మతులకు సంబంధించి టాయిలెట్స్, డ్యూయల్ బెంచీలు, టేబుళ్లు, డార్మెంట్స్ రూమ్స్, డ్రైనేజీ మొదలగు పనులను పరిశీలించడం జరిగిందన్నారు.త్వరలో చేయాల్సిన, అవసరమైన పనులన్నింటికీ ఎస్టిమేషన్ వేసి పనులను ప్రారంభించడం జరుగుతుందన్నారు. స్పైడ్ ఇండియా, సువెన్ ఫార్మస్యూటికల్స్ విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తున్నారని వెల్లడించారు.ఇమాంపేటలో గల బాలికల పాఠశాలకు ప్రహరీ గోడ, ఆటస్థలం అభివృద్ధి తదితర పనులు పూర్తయినందన ఈ నెల 26న ప్రారంభించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సువెన్ ఫార్మాస్యూటికల్స్ ప్లాంట్ హెడ్ రమేష్ బాబు, హెచ్ఆర్ అడ్మిన్, సీనియర్ మేనేజర్ వెంకటరమణ, ఫెసిలిటీ మేనేజర్ జీవన్ నాయక్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

తుక్కుగూడ హెచ్ఎం రాములపై దాడి చేసిన దుండగులను వెంటనే శిక్షించాలి

ఆళ్లపల్లి జనవరి 20(జనంసాక్షి)

తుక్కుగూడ హెచ్ఎం రాముల పై దాడి చేసిన దుండగులను వెంటనే శిక్షించాలని టీఫీటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగా రాంబాబు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంబాలపల్లి రాములు పై డిసెంబర్ 23 న కొందరు వ్యక్తులు పాఠశాలలోకి చొరబడి విచక్షణ రహితంగా మూకదాడికి పాల్పడ్డారాని, ఈ సంఘటనపై జనవరి 12న తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాదులో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ ఉపాధ్యాయ సంఘాలు పాల్గొని దాడులకు పాల్పడ్డ వారి పైన చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నిరసనగా , నల్ల బ్యాడ్జీలు ధరించి ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఆళ్ళ పల్లి మండలం టీచర్ లు హాజరైనారు.వివిధ సందర్భాల్లో పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులపై జరుగుతున్న దాడులను ముక్తకంఠంతో ఖండించారని అన్నారు.ఈ కార్యక్రమంలో
మండల విద్యా శాఖాధి కారి కొమరం శాంతా రావు,ఏ టి ఏ రాష్ట్ర నాయకులుముడి గ సమయ్య,తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్
, యు టి ఎఫ్ మండల నాయకులు, పి ఆర్ టి యు మండల నాయకులు, మరియు ఉపాధ్యాయులు వీరన్న, బాలాజీ, వెంకటేశ్వర్లు, వీరన్న,కోటేశ్వరి, మండల విద్యా వనరులసిబ్బంది సర్వేష్, గొ గ్గ ల, రామయ్య చైతన్య, పుట్ట వెంకటేశ్వర్లు మరియుతదితరులు పాల్గొన్నారు.

చిరుత పులి ఆనవాళ్ళను పరిశీలించిన అటవీ శాఖ అధికారులు

ఎడపల్లి, జనవరి 20 (జనంసాక్షి) :

ఎడపల్లి మండలం బాపునగర్, ఠానాకలాన్ శివారులో ఇటీవల కనిపించిన పులి పిల్ల అనే ఫిర్యాదు మేరకు సోమవారం అటవీశాఖ బీట్ అధికారులు స్థలాన్ని పరిశీలించారు. ఈ మేరకు పులి పిల్ల సంచరించిన ప్రాంతాలను బీట్ అధికారులు ప్రవీణ్ రెడ్డి తలారి నవీన్ పరిశీలించారు. అయితే గ్రామస్తులు చెప్పిన ఆనవాళ్ళ ప్రకారం గ్రామస్తులకు కనిపించింది పులి పిల్ల కాకపోయి ఉండవచ్చని అయినప్పటికీ గ్రామస్తులు, రైతులు అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు. రాత్రి వేళలో పంట పొలాలకు వెళ్లే రైతులు టార్చ్ లైటు ఉపయోగించాలని గుంపులు గుంపులుగా వెళ్లాలని
వారు అన్నారు. మరోసారి పులి పిల్ల ఆనవాళ్లు కనిపిస్తే తమకు సమాచారం అందించాలని అటవీ శాఖ అధికారులు వివరించారు. వారి వెంట బాపూనగర్ మాజీ సర్పంచ్ రవి నాయక్ ఉన్నారు.

చట్ట ప్రకారం ఫిర్యాదుదారుల సమస్యలు పరిష్కరించాలి

జిల్లా ఎస్పీ డి ఉదయ్ కుమార్ రెడ్డి

మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 20 (జనం సాక్షి):

ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు జిల్లా ఎస్పీ డి ఉదయ్ కుమార్ రెడ్డి పలు సూచనలు చేశారు.సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ మరియు సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్.పి. డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.

ప్రతి గ్రామంలో గ్రామసభ నిర్వహించాలి

కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ బ్యూరో, జనవరి 20 (జనంసాక్షి) :

ప్రభుత్వం చేపడుతున్న నాలుగు పథకాల అమలు కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో గ్రామ సభ నిర్వహించాలని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, వ్యవసాయ అధికారులతో క్యాంపు కార్యాలయం నుండి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం అన్ని గ్రామాల్లో గ్రామ సభ నిర్వహించాలని, గ్రామ సభల్లో ప్రజలకు తాగునీరు, టెంట్ వంటి వసతులు కల్పించాలని అన్నారు. ప్రజలందరూ హాజరయ్యేందుకు అనువైన చోట సభ ఏర్పాటు చేయాలని, ఏ గ్రామంలో, ఏ సమయంలో, ఎక్కడ గ్రామ సభ నిర్వహిస్తున్నామో ప్రజలకు తెలిసేలా గ్రామంలో టామ్ టామ్ చేయించాలని అన్నారు. గ్రామాలకు టీములవారీగా అధికారులను నియమించామని, వారంతా ప్రభుత్వం నిర్ణయించిన గ్రామసభ విధి విధానాలను పాటించాలని ఆదేశించారు. అధికారులు అంతా సమన్వయంతో పని చేయాలని, ప్రజలు ఏ పథకం కోసం అయినా తెల్ల కాగితంపై దరఖాస్తు ఇచ్చినా తీసుకోవాలని, దరఖాస్తులను రిజిస్టర్లో నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కాన్ఫరెన్స్ లో అడిషనల్ కలెక్టర్లు ప్రపుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ చాయత్ భాజ్ పేయి, డిఆర్డిఓ శ్రీధర్, జిల్లా పంచాయతీ అధికారి రవీందర్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్య లక్ష్మి పాల్గొన్నారు.

జామాయిల్ ట్రాక్టర్ బోల్తా... డ్రైవర్ మృతి

మంగపేట జనవరి 20(జనంసాక్షి)

జామాయిల్ కర్ర ట్రాక్టర్ బోల్తాపడి డ్రైవర్ ప్రశాంత్ (25) మృతిచెందిన ఘటన మండలంలోని మోట్లగూడెం గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సారపాక కు చెందిన జామాయిల్ కర్ర వ్యాపారి నరసింహసాగర్ గ్రామపంచాయతీ పరిధిలోని నరేంద్రరావుపేట కు చెందిన రైతు వద్ద జామాయిల్ కర్రను కొనుగోలు చేయడం జరిగిందని అనంతరం ఆ జామాయిల్ కర్రను భద్రాచలం పేపర్ కార్మాగారంకు ట్రాక్టర్ ద్వారా తరలిస్తున్న తరుణంలో మోట్లగూడెం గ్రామం సమీపాన ప్రమాదశాత్తు అదుపుతప్పి పంట పొలంలో ట్రాక్టర్ బోల్తాపడడంతో డ్రైవర్ ప్రశాంత్ అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ విషయాన్ని వెంటనే పోలీసులకు సమాచారం అందించగా సంఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు పంచనామా నిర్వహించి వెంటనే మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏటూరునాగారం సామాజిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై టీవిఆర్ సూరి తెలిపారు.

ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు

జాతీయ రహదారిపై గుంతలను స్వచ్ఛందంగా పూడ్చిన పోలీసులు

ప్రజల నుండి ఎస్సై తాజుద్దీన్ కు అభినందనలు వెల్లువ

ఏటూరునాగారం, జనవరి 20(జనంసాక్షి) :

ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ముందస్తు చర్యల్లో భాగంగా ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపిఎస్ ఆదేశాల మేరకు, సిఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు, స్థానిక ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది 163వ జాతీయ ప్రధాన రహదారిపై ఐటీడీఏ క్రాస్,చెక్ పోస్ట్ క్రాస్, పివో గెస్ట్ హౌస్ క్రాస్, మూల మలుపుల వద్ద ప్రమాదకరంగా ఏర్పడిన పెద్ద పెద్ద గుంతలను సోమవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పూడ్చి వేయడం జరిగింది. ఈ 163వ జాతీయ రహదారి గుండా నిత్యం భారీ వాహనాలు ఇసుక లారీలు, ప్రయాణిస్తుండడంతో నిత్యం ప్రధాన రహదారిపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడుతున్నాయి. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నేటికీ నాలుగు పర్యాయాలు ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలను స్వచ్ఛందంగా పూడ్చి వేయడం జరిగిందన్నారు. పోలీస్ శాఖ నిరంతరం ప్రజా రక్షణ ధ్యేయంగా, పనిచేయడం జరుగుతుందన్నారు. పోలీసుల సేవలను ప్రజలు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
21 జనవరి 2025

గంజాయికి బానిసై దొంగతనాలు

- నలుగురు నిందితుల అరెస్టు
- 2 కిలోల గంజాయి, 4బైకులు, ట్యాబ్ స్వాధీనం

నల్లగొండ, జనవరి 20 (జనంసాక్షి) : అక్రమంగా గంజాయి విక్రయిస్తూ, గంజాయికి బానిసలై బైక్ దొంగతనలు చేస్తూ వాటిపై రాత్రి వేళలో తాళం వేసిన ఇండ్లలల్లో దొంగతనాలకి పాల్పడుతున్న అంతర్ జిల్లా నిందితులను పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. ఘటనకు సంబంధించిన వివరాలను నల్లగొండ డిఎస్పి కే శివరాం రెడ్డి మీడియా సమావేశంలో వెల్లడించడం జరిగింది.మాదకద్రవ్యాల నిర్మూలన, జిల్లా యస్.పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ఆదేశాలతో నార్కట్పల్లిలోని నల్లగొండ రోడ్డులో మద్రాస్ ఫిల్టర్ కాఫీ దగ్గర నిందితులు ఎంజి యునివర్సిటీ, కిమ్స్ హాస్పిటల్ నార్కట్పల్లి పరిసర ప్రాంతాలలో గంజాయి విక్రయించడానికి ప్లాన్ చేస్తున్నారనే సమాచారంతో నార్కట్ పల్లి ఎస్ఐ డి.క్రాంతి కుమార్ తన సిబ్బంది వెళ్ళి అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తులు కొడావత్ విక్రమ్,వడ్డ నాగరాజు ,ధనావత్ సందీప్ నాయక్ మిర్యాలగూడ, జరుప్లా నవీన్ కుమార్లని పట్టుబడి చేసి వారిని విచారించగా అట్టి నిందితులు సులభంగా డబ్బులు సంపాదించడానికి గంజాయి వ్యాపారం చేయాలని నిర్ణయించుకొని ఒక పథకం ప్రకారం హైదరాబాద్లో దూల్ పేటలో 2 కేజీల గంజాయిని కొనుగోలు చేసి గంజాయిని తీసుకొని నార్కెట్పల్లికి దొంగిలించిన ద్విచక్ర వాహనాలపై గంజాయిని నార్కెట్ పల్లి గ్రామ శివారులో గల మద్రాస్ ఫిల్టర్ కాఫి దగ్గరలో నార్కెట్ పల్లి చుట్టు ప్రక్కల ఉన్న కాలేజి స్టూడెంట్స్ కు మరియు అవసరం ఉన్న వ్యక్తులకు గంజాయిని చిన్న చిన్న పాకెట్ల లో తయారు చేసి అమ్మాలని చేసినట్లు నేరం అంగికరించడంతో నిందితుల వద్ద నుండి 50 వేల విలువగల 2 కేజి ల గంజాయి, 4 ద్విచక్ర వాహనాలు, 1 లేనోవా టాబ్ ను స్వాధీనం చేసుకోవడం జరిగిందని నిందితులపై ఎన్డిపిసి యాక్ట్ 1985, అమెండ్మెంట్ యాక్ట్ 2001 ప్రకారం పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచడం జరుగుతుందని తెలిపారు.నిందితులు అందరూ నల్లగొండ జిల్లాకి చెందిన వారిని ప్రస్తుతం హైదరాబాదులో నివాసం ఉంటున్నట్లు తెలిపారు. వీరిపై గతంలో హయత్ నగర్,ఎల్బి నగర్,యాచారం,చౌటుప్పల్, సరూర్ నగర్, అచ్చంపేట, అబ్దుల్లాపూర్ మెట్, ఘట్కేసర్, ఆదిబట్ల, త్రిపురారం, నాచారం, కొండమల్లేపల్లి, దేవరకొండ, ఎస్ఆర్నగర్ పోలీసు స్టేషన్ లల్లో నమోదైన కేసులల్లో నిందితులుగా వుండి అరెస్టు అయ్యి జైల్కి వెళ్లొచ్చారని తెలిపారు. ఈ కేసును నల్గొండ డిఎస్పీ కె. శివరాం రెడ్డి పర్యవేక్షణలో నార్కెట్ పల్లి సిఐ కె. నాగరాజు ఆధ్వర్యంలో చేదించిన నార్కెట్ పల్లి ఎస్ఐ డి .క్రాంతి కుమార్ సిబ్బంది ఏఎస్ఐ ఆంజనేయులు, కానిస్టేబుల్ లు రాము, సత్యనారాయన, అఖిల్, గిరిబాబు, తిరుమల్, శివశంకర్, మహేశ్, హరిప్రసాద్, లని జిల్లా ఎస్పీ అభినందించారు.

చదువుకో అని మందలిస్తే ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని

తూప్రాన్, జనవరి 20 (జనంసాక్షి) : ఎంత చదివిన గుర్తు ఉండటం లేదు చదువు కోవడం నావల్ల కాదు అని పలుమార్లు ఈ విద్యార్థిని తల్లి తండ్రులకి చెప్పిన చదువుకోవాలని మందలించడంతో విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది కుటుంబీకులు.పోలీసుల కథనం ప్రకారం తూప్రాన్ పట్టనానికి చెందిన గుర్రప్పగారి సుధాకర్ కి ఇద్దరు అమ్మాయిలు చిన్న కూతురు కుమారి సహస్ర(15) తూప్రాన్ ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో 10 వ తరగతి చదువుతుంది.చదువులో వెనకబడి ఉండగా పరీక్షలు దగ్గరికి వస్తున్నాయి మంచిగా చదువుకోవాలి తల్లి తండ్రులు చెప్పేవారు.ఎంత చదివిన గుర్తు ఉండటం లేదు నేను చదవలెను అంటూ ఊరికే అనేది.10 వ తరగతి పాస్ కాలేనని మనస్థాపానికి గురైన బాలిక సోమవారం ఉదయం 12 గంటల సమయంలో తండ్రి కూలీ పనికి వెళ్లగా పెద్ద కూతురు కాలేజీకి వెళ్ళింది అమ్మ బీడీలు అయిపోయాయని బీడీ మెటీరియల్ తీసుకురావడానికి కంపెనీకి వెళ్లగా ఇంట్లో చున్నీతో ఉరి వేసుకుని ఆత్మహత్యకి పాల్పడింది బీడీ కంపెనీ నుండి తల్లి తిరిగి వచ్చి చూసే సరికి తలుపులు వేసి బెడ్ రూమ్ లో ఊరి వేసుకున్న విషయం చూసి పక్కింటి వారి సహాయంతో ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు.తండ్రి సుధాకర్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

దేవాలయ ట్రస్ట్ నుంచి నలుగురు సభ్యుల తొలగింపు

సూర్యాపేట ప్రతినిధి, జనవరి 20 (జనంసాక్షి) : జిల్లా కేంద్రంలోని శబరి నగర్ శ్రీస్వామి అయ్యప్ప దేవాలయ ట్రస్ట్ నుంచి నలుగురు సభ్యులను తొలగించినట్లు ఆ దేవాలయ ట్రస్ట్ చైర్మన్ బెలిదే శ్రీనివాసులు తెలిపారు.సోమవారం జిల్లా కేంద్రంలోని ఆ దేవాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నెల 19న శ్రీ స్వామి అయ్యప్ప భక్త మండలి ట్రస్ట్ వారు నిర్వహించిన సమావేశంలో ట్రస్ట్ నిబంధనలకు విరుద్ధంగా నలుగురు ఆలయ ట్రస్ట్ సభ్యులు వ్యవహరిస్తున్నట్లు మెజారిటీ సభ్యులు అభిప్రాయం వ్యక్తం చేసినట్లు తెలిపారు.మెజారిటీ సభ్యుల ఆమోదంతో ఆ నలుగురు సభ్యులను ట్రస్ట్ నుండి, ప్రాథమిక సభ్యత్వం నుండి తొలగించినట్లు తెలిపారు.ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని, పేద విద్యార్థులకు పుస్తకాల పంపిణీ, ఆరోగ్య శిబిరాలను నిర్వహించాలని కూడా తీర్మానించినట్లు తెలిపారు.ఈ సమావేశంలో ట్రస్ట్ కార్యదర్శి ఎల్గూరి రాంబాబు, కోశాధికారి బచ్చు శ్రీనివాస్, జెపిటి స్వామి, సంపత్ స్వామి, భాస్కరా చారి పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన

చింతపల్లి, జనవరి 20 (జనంసాక్షి) : చింతపల్లి మండలం గడియ గౌరారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టిఎస్యుటిఎఫ్ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు పాఠశాల లో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలియ చేశారు.రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తుక్కుగూడ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కంబాలపల్లి రాములు పై అమానుషంగా దాడి జరిపి న దుండగులను కఠినంగా శిక్షించాలని టి ఎస్ యు టి ఎఫ్ నల్గొండ జిల్లా కార్యదర్శి కాషిరెడ్డి కృష్ణారెడ్డి అన్నారు. భోజన విరామ సమయంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఘడియ గౌరారం ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో టీ ఎస్ యు టి ఎఫ్ చింతపల్లి మండల వైస్ ప్రెసిడెంట్ బి.వెంకటేశం, సీనియర్ నాయకులు బి.కృష్ణయ్య, పాఠశాల ఉపాధ్యాయులు ఎన్.వెంకటేశ్వర్లు, కె. వాణి కుమారి, పి. భాగ్యలక్ష్మీ, కె .శ్రీలత, కె.పద్మ, ఎస్.హేమ, పి.సువర్ణ,సుమలత, అన్నపూర్ణ,శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

లంబాడీలకు లడాయి కొత్తేమీ కాదు

- భూ కబ్జాదారుల భరతం పడతాం
- ఎస్టి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కళ్యాణ్ నాయక్

కల్వకుర్తి, జనవరి 20 (జనంసాక్షి) : కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఉరుకొండ మండలం గుండ్లగుంటపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల రెడ్యా తండా కు చెందిన గిరిజనుల భూములను కొంతమంది అక్రమ మార్గంగా రిజిస్ట్రేషన్ చేసుకోవటాన్ని ఖండిస్తూ ఈరోజు నిరసనగా గిరిజనుల భూములను గిరిజనులకే చెందేటట్లుగా చేయాలని కోరుతూ కల్వకుర్తి ఆర్డీవో శ్రీను నాయక్కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్టీ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు కళ్యాణ్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళ్యాణ్ నాయక్ మాట్లాడుతూ గిరిజనుల భూములను కొంతమంది అక్రమదారులు గత 80సంవత్సరాల నుంచి దున్నుకొని వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. రెడ్య నాయక్ తాండ గిరిజనుల భూములు రిజిస్ట్రేషన్ చేసుకోవటాన్ని ఖండిస్తూ స్లాట్ బుకింగ్ వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని, రెవిన్యూ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు రాఘవేంద్ర గౌడ్,జిల్లా నాయకులు బోడ నర్సింహ, పాలకుర్ల రవి గౌడ్ పట్టణ అధ్యక్షులు బాబీ దెవ్,ధన్నోజు నరేష్ చారి, లక్ష్మీ నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

గోర్‌బోలిని రాజ్యాంగం 8 షెడ్యూల్లో చేర్చాలి

- ఎల్ హెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి ధీరావత్ రాజేష్ నాయక్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జనవరి 20 (జనంసాక్షి) : గోర్‌బోలిని రాజ్యాంగం 8 షెడ్యూల్ లో చేర్చాలని, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి ధీరావత్ రాజేష్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో 16 కోట్ల మంది మాట్లాడే గోర్ బోలిని రాజ్యాంగం 8 షెడ్యూల్లో చేర్చాలని, గిరిజన నిరుపేద కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకాలను అందించాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 15న జరిగే సేవాలాల్ జయంతి పండుగను రాష్ట్ర ప్రభుత్వం అధికారిక సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో గిరిజనులు సత్తా చాటి ఏకతాటిపై వచ్చి ప్రభుత్వాన్ని బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ధరావత్ రాజు నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాములు నాయక్, పట్టణ అధ్యక్షుడు మోహన్ నాయక్, ఉద్యోగాల సంఘ జిల్లా నాయకులు నరసింహ నాయక్, జిల్లా నాయకులు, దేవేందర్ నాయక్ గుగులోత్ హచ్చు నాయక్ ,నాగేశ్వర్ నాయక్ పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఎంపిక కోసం నేటి నుంచి గ్రామసభలు

పెనుబల్లి, జనవరి 20 (జనంసాక్షి) : గ్రామాల్లో పక్కా ఇళ్ల నిర్మాణం జాడ లేక పదేళ్లు దాటింది, అగ్గిపెట్టల్లాంటి పూరిళ్లలో, రేకుల షెడ్లలో జీవనం సాగించలేని నిరుపేదల కష్టాలు వర్ణనాతీతం, స్వరాష్ట్రంలో పదేళ్లు దాటినా పక్కా ఇంటి కల నెరవేర లేదు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల స్వప్నం కంచికి చేరింది,ఇప్పుడు ఒక్కో గ్రామంలో పక్కా ఇంటి కోసం వందలాదిమంది ఎదురుచూస్తున్నారు. నియోజకవర్గానికి కేటాయించిన 3500 ఇళ్లలో ఒక్కో మండలానికి 700 ఇళ్లు వస్తాయి, చిన్న పంచాయతీలకు 10 నుంచి 15 బీ పెద్ద పంచాయతీలకు 20 నుంచి 30 ఇళ్లు వచ్చే అవకాశం ఉంది, ఇళ్ల కాలనీల లబ్ధిదారుల ఎంపిక గ్రామ సభల్లో పారదర్శకంగా జరుగుతుందని ఒకపక్క ప్రభుత్వం చెబుతున్నా లబ్ధిదారుల్లో ఆందోళన నెలకొనే ఉంది. నాయకుల ప్రాపకం కోసం పేదలు వారి ఇళ్ల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు, గుట్టు చప్పుడు కాకుండా ఇందిరమ్మ ఇళ్ల కమిటీలను ఏర్పాటు చేసిన ప్రభుత్వ పెద్దలు లబ్ధిదారులు ఎంపికను కూడా అదే విధంగా చేస్తారేమోనన్న అనుమానాలు ప్రజల్లో ఉన్నాయి. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో వ్యవసాయ కూలీలకు ఇచ్చే 12 వేల రూపాయల లబ్ధిదారుల ఎంపిక, అదేవిధంగా రేషన్ కార్డుల కోసం అర్హుల ఎంపిక నేటి నుంచి జరిగే గ్రామసభల్లో జరుగుతుందని అధికారులు, ప్రజాప్రతినిధులు ,మంత్రులు వెల్లడి చేస్తున్నారు, ఉపాధిహామీ పనితో సంబంధం లేకుండా పట్టాదారు పాసు పుస్తకాలు లేని వ్యవసాయ కూలీలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద సంవత్సరానికి 12 వేల రూపాయల పథకాన్ని వర్తింపచేయాలని సన్న, చిన్న కారు రైతులు, వ్యవసాయ కూలీలు కోరుతున్నారు, చేతివృత్తులు, చిరు వ్యాపారాలు, ఆటో డ్రైవింగ్ వంటి పనులు చేసే చాలామంది ఉపాధి హామీ పనులకు వెళ్లని వారు ఉన్నారు.

కలెక్టరేట్‌లో ప్రత్యేక బ్యాంకింగ్ సేవలు అభినందనీయం

- ఇంటెన్సివ్ ఎస్బీఐ బ్రాంచ్‌ను ప్రారంభించిన కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట ప్రతినిధి, జనవరి 20 (జనంసాక్షి) : ఉద్యోగులు, ప్రజల కొరకు కలెక్టరేట్ లో ప్రత్యేకంగా బ్యాంకింగ్ సేవలు ప్రారంభించటం అభినందనీయమని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.సోమవారం కలెక్టరేట్ లో ఎస్బీఐ ఇంటెన్సివ్ బ్రాంచ్ ను జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబుతో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ప్రారంభించి మాట్లాడారు.ఈ బ్యాంక్ ద్వారా ప్రతి రోజు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు క్యాష్ లావాదేవీలు, సాయంత్రం 6 గంటల వరకు క్యాష్ లెస్ లావాదేవీలు జరుగుతాయని తెలిపారు.ఈ అవకాశాన్ని ఉద్యోగులు, ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు. బ్యాంక్ సిబ్బంది సమయ పాలన పాటిస్తూ మెరుగైన సేవలు అందించాలని సూచించారు.ట్రెజరరీ ద్వారా జరిగే ప్రభుత్వ లావాదేవీలు ఈ బ్యాంక్ ద్వారా జరుపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ ఉపేంద్ర భాస్కర్, ఎల్డిఎం బాపూజీ, బ్యాంక్ మేనేజర్ అఖిల, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రీవెన్స్‌డేతో బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు

- జిల్లా పోలీసు కార్యాలయంలో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ

నల్లగొండ బ్యూరో, జనవరి 20 (జనంసాక్షి) : ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 34 మంది అర్జీదారులతో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ నేరుగా మాట్లాడివారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని ఎస్పీ అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

జీహెచ్ఎంసీ పార్కు స్థలం అన్యాక్రాంతంపై మేయర్ ఆగ్రహం

- అధికారుల తీరుపై గుస్సా

ఖైరతాబాద్, జనవరి 20 (జనంసాక్షి) : జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్ 36లో జిహెచ్ఎంసి కి చెందిన పార్కు స్థలం అన్యాక్రాంతంపై మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మేయర్ అన్యాక్రాంతం అయిన పార్కు స్థలాన్ని సర్కిల్ 18 డిసి ప్రశాంతి, ఇతర విభాగాల అధికారులతో కలిసి పరిశీలించారు. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ వెనుక భాగంలో గల పార్కు స్థలంలో బయట ఉన్న జిహెచ్ఎంసి బోర్డు ను ఓ ప్రైవేట్ వ్యక్తి తొలగించి అట్టి బోర్డును ఎవరికీ కనిపించకుండా పెట్టి జిహెచ్ఎంసి పార్కు స్థలంలో పైప్ లైన్ వేసి కూరగాయలు పండించు కుంటున్నట్లు పరిశీలినలో మేయర్ దృష్టికి వచ్చిం ది. పార్కు పక్క ఫ్లాట్ వ్యక్తి తన సరిహద్దులో పెద్ద ప్రహరీగోడ నిర్మించుకోవడంతో నిచ్చెన వేసుకొని పార్కులోకి దిగి ఖాళీ స్థలంలో కూరగాయలు పండించుకుంటున్నట్లు తెలిసింది. ప్రైవేటు వ్యక్తి పార్కు స్థలాన్ని ఆక్రమించుకొని కూరగాయలు పండించుకుంటున్న నేపథ్యంలో వెంటనే టౌన్ ప్లానింగ్ అధికారులు సర్వే చేసి పార్కు స్థలంలో ఉన్న కాంపౌండ్ వాల్, పార్కులోని కూరగాయల మొక్కలను తొలగించేందుకు చర్యలు చేపట్టాలని, జీహెచ్ఎంసీ బోర్డును యథావిధిగా ఏర్పాటు చేయాలని మేయర్ అధికారులను ఆదేశించారు. అన్యాక్రాంతమైన సుమారు 15 వందల గజాల గల భూమిని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కాపా డారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... జిహెచ్ఎంసి పార్కు స్థలాన్ని గాని, ఖాళీ స్థలాలను కబ్జా,ఆక్రమించినా ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. క్రిమినల్ కేసులు పెట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మేయర్‌తో పాటు ఈఈ విజయ్ కుమార్, సహా య వైద్య ఆరోగ్య అధికారి భార్గవ్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

స్టాఫ్ట్‌వేర్ సాఫ్ట్‌గా డ్రగ్స్ దందా..

- ఎక్సైజ్ పోలీసులకు పట్టుబడిన నిందితుడు
- వాహనంలో తరలిస్తుండగా పట్టివేత
- 120 మిల్లీ గ్రాముల ఎండిఎంఎ కిస్టల్స్ స్వాధీనం
- పట్టుబడిన డ్రగ్ విలువ రూ. 21 లక్షలు

సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 20 (జనంసాక్షి) : సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ లక్షల రూపాయల వేతనం పొందుతున్నప్పటికీ డ్రగ్స్ కు అలవాటు పడి మరిన్ని డబ్బులు సంపాదించాలనే దురాశతో తోటి సాఫ్ట్ వేర్ ఉద్యోగులకు డ్రగ్స్ సరఫరా చేస్తూ పట్టుపడ్డాడు ఓ సాఫ్టువేర్ ఇంజనీర్. వివరాల్లోకెళితే జమ్ముకాశ్మీర్‌కు చెందిన హర్జత్ సింగ్ (35) అనేవ్యక్తి హైదరాబాద్‌లో సాఫ్ట్వేర్ ఇంజనీరుగా పనిచేస్తున్నారు. తొలుతగా డ్రగ్స్‌కు అలవాటు పడ్డాడు. సాఫ్ట్వేర్ ఉద్యోగంలో వస్తున్న జీతామంతా డ్రగ్స్‌కే ఖర్చువుతుండడంతో తానే డ్రగ్స్ వ్యాపారీగా మారి తోటి సాఫ్ట్వేర్ ఉద్యోగులకు, ఇతరులకు డ్రగ్స్‌ను సరపరా చేసే స్థాయికి ఎదిగాడు. తోటి సాఫ్ట్వేర్ ఉద్యోగులకు డ్రగ్స్‌ను సరపరా చేయడానికి పూణే నుంచి హైదరాబాద్‌కు వాహనంలో ఎండిఎంఎ కిస్టల్స్ డ్రగ్స్‌ను తీసుకవస్తున్న సాఫ్ట్వేర్ ఇంజనీర్ సోమవారం సంగారెడ్డి, డిటిఎఫ్, ఎక్సైజ్ పోలీసులకు పట్టుబడినాడు. డ్రగ్స్ కోసం మహారాష్ట్ర పూణే ప్రాంతానికి టాటా కారులో వెళ్లి అక్కడి నుంచి 120 మీల్లీ గ్రాముల ఎండిఎంఎ క్రిస్టల్స్ డ్రగ్స్‌ను తీసుకొని దరాబాద్‌కు వస్తున్న క్రమంలో సంగారెడ్డి డీటీఎఫ్, ఎక్సైజ్ పోలీసులు కలిసి సంగారెడ్డి మల్కాపూర్ ఫ్లైఓవర్ తనిఖీలు నిర్వహిస్తుండగా వాహనాన్ని తనిఖీ చేసి పట్టుకున్నారు. వాహనంలో 120 మిల్లీ గ్రాముల ఎండిఎంఎ క్రిస్టల్ డ్రగ్స్ లభించాయి. డ్రగ్స్, వాహనం విలువ రూ. 21.06 లక్షలు ఉంటుందని అసిస్టేంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ కె.శ్రీనివాసరావు తెలిపారు. డ్రగ్స్ పట్టుకున్న టీమ్‌లో సీఐ సిహెచ్. చంద్రశేఖర్, ఎస్సైలు బి.యాదయ్య, జి.హన్మంత్, పి.శ్రీనివాసరెడ్డి, కానిస్టేబుల్ ప్రభాకర్‌రెడ్డి ఉన్నారు. డ్రగ్స్‌ను పట్టుకున్న డీటీఎఫ్, ఎక్సైజ్ పోలీసులను ఎక్సైజ్ ఎన్ ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డి, మెదక్ డిప్యూటి కమిషనర్ హరికిషన్, అసిస్టేంట్ కమిషనర్ జి .శ్రీనివాసరెడ్డిలు అభినందించారు.

లో బ్యాటరీ ఫోన్‌తో క్యాబ్ బుక్ చేస్తే ఎక్కువ ఛార్జీలా?

లో బ్యాటరీ ఉన్న ఫోన్‌తో క్యాబ్ బుకు చేసేందుకు ప్రయత్నిస్తే అదనపు ఛార్జీలు పడుతున్నాయా? ఫోన్ మోడల్, బ్యాటరీ పర్సంటేజ్ బట్టి క్యాబ్ సేవల యాప్స్ ఛార్జీలు చూపిస్తున్నాయా? అసలు ఏంటి? సోషల్ మీడియాలో కొత్త డిబెట్‌కి దారితీసిన ఈ విషయం గురించి తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.

దేశంలో చాలా సంస్థలు ఆన్‌లైన్ ద్వారా క్యాబ్ సేవలు అందిస్తున్నాయి. ఇప్పుడు బైక్ ట్యాక్సీలు సైతం అందుబాటులోకి వచ్చాయి. వీటితో పాటు ఇప్పుడు ఫుడ్, గ్రాసరీలు సైతం ఇంటికే తీసుకొచ్చే యాప్స్ వచ్చాయి. అయితే, ఈ ప్లాట్‌ఫామ్స్ అనుసరించే ప్రైసింగ్ విధానంపై సోషల్ మీడియాలో ఫిర్యాదులు వెల్లువెత్తున్నాయి. ఫోన్ ధరను బట్టి ఛార్జీలు వసూలు చేస్తున్నారంటూ ఇటీవలే పెద్ద రచ్చ అయింది. ఆండ్రాయిడ్ ఫోన్లు అయితే ఒకలా, యాపిల్ ఫోన్లు అయితే ఒకలా ఛార్జీలు చూపిస్తున్నాయంటూ చాలా మంది సోషల్ మీడియాలో ఫోటోలతో పోస్టులు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా మరో కొత్త విషయం తెరపైకి వచ్చింది. ఫోన్ బ్యాటరీ పర్సంటేజీ ఆధారంగానూ క్యాబ్ సంస్థలు ఛార్జీలు వసూలు చేస్తున్నాయటా. ఫోన్లో ఛార్జింగ్ తక్కువగా ఉన్నప్పుడు బుక్ చేసేందుకు ప్రయత్నిస్తే ఎక్కువ ఛార్జీలు చూపిస్తున్నాయని ఓ వ్యక్తి సోషల్ మీడియా చేసిన పోస్ట్ వైరల్ అవుతుంది. దీనిపై కొత్త డిబెట్ మొదలైంది.



ఇంజినీరింగ్ హబ్ అనే టెక్ ప్లేస్‌మెంట్ సంస్థను నడిపిస్తోన్న డిల్లీ వ్యక్తి రిషభ్ సింగ్ సోషల్ మీడియా ఎక్స్‌లో ఈ విషయంపై పోస్ట్ చేశారు. క్యాబ్ సర్వీసులు అందించే ఉబర్ ఫోన్ మోడల్ బట్టే కాకుండా అందులో ఉన్న బ్యాటరీ పర్సంటేజీని బట్టి సైతం ఛార్జీలు వసూలు చేస్తోందని పేర్కొన్నారు. రెండు ఆండ్రాయిడ్, రెండు ఐఓఎస్ ఫోన్లను వినియోగించి పరిశీలించినప్పుడు అసలు విషయం బయటపడిందని పేర్కొన్నారు. ఆ నాలుగు ఫోన్లలో ఒకే అకౌంట్‌తో లాగిన్ అయి, ఒకే ప్రదేశానికి బుక్ చేసినప్పుడు ధరల్లో చాలా తేడా ఉన్నట్లు చెప్పుకొచ్చారు.

ఆండ్రాయిడ్, ఐఓఎస్ ఫోన్లను బట్టి డిస్కౌంట్లలోనూ తేడా ఉందని 13 శాతం, 50 శాతం ఉందని సింగ్ తెలిపారు. తక్కువ బ్యాటరీ పర్సంటేజీ ఉన్న ఫోన్లో ఎక్కువ రేటు చూపించిందని తెలిపారు. సాధారణంగా బ్యాటరీ తక్కువ ఉన్న సమయంలో యూజర్ ఎమర్జెన్సీని సొమ్ము చేసుకుంటోందని ఆరోపించారు. ఉబర్ ప్రైసింగ్ విధానంలో పారదర్శకత అవసరమని నొక్కి చెప్పారు. ఇతర క్యాబ్ సంస్థలు సైతం సరైన ప్రైసింగ్ విధానం అమలు చేసి యూజర్ల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని కోరారు.

ప్రస్తుతం ఆ పోస్ట్ వైరల్ అవుతోంది. క్యాబ్ సంస్థలు ఇలాంటి ప్రైసింగ్ విధానాన్ని అమలు చేయడం సరైన పద్ధతి కాదని కొందరు నెటిజన్లు కామెంట్లు చేశారు. ఈ విషయంలో తనకూ అనుమానం ఉండేదని, ఈ పోస్టు ద్వారా అది రుజువైందంటూ ఓ వ్యక్తి రాసుకొచ్చారు. తక్కువ ధర ఉండే ఆండ్రాయిడ్ ఫోన్ వాడడం మంచిదని మరోకరు పేర్కొన్నారు. క్యాబ్ సంస్థలతో పాటుగా క్విక్ కామర్స్ ప్లాట్ ఫామ్స్ ఇలాంటి పద్ధతులే అవలంభిస్తున్నాయని రాసుకొచ్చారు.

ఈ బ్యాంకులో కొత్త వడ్డీ రేట్లు..

అత్యధికంగా వారికి 8.60 శాతం..
18 నెలల్లో రూ. 5 లక్షలపై ఎంతొస్తుంది?

మీరు బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేస్తున్నారా.. మరి ఏ బ్యాంకుల్ని ఎంచుకుంటున్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకులతో పోలిస్తే.. ప్రైవేట్ బ్యాంకుల్లో.. దీనితో పోలిస్తే స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుల్లోనే డిపాజిట్లపై అధిక వడ్డీ రేట్లు ఉంటాయి. ఇప్పుడు ప్రముఖ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఒకటి ఎఫ్‌డీ వడ్డీ రేట్లను సవరించింది. అత్యధికంగా ఏ టెన్యూర్‌పై వస్తుంది. పెట్టుబడుల కోసం ఎన్ని ఆప్షన్లు ఉన్నప్పటికీ.. సీనియర్ సిటిజెన్ల విషయానికి వస్తే రిస్క్ ఎక్కువ తీసుకోరు. వీరు రిస్క్ లేకుండా గ్యారెంటీ రిటర్న్స్ అందించే పథకాల్లో ఇన్వెస్ట్ చేసేందుకు మొగ్గుచూపుతారు. ఇందులో కేంద్ర ప్రభుత్వ పథకాలు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు వంటివి ఉంటాయి. కేంద్ర ప్రభుత్వ పథకాల్లో మంచి రిటర్న్స్ ఇచ్చే స్కీమ్స్‌లో టెన్యూర్ చాలా వరకు ఎక్కువ సంవత్సరాలు ఉంటుంది. అందుకే బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లు వీరికి ప్రత్యామ్నాయంగా కనిపిస్తుంటాయి. అందుబాటులో బ్యాంకులు ఎక్కువగా ఉండటం కూడా వారిని ఆకర్షించేందుకు మరో కారణంగా చెప్పొచ్చు. అన్ని బ్యాంకుల్లోనూ డిపాజిట్లపై వడ్డీ రేట్లు ఒకేలా ఉండవు. బ్యాంకుల్ని బట్టి ఇవి మారుతుంటాయి. ఉదాహరణకు ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో వడ్డీ రేట్లు కాస్త తక్కువగానే ఉంటాయని చెప్పొచ్చు. అయితే సేఫ్టీ ఎక్కువగా ఉంటుంది. ప్రైవేట్ బ్యాంకుల్లో కాస్త వడ్డీ రేట్లు ఊరిస్తుంటాయి. ఇక వీటికంటే స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుల్లో ఇంకా ఎక్కువ వడ్డీ రేట్లు ఉంటాయి. వీటిల్లోనే ప్రస్తుతం వడ్డీ రేట్లు అధికంగా ఉంటాయి. ఇక్కడ పూర్తి సేఫ్టీ ఉండకపోవచ్చు. ఇక్కడ మూలధన నిల్వ ఎక్కువగా ఉండకపోవడం వల్ల సమస్యలు రావచ్చు. అందుకే ఆర్బీఐ క్రెడిట్ గ్యారెంటీ స్కీమ్ కింద గరిష్టంగా రూ. 5 లక్షల వరకు డిపాజిట్లపై మాత్రమే గ్యారెంటీ ఉంటుంది.

ఇప్పుడు స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుల్లోని ఒక ప్రముఖ బ్యాంక్ అయిన ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు తాజాగా డిపాజిట్ వడ్డీ రేట్లు సవరించింది. రూ. 3 కోట్లకు లోబడిన బ్యాంక్ డిపాజిట్లపై కొత్త వడ్డీ రేట్లు ప్రకటించింది. ఈ నిర్ణయం 2025, జనవరి 20 నుంచి వర్తిస్తుందని స్పష్టం చేసింది. వడ్డీ రేట్లు సవరించిన తర్వాత సాధారణ ప్రజలకు అత్యధికంగా 8.10 శాతం, సీనియర్ సిటిజెన్లకు 8.60 శాతం వడ్డీ వస్తుంది. సాధారణ ప్రజలకు వారం రోజుల నుంచి పది సంవత్సరాల వ్యవధి డిపాజిట్లపై కనీసం 3.75 శాతం నుంచి గరిష్టంగా 8.10 శాతం వడ్డీ రేట్లు ఉండగా.. సీనియర్ సిటిజెన్లకు చూస్తే 4.25 శాతం నుంచి 8.60 శాతం వరకు వడ్డీ రేట్లు ఉన్నాయి. సాధారణ ప్రజల కంటే సీనియర్ సిటిజెన్లకు కనీసం 50 బేసిస్ పాయింట్ల వరకు ఉంటుంది. అత్యధికంగా 18 నెలల టెన్యూర్‌పై సాధారణ ప్రజలకు 8.10 శాతం వడ్డీ ఉండగా.. సీనియర్ సిటిజెన్లకు ఇదే టెన్యూర్ మీద 8.60 శాతం వడ్డీ రేట్లు ఉన్నాయి. ఇప్పుడు ఇదే కాలవ్యవధిపై రూ. 5 లక్షలు జమ చేసినట్లయితే మెచ్యూరిటీకి ఈ వడ్డీ రేట్ల ప్రకారం ఎంత వస్తుందో చూద్దాం. సాధారణ ప్రజలకు 8.10 శాతం వడ్డీ రేటు చొప్పున.. రూ. 5 లక్షలు జమ చేస్తే.. 18 నెలలకు రూ. 58,480 వడ్డీ వస్తుంది. ఇదే సీనియర్ సిటిజెన్లకు 8.60 శాతం లెక్కన 18 నెలల్లో.. రూ. 62,084 వడ్డీ వస్తుంది.

అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

మాడ్గులపల్లి జనవరి 20 (జనంసాక్షి):

స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలి

మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లి పార్టీబలోపేతానికి కృషి చేయాలని మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి అన్నారు. మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్, సీనియర్ కాంగ్రేస్ నాయకులు గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఇటీవల అమెరికా పర్యటనకు వెళ్లి తిరిగి స్వదేశానికి వచ్చిన అనంతరం సోమవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మాజీమంత్రివర్యులుకుందూరు జానారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా మాజీ మంత్రి జానారెడ్డి తో గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఇరువురు పలు విషయాలపై చర్చించారు.అనంతరం జానారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాడ్గులపల్లి తాజామాజీ జెడ్పిటిసి పుల్లెంల సైదులు, యువజన కాంగ్రెస్ నాయకులు గడ్డం పురుషోత్తంరెడ్డి, తోపుచర్ల గ్రామపంచాయతీ తాజామాజీ సర్పంచ్ మంగ యాదగిరి, కాంగ్రేస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎరుకల వెంకన్న,నాయకులు ఆరూరి నరేష్, నన్నేబోయిన లింగయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మహమ్మద్ ప్రవక్తను అవమానించాడని పాప్ సింగర్‌కు మరణ శిక్ష..

మహమ్మద్ ప్రవక్తను అవమానించాడని పాప్ సింగర్ ఆమిర్ హుస్సేన్ మగ్‌సౌద్లూకు ఇరాన్ కోర్టు మరణ శిక్ష విధించింది. గతంలో ఇదే కేసులో ఐదేళ్ల పాటు జైలు శిక్ష అనుభవించిన ఇతడిపై.. దేశ ద్రోహానికి పాల్పడినట్లు కూడా ఆరోపణలు వచ్చాయి. అయితే తాజాగా కేసును రీఓపెన్ చేయగా.. మహమ్మద్ ప్రవక్తను అవమానించిన ఘటనలో ఇతడికి మరణ శిక్ష విధించినట్లు న్యాయస్థానం వెల్లడించింది. అలాగే ఈ తీర్పును అప్పీల్ చేసుకునే అవకాశాన్ని కూడా కల్పించింది. ఆ పూర్తి వివరాలు మీకోసం.

మహమ్మద్ ప్రవక్తను అవమానించిన కేసులో పాప్ సింగర్ ఆమిర్ హుస్సేన్ మగ్‌సౌద్లూకు ఇరాన్ కోర్టు మరణ శిక్ష విధించింది. గతంలో ఇదే కేసులో 5 సంవత్సరాల పాటు జైలు శిక్ష అనుభవించిన ఇతడి కేసును తాజాగా రీఓపెన్ చేశారు. ఈక్రమంలోనే అతడికి మరణ శిక్ష విధించారు. అయితే ఈ కేసు మాత్రమే కాకుండా ఇతడిపై దేశ ద్రోహానికి సంబంధించిన ఆరోపణలు కూడా ఉన్నాయి. అలాగే ఈ తీర్పును అప్పీల్ చేసుకునే అవకాశాన్ని కూడా న్యాయస్థానం అతడికి కల్పించింది. ఆ పూర్తి వివరాలపై ఓ లుక్కేద్దాం.

ఇరాన్‌కు చెందిన 37 ఏళ్ల ఆమిర్ హుస్సేన్ మగ్‌సౌద్లూకు.. పాప్ సింగర్‌గా ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నాడు. ముఖ్యంగా శరీరం అంతటా టాటూలు వేయించుకున్న ఇతడిని టట్లూగా కూడా పిలుస్తుంటారు చాలా మంది. 2016లో ఆమిర్ హుస్సేన్ అనేక సార్లు అరెస్ట్ అయ్యాడు. ఈక్రమంలోనే రెండేళ్ల పాటు జైలు శిక్ష అనుభవించాడు. జైలు నుంచి విడుదల అయ్యాక అంటే 2018లో ఇతడు టర్కీకి వెళ్లాడు. అక్కడే అనేక ఆల్బమ్స్ రూపొందించాలని ప్రయత్నిం చాడు. అలాగే పెద్ద పెద్ద కచేరీలలో కూడా ప్రదర్శన ఇచ్చాడు. ఇప్పటి వరకు ఆమిర్ హుస్సేన్ 21 ఆల్బమ్‌లను విడుదల చేయగా.. 2021లో చివరి ఆల్బమ్ విడుదల అయింది. అయితే అదే ఏడాది 16 ఏళ్ల వయసులో ఉన్న అమ్మాయిలను పెళ్లి చేసుకోవడానికి అనుమతించాలని కామెంట్లు చేస్తూ పెద్ద ఎత్తున కలకలం సృష్టించాడు ఆమిర్ హుస్సేన్. ఆ తర్వాత రెండేళ్లకు అంటే 2023లో పాస్‌పోర్ట్ గడువు ముగియడంతో.. ఇస్తాంబుల్ వెళ్లాలనుకున్న అతడిని అడ్డుకుని ఇరాన్‌కు అప్పగించారు టర్కీ పోలీసులు. అప్పటి నుంచి అతను ఇరాన్ కస్టడీలోనే ఉంటున్నాడు. ముఖ్యంగా వ్యభిచారాన్ని ప్రోత్సహించిన కేసులో ఈ పాప్ సింగర్‌కు పదేళ్ల జైలు శిక్ష పడింది. అలాగే మరో కేసులో ఇస్లామ్‌కు వ్యతిరేకంగా ప్రచారం చేసినందుకు కూడా శిక్ష వేశారు.

2016లో ఆమిర్ హుస్సేన్ అనేక సార్లు అరెస్ట్ అయ్యాడు. ఈక్రమంలోనే రెండేళ్ల పాటు జైలు శిక్ష అనుభవించాడు. జైలు నుంచి విడుదల అయ్యాక అంటే 2018లో ఇతడు టర్కీకి వెళ్లాడు. అక్కడే అనేక ఆల్బమ్స్ రూపొందించాలని ప్రయత్నిం చాడు. అలాగే పెద్ద పెద్ద కచేరీలలో కూడా ప్రదర్శన ఇచ్చాడు. ఇప్పటి వరకు ఆమిర్ హుస్సేన్ 21 ఆల్బమ్‌లను విడుదల చేయగా.. 2021లో చివరి ఆల్బమ్ విడుదల అయింది. అయితే అదే ఏడాది 16 ఏళ్ల వయసులో ఉన్న అమ్మాయిలను పెళ్లి చేసుకోవడానికి అనుమతించాలని కామెంట్లు చేస్తూ పెద్ద ఎత్తున కలకలం సృష్టించాడు ఆమిర్ హుస్సేన్.

తాజాగా మహమ్మద్ ప్రవక్తను అవమానించిన కేసులో ఇరాన్ కోర్టు.. ఇతడికి మరణ శిక్ష విధించింది. అయితే 2023లో ఇరాన్‌లో 900 మందికి పైగా మరణ శిక్షలు అమలు అయ్యాయి. గత తొమ్మిది సంవత్సరాలలో ఆ ఏడాదే ఎక్కువ మంది ఉరి తీయబడ్డారు. అలాగే 2023లో అమలు చేసిన ఉరి శిక్షల సంఖ్యతో పోలిస్తే ఈ రెండేళ్లలో ఆ సంఖ్య 6 శాతానికి పైగా పెరిగింది. ఇదంతా చూస్తుంటే పాప్ సింగర్ ఆమిర్ హుస్సేన్‌కు కూడా త్వరలోనే మరణ శిక్ష అమలు అయ్యే అవకాశం కనిపిస్తోంది. చూడాలి మరి ఏం జరగనుంది అనేది.

జనాలపైకి కారెక్కించి 35 మంది చావుకు కారణమైన వృద్ధుడికి ఉరిశిక్ష అమలు!

గతేడాది నవంబర్ 11వ తేదీన చైనాలోని జుహాయ్ నగరంలో ఓ క్రీడల కేంద్రంపైకి కారు దూసుకెళ్లగా మొత్తం 35 మంది ప్రాణాలు కోల్పోగా.. మరో 43 మంది తీవ్రంగా గాయ పడిన విషయం అందరికీ తెలిసిందే. అయితే ఈ దారుణానికి కారణం అయిన కారు డ్రైవర్.. 62 ఏళ్ల ఫ్యాన్ వికియుని అరెస్ట్ చేసిన పోలీసులు కోర్టులో హాజరు పరచగా.. న్యాయస్థానం అతడికి ఉరిశిక్ష వేసింది. ఈక్రమంలోనే ఈరోజు శిక్షను అమలు చేసింది. నిందితుడిని ఉరి తీసింది.

35 మందికి మృతికి కారణమైన 62 ఏళ్ల వ్యక్తికి చైనా ఈరోజు ఉరిశిక్ష అమలు చేసింది. దక్షిణ చైనాలోని జుహాయ్ నగరంలో గతేడాది నవంబర్ 11వ తేదీ సాయంత్రం ఘోరం జరిగింది. జుహై నగరంలోని స్పోర్ట్స్ సెంటర్ బయట ఉన్న జన సమూహంపైకి 62 ఏళ్ల ఫ్యాన్ వికియు అనే వ్యక్తి తన కారుతో వేగంగా దూసుకెళ్లాడు. ఈ దుర్ఘటనలో 35 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో 43 మందికి తీవ్రంగా గాయపడ్డారు. అయితే నిందితుడిని అదుపులోకి తీసుకునేందుకు పోలీసులు ప్రయత్నించగా.. అతడు కత్తితో పొడుచుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు.

2014 నుంచి చైనా వ్యాప్తంగా జరిగిన అత్యంత ఘోరమైన ఘటన ఇది. ఉద్దేశ పూర్వకంగానే జన సమూహంపైకి కారును వేగంగా నడిపినట్లు అధికారుల విచారణలో వెల్లడి అయింది. ప్రమాదానికి కారణమైన 62 ఏళ్ల వికియు ఈ ఘటనకు కొన్ని రోజుల ముందే భార్యతో విడాకులు తీసుకున్నట్లు అధికారులు గుర్తించారు. అయితే వృద్ధాప్యంలో భార్య దూరం కావడం, వ్యక్తిగత సమస్యలు, చికాకులతో జీవితంపై అసంతృప్తి చెందాడు. అలాగే ఆమెతో ఆస్తి పంపకాల విషయంలో కూడా తీవ్ర మనస్తాపం చెందాడు. ఈక్రమంలోనే కావాలనే తాను ఈ దారుణానికి పాల్పడినట్లు వికియు అధికారుల ముందు ఒప్పుకున్నాడు. అత్యంత క్రూరంగా, తీవ్రతతో సమాజానికి చెడు చేయాలన్న ఉద్దేశంతో చేసిన ఈ దాడి తీవ్రమైనదిగా న్యాయస్థానం పరిగణించింది. చైనాలో ఇలాంటి నేరాలు జరగడం చాలా అరుదు. పాశ్చాత్య దేశాల్లో చూసే ఇలాంటి తరహా ఘటనలు చైనాలో దాదాపుగా జరగవు. చైనా ఎన్నడూ చూడని విధంగా కారుతో పదుల మందిని తొక్కించి చంపడం, పోలీసులకు దొరికిన తర్వాత కత్తితో దాడి చేయడ లాంటి వాటిని చైనా కోర్టు తీవ్రంగా పరిగణించింది. నిందితుడిపై పక్కా ఆధారాలతో కఠిన చట్టాలపై కేవలం 2 నెలల వ్యవధిలో శిక్ష అమలు జరిగేలా చూసింది చైనా సర్కారు.

డొనాల్డ్ ట్రంప్ క్యాండిల్ లైట్ డిన్నర్.. హాజరైన అంబానీ దంపతులు

అగ్రరాజ్యం అమెరికా నూతన అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఆదివారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ నేపథ్యంలో డొనాల్డ్ ట్రంప్ పలువురు ప్రముఖులకు వాషింగ్టన్‌లో క్యాండిల్ లైట్ డిన్నర్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేష్ అంబానీ, ఆయన సతీమణి నీతా అంబానీ సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. దీనికి సంబంధించిన ఫోటో వైరల్ అవుతోంది. మరోవైపు అమెరికా 47వ అధ్యక్షుడిగా ట్రంప్ మరికొన్ని గంటల్లో ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

అమెరికా నూతన అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ మరికొన్ని గంటల్లో ప్రమాణం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ దేశాలకు చెందిన ప్రముఖులు, వ్యాపారవేత్తలు, సెలబ్రిటీలు పాల్గొననున్నారు. ఈ క్రమంలోనే రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముకేష్ అంబానీ, రిలయన్స్ ఫౌండేషన్ ఛైర్ పర్సన్ నీతా అంబానీ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. అయితే అంతకుముందే ముకేష్ అంబానీ, నీతా అంబానీ.. డొనాల్డ్ ట్రంప్‌తో భేటీ అయ్యారు. దీనికి సంబంధించిన ఫోటో, వీడియో వైరల్ అవుతున్నాయి. జనవరి 20వ తేదీ అంటే ఆదివారం రోజున అమెరికా నూతన అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణ స్వీకారం చేస్తారు.

ప్రమాణ స్వీకారం సందర్భంగా వాషింగ్టన్‌లో డొనాల్డ్ ట్రంప్ క్యాండిల్ లైట్ డిన్నర్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరు కాగా.. అందులో ముకేష్, నీతా అంబానీలు కూడా ఉన్నారు. ఈ విషయాన్ని రిలయన్స్ ఫౌండేషన్ వెల్లడించింది. ఓ ప్రైవేటు విందులో ట్రంప్‌తో ముకేశ్ అంబానీ దంపతులు భేటీ అయ్యారని రిలయన్స్ ఫౌండేషన్ తెలిపింది. ప్రమాణ స్వీకారం సందర్భంగా డొనాల్డ్ ట్రంప్‌కు వారు శుభాకాంక్షలు తెలిపారని రిలయన్స్ ఫౌండేషన్ పేర్కొంది. డొనాల్డ్ ట్రంప్ నాయకత్వంలో ఇరుదేశాల సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని ఆశిస్తున్నట్లు రిలయన్స్ ఫౌండేషన్ వెల్లడించింది.

డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవంలో పలువురు అంతర్జాతీయ ప్రముఖులు పాల్గొననున్నారు. అలాగే భారత్ నుంచి కూడా పలువురు వ్యాపార దిగ్గజాలు హాజరుకానున్నట్లు తెలిసింది. టెస్లా అధినేత ఎలాన్ మస్క్, అమెజాన్ ఫౌండర్ జెఫ్ బెజోస్, మెటా చీఫ్ మార్క్ జుకర్ బర్గ్, పలువురు టెక్ దిగ్గజాలు ఈ కార్యక్రమానికి హాజరుకాను న్నారు. ఇక ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవానికి భారతదేశం ప్రభుత్వ ప్రతినిధిగా విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ హాజరు కానున్నారు.

డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవంలో పలువురు అంతర్జాతీయ ప్రముఖులు పాల్గొననున్నారు. అలాగే భారత్ నుంచి కూడా పలువురు వ్యాపార దిగ్గజాలు హాజరు కానున్న ట్లు తెలిసింది. టెస్లా అధినేత ఎలాన్ మస్క్, అమెజాన్ ఫౌండర్ జెఫ్ బెజోస్, మెటా చీఫ్ మార్క్ జుకర్ బర్గ్, పలువురు టెక్ దిగ్గజాలు ఈ కార్యక్రమా నికి హాజరుకాను న్నారు. ఇక ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవానికి భారతదేశం ప్రభుత్వ ప్రతినిధిగా విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ హాజరు కానున్నారు.

అమెరికా 47వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు స్వీకరిస్తారు. 2017 నుంచి 2021 మధ్య అమెరికా 45వ అధ్యక్షుడిగా ట్రంప్ పనిచేసిన సంగతి తెలిసిందే. అయితే ఆ తర్వాత జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమొక్రాటిక్ అభ్యర్థి జో బైడెన్.. అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం ఆయనే కొనసాగుతున్నారు. అయితే గతేడాది జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమొక్రాటిక్ అభ్యర్థి అయిన కమలా హారిస్‌పై రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించారు.

చరిత్ర సృష్టించిన సహస్ర

16 ఏళ్లకే ఆఫ్రికాలోని కిలి మంజారో పర్వతాన్ని అధిరోహించి..

కరీంనగర్ బ్యూరో, జనవరి 20 (జనంసాక్షి) :

16 ఏళ్లకే ఆఫ్రికా ఖండంలోని 18,885 అడుగుల కిలి మంజారో పర్వతాన్ని అధిరోహించి చరిత్ర సృష్టించి తొలిసారిగా కరీంనగర్ కు విచ్చేసిన పెద్దపల్లి జిల్లా, గర్రెపల్లి కి చెందిన పసెడ్ల సహస్ర ను హృదయ పూర్వకంగా అభినందించిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరిక్రిష్ణ.
ఈ సందర్భంగా హరిక్రిష్ణ మాట్లాడుతూ... సహస్ర 16ఏళ్ల వయస్సు లోనే ఇలాంటి గొప్ప సాహసం చేయడం అభినందనీయమని, ఆమె మనో ధైర్యం చాల గొప్పది, మన తెలంగాణకు పేరు తీసుకురావడం గర్వకారణం, సహస్ర గొప్ప విజయం సాధించడంలో ఆమె తల్లిదండ్రుల, ఆమెకు కోచ్ ఇచ్చిన ప్రోత్సహం కూడా చాల ప్రశంసనీయం అని కొనియాడారు. అదేవిధంగా వచ్చే నెలలో ఆస్ట్రేలియా ఖండంలోని కోసియాస్కో పర్వతాన్ని అదిరోహించడానికి వెళ్లనున్న సహస్ర కు ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహస్ర తల్లి, దండ్రులు పసెడ్ల రాజు, పసెడ్ల జయ, గర్రేపల్లి మాజీ సర్పంచ్ పడాల అజయ్ గౌడ్ , బోగ రమేష్ , కోచ్ శివరామకృష్ణ , ప్రసన్న హరిక్రిష్ణ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో సత్తా చాటాలి

సీపీఐ జాతీయ నేత, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి.

చిగురుమామిడి, జనవరి 20(జనం సాక్షి)

భారతదేశ గడ్డపై వందేళ్ల మహోజ్వల పోరాటాల,త్యాగాల చరిత్ర కలిగిన పార్టీ సీపీఐ అని అలాంటి పార్టీకి చిగురుమామిడి మండలంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక సీట్లు సాధించి తిరిగి మండలంలో ఎర్రజెండా ఎగురవేసేందుకు సీపీఐ శ్రేణులు సంసిద్ధం కావాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ)100 సంవత్సరాల ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రంలో రెడ్ వర్ట్ వాలంటీర్లు 100 ఎర్ర జెండాలు చేతబూని సర్వాయి పాపన్న విగ్రహం నుండి బస్టాండ్ మీదుగా మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీకి అగ్రభాగాన చాడ వెంకటరెడ్డి, మర్రి వెంకటస్వామితో పాటు జిల్లా, మండల నాయకత్వం నిలిచారు.
ర్యాలీ అనంతరం వందేళ్ళ ఉత్సవాల బహిరంగ సభ సిపిఐ మండల కార్యదర్శి లక్ష్మారెడ్డి అధ్యక్షతన ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో స్వాతంత్ర్యం నా జన్మ హక్కు అని పోరాటాలు జరుగుతున్న క్రమంలో 1925 డిసెంబర్ 26న ఉత్తర ప్రదేశ్ లోని కాన్పూర్ లో సిపిఐ ఆవిర్భవించిందని, దేశంలో దోపిడీ లేని,అంతరాలు లేని సమ సమాజ స్థాపన కోసం పెట్టుబడి దారి విధానాలకు వ్యతిరేకంగా కార్మిక,కర్షక,ప్రజా దోపిడీకి పాల్పడుతున్న వర్గాలకు వ్యతిరేకంగా మార్క్స్ సిద్ధాంతాన్ని ఆచరిస్తూ నిరంతరం అన్ని రంగాల కార్మిక శ్రేయస్సు కోసం ఉద్యమాలు పోరాటాలు నిర్వహించి ఎన్నో విజయాలు సాధించిన పార్టీ సిపిఐ అని, వేలాదిమంది అమరవీరుల త్యాగాల ఫలితంగా నేటికీ సిపిఐ మనుగడ కొనసాగుతుందని,దేశంలో 530 కి పైగా ఉన్న సంస్థానాలను భారతదేశంలో విలీనం చేయాలని పోరాటాలు నిర్వహించిందని, వర్గ దోపిడీకి పాల్పడే వారి గుండెల్లో రైళ్లు పరిగెత్తించే పార్టీ సిపిఐ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు అందె స్వామి,బోయిని అశోక్,గూడెం లక్ష్మీ,మండల కార్యదర్శి నాగెళ్ళి లక్ష్మారెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యులు అందె చిన్న స్వామి,చాడ శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి యస్.జి.ఎఫ్ క్రికెట్ పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థిని

కరీంనగర్ బ్యూరో, జనవరి 20 (జనంసాక్షి) :

ఈ నెల 21 నుండి 24 వ తేదీ వరకు తెలంగాణ పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా లో జరగనున్న 68 వ తెలంగాణ రాష్ట్రస్థాయి అండర్ 17(బాలికల) క్రికెట్ ఛాంపియన్ షిప్ పోటీలకు స్థానిక పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 10 వ తరగతి విద్యార్థిని సి.హెచ్.సాహితి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ తెలిపారు. అదేవిధంగా ఇటీవల జగిత్యాలలో జరిగిన అండర్ 17(బాలికల) జిల్లాస్థాయి ఎంపిక పోటీలలో సాహితి అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని ని పాఠశాల చైర్మన్ డా. ఇ. ప్రసాదరావు, డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, రాకేశ్, వి.యు.యం.ప్రసాద్, టి.యస్.వి.రమణ, కె.హన్మంతరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపికృష్ణ, సమన్వయ కర్త రబీంద్ర పాత్రో, వ్యాయామ ఉపాధ్యాయుడు జి.మహేష్ లు పాల్గొన్నారు.

అర్హులందరికి రేషన్ కార్డులు ఇవ్వాలి

బోధన్ సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు

బోధన్, జనవరి 20 (జనంసాక్షి) :

బోధన్ మండలం ఆమ్దాపూర్ గ్రామంలోని బీజేపీ నాయకులు బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మెహతో, తహశీల్దార్ విఠల్ కు ఫిర్యాదు చేశారు. గ్రామంలో రేషన్ కార్డుల కొరకు దరఖాస్తు చేసుకున్న వారు సుమారు మూడు వందలకు పైన ఉండగా కేవలం 68 మందివి మాత్రమే రేషన్ కార్డు జాబితాలో రావడం బాధాకరమన్నారు. అర్హులందరికి రేషన్ కార్డులు అందించి పేద ప్రజలకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు సిర్ప సుదర్శన్ మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాలనుండి రేషన్ కార్డులు రాక ప్రజలు బాగ ఇబ్బంది పడుతున్నారని, కేవలం బియ్యం కొరకే కాకుండా కల్యాణ లక్ష్మి, విద్యార్థులకు స్కాలర్షిప్ లు, ఆదాయం సర్టిఫికెట్ ల కొరకు, ఆరోగ్య శ్రీ కొరకు, ప్రతి ప్రభుత్వ సంక్షేమ పథకానికి రేషన్ కార్డు అవసరం అని రేషన్ కార్డు లేక నిజమైన పేదలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. ఇప్పటికే రేషన్ కార్డులు రాక చాలా సంవత్సరాలు అయినదని ఇప్పటికైనా అర్హులందరికి రేషన్ కార్డులు అందచేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి జిల్కరి ప్రవీణ్, శక్తి కేంద్రం ఇంచార్జి నమిళ్ల శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు, నమిళ్ల లింగం, ఉప్పరి శివ, బీజేపీ నాయకులు నీరడి బాబురావు, నమిళ్ల సాయి, అరె పవన్, సిర్ప ప్రశాంత్, మల్లెపూల సాయి, గాండ్ల రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.

పదో తరగతి వార్షిక ఫలితాల్లో విద్యార్థులు ఉత్తమంగా రాణించేలా తీర్చిదిద్దాలి

వరంగల్ బ్యూరో, జనవరి 20 (జనం సాక్షి)

పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా తీర్చిదిద్దాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కేజీబీవీ నిర్వహణకు సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. వంట సామగ్రిని భద్రపరిచిన స్టోర్ రూమును పరిశీలించారు. విద్యార్థినులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కేజీబీవీలో వసతి సదుపాయాలతో పాటు చదువుల గురించి కలెక్టర్ విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు ఉన్నాయా అని విద్యార్థినులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థినులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. మధ్యాహ్న భోజనం బాగుందని కలెక్టర్ పేర్కొన్నారు. కేజీబీవీ విద్యార్థినులకు నోట్ బుక్స్ ను కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థుల కోసం ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించేందుకు గాను ప్రత్యేక తరగతులను కొనసాగించాలన్నారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంత వాతావరణంలో వార్షిక పరీక్షలకు సిద్ధం చేయాలని ఉపాధ్యాయులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీఓ డాక్టర్ కె.నారాయణ, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, తహసీల్దార్ సత్యనారాయణ, ఇతర అధికారులు, శాయంపేట కేజీబీవీ స్పెషలాఫీసర్ మాధవి, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

శాలివాహన కులాలకు కల్పించిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 20 (జనం సాక్షి)

ప్రభుత్వ ఆదేశాల మేరకు కుమ్మరి శాలివాహన కులాల కుటుంబాలకు కల్పించిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులతో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారిణి స్రవంతి మాట్లాడుతూ, ప్రభుత్వ ఉత్తర్వు నెంబర్ 148 ప్రకారం కుమ్మర శాలివాహన కులాల కుటుంబాలకు ప్రభుత్వం కల్పించిన బంక మట్టి ని చెరువుల నుండి ఎలాంటి రుసుము చెల్లించకుండా పొందడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని తెలిపారు. ఫ్యూయల్ ఉడ్ పెంచుకోవడం కోసం ప్రభుత్వ భూమిని కేటాయించడానికి ప్రభుత్వం అనుమతించిందనీ, కాలుష్య నివారణలో భాగంగా మట్టి బాటిల్స్, కప్పులు తయారు చేసుకోవడానికి ప్రోత్సాహం కల్పించడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, జడ్పీ సీఈవో చందర్, అధికారులు పాల్గొన్నారు.

లీసెస్టర్ విశ్వవిద్యాలయంతో అపోలో భాగస్వామ్యం

డిజిటల్ హెల్త్ అండ్ ప్రెసిషన్ మెడిసిన్ సెంటర్ ఏర్పాటుకు నిర్ణయం

హైదరాబాద్ (జనంసాక్షి)

ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరులో ఉన్న అపోలో విశ్వవిద్యాలయ క్యాంపస్‌లో డిజిటల్ హెల్త్ అండ్ ప్రెసిషన్ మెడిసిన్ సెంటర్ (సిడిహెచ్ పిఎం)ను ఏర్పాటుచేయడానికి అపోలో విశ్వవిద్యాలయం, అపోలో హాస్పిటల్స్ మరియు లీసెస్టర్ విశ్వవిద్యాలయం భాగస్వామ్యం కుదుర్చుకున్నాయి. డిజిటల్ హెల్త్ మరియు ప్రెసిషన్ మెడిసిన్ కోసం ప్రపంచ కేంద్రంగా తీర్చిదిద్దడానికి ఈ అధునాతన పరిశోధనా కేంద్రం రెండు సంస్థల నైపుణ్యం మరియు వనరులను ఒకే చోటకు తీసుకురానుంది. సిడిహెచ్ పిఎం సెంటర్ భారతదేశంలోని చిత్తూరు కేంద్రంగా ఉంటుంది. లీసెస్టర్ విశ్వవిద్యాలయంలోని కేంద్రం లీసెస్టర్‌లోని గ్లెన్‌ఫీల్డ్ హాస్పిటల్‌లోని బిహెచ్ఎఫ్ కార్డియోవాస్కులర్ రీసెర్చ్ సెంటర్‌లో ఉండనుంది. ఈ కేంద్రం సహ-డైరెక్టర్లుగా లీసెస్టర్ విశ్వవిద్యాలయంలో కార్డియాలజీ ప్రొఫెసర్, ప్రొఫెసర్ సర్ నీలేష్ జె సమాని మరియు అపోలో విశ్వవిద్యాలయంలోని అనుబంధ ఫ్యాకల్టీ, అపోలో హాస్పిటల్స్ చీఫ్ మెడికల్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ డాక్టర్ సుజోయ్ కర్ ఉంటారు.

దళితులపై దౌర్జన్యం చేస్తున్నారు

బండలింగంపల్లి గ్రామదళితుల ర్యాలీ, నిరసన

ఎల్లారెడ్డిపేట, జనవరి 20, (జనంసాక్షి)

: ఎల్లారెడ్డిపేట మండలంలోని బండలింగంపల్లి గ్రామంలోని 278, 262, 253 సర్వే నెంబర్‌కు సంబంధించినటువంటి భూములు దాదాపు 80 ఏళ్ల నుండి కాస్తూ కబ్జాలో ఉంటున్న మాదిగ కులస్తులను దౌర్జన్యంగా బండలింగంపల్లిలో ఉన్నటువంటి రెడ్డి కులాలు వ్యక్తిగత కుట్రపూరితమైనటువంటి కక్ష సాధింపు చర్యలకు దిగుతూ మాకు సంబంధించిన భూమిని ఐకెపి కోసం, సబ్ స్టేషన్ కోసం అవసరాలకు కేటాయించాలని కోరుతూ దౌర్జన్యం చేస్తున్నారని సోమవారం ర్యాలీ నిర్వహించి తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో నిరసన వ్యక్తం చేసి తహశీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. కొన్ని సంవత్సరాల క్రితమే సబ్ స్టేషన్ కోసం కొనుగోలు చేయడం జరిగిందని అలాగే 250 సర్వే నెంబర్లు దాదాపు 4 ఎకరాల 21 గుంటల భూమిని వరి ధాన్యం అరబెట్టుకోవడం కోసం ఐకెపి సెంటర్ కోసం కేటాయించడం జరిగిందని అందులోనే కేసీఆర్ ప్రాంగణం అదేవిధంగా నర్సరీ కూడా 1.3 గుంటలలో నిర్మించడం జరిగిందన్నారు. రాములవారి గుడి వద్ద 2000 టన్నుల వరి ధాన్యం నిలువ చేసే సామర్థ్యం గల గోదాము నిర్మించడం జరిగిందని, దాని చుట్టు ప్రక్కనల దాదాపు 10 ఎకరాల భూమి కూడా ఉందని దాన్ని చదును చేసి కొంతమంది రెడ్డి కులస్తులు ఆరబెట్టుకొని దాన్ని కబ్జా చేయడం జరిగిందన్నారు. ఇవన్ని ఉండి కూడా కుట్రపూరితంగా మా మాదిగ కులస్తులకు సంబంధించినటువంటి 262 సర్వే నెంబర్లు ఉన్నటువంటి 12 ఎకరాల భూమిని ఐకెపి సెంటర్ కోసం కేటాయించాలని తప్పుడు ప్రచారం చేస్తూ వేదిస్తున్నారన్నారు. అలాగే బండలింగంపల్లి బైపాస్ త్రోవకు ఉన్నటువంటి 3%-%20 ఎకరాల భూమిని కూడా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కేటాయించిన భూమిని ఇప్పటికి రెడ్డి కులస్తులు పంటలు పండిరచుకుంటూ దౌర్జన్యంగా వాడుకుంటు కుట్రపూరితంగా మాదిగ కులస్తుల 100 కుటుంబాల పైన రెడ్డి కులాలు, వారికి అనుచరులుగా ఉన్నటువంటి వివిధ కుల సంఘాలతో కక్ష సాధింపు చర్యలకు ప్పాడుతున్నారు ఆరోపించారు. కానీ 1986 సంవత్సరం అప్పటి ఐఎస్ రాజీవ్‌శర్మ కలెక్టర్ ఇచ్చిన జీవో 14061958 జీవోను అనుసరించి మాకు 408/1986 మాకు భూముల పట్టాలు ఇవ్వడం జరిగింది. తహశీల్దార్ మాకు పట్టా హక్కు పత్రాలను ఫైల్ నెంబర్ బి/77/1986 సంవత్సరం పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. అధికారులకు భూములపై మాకున్నటు వంటి ఆధారాలను సమర్పించడం జరిగిందన్నారు. ఇప్పటికైనా బండలింగంపల్లి రెడ్డి కులాలు మా దళితులపై దౌర్జన్యాన్ని ఆపాలని, మాకు మా తాతలు, తండ్రులు సంపాందించినటువంటి ఆ భూములు మాకే ఆధారం కాట్టి ఇప్పటికైన ప్రభుత్వం త్వరగా స్పందించి మాకు న్యాయం చేయవలసిందిగా కోరారు.

ఒత్తిడిని జయించితే భవిష్యత్తు మీదే..

ప్రణాళికతో చదివితే విజయం మీదే..

కరీంనగర్ బ్యూరో, జనవరి 20 (జనంసాక్షి) :

ట్రస్మా ప్రజ్ఞ, ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ సంయుక్తంగా నిర్వహించిన పదవ తరగతి అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా ప్రజ్ఞ రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు పదవ తరగతి పరీక్షలకు సమయం తక్కువ ఉన్నందున ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా శ్రద్ధగా చదివి మంచి మార్కులు సాధించాలని విద్యతోపాటు నైతిక విలువలను సామాజంపట్ల సేవా భావంతో ఉంటూ దేశం మనకేమిచ్చిందనే కాకుండా రేపు దేశానికి నేనేమీ ఇవ్వాలనే విధంగా ఎదగాలని ఇప్పుడు ఒత్తిడిని జయించి విజయం సాధిస్తే భవిష్యత్తు మనదేనని ఆయన అన్నారు. ప్రకృతి పట్ల ప్రజల పట్ల సమాజం పట్ల సేవా భావంతో ఉండాలని సూచించారు. మరో ముఖ్య అతిథి శ్రీశ్రీశ్రీ ఆయన పేర్కొన్నారు. పదవ తరగతిలో వచ్చే మార్పులే ప్రతిదానికి కొలమానంగా తీసుకుంటారని కాబట్టి ప్రణాళికబద్ధంగా చదివి మంచి మార్కులు సాధించాలని దేవనాథ జీయర్ స్వామి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... విద్య నేర్చుకో వడమే కాదు విలువలతో కూడిన విద్యను అభ్యసించుడు అలవర్చుకోవాలని అన్నారు. మంచి గుణగణాలు, మంచి ప్రవర్తన సమాజం పట్ల సేవాభావంతో ఉంటే జీవితంలో రాణిస్తారని మనను ఇంకొకరు అన్వయించేలా
మనం ఎదగాలని అన్నారు. విద్యార్థులు సమాజంలో సంస్కారంతో గౌరవంగా బ్రతికేలా ఉండాలని మనను కన్న తల్లిదండ్రులకు తలవంపులు తెచ్చేలా ఉండకూడదని సమాజంలో తలెత్తి జీవించేలా చేయడమే వారికి మనమిచ్చే పెద్ద గిఫ్ట్ అన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా ట్రస్మా అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ గౌడ్, ఇల్లంతకుంట ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట, వేములవాడ లకు సంబంధించిన ట్రస్మా బాధ్యులు, 1000 మంది పదో తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల కోసం మరో అవకాశం

నేటి నుంచి గ్రామసభల్లో దరఖాస్తుల స్వీకరణ

హైదరాబాద్: కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకునేందుకు మరో అవకాశం ఇవ్వాలని నిర్ణయించింది రాష్ట్ర ప్రభుత్వం. జనవరి 21 నుంచి జరిగే గ్రామ సభల్లో వీటి కోసం అప్లికేషన్లు స్వీకరించాలని కలెక్టర్లను ఆదేశించారు సీఎస్ శాంతి కుమారి. దీనికి సంబంధించి గైడ్స్ లైన్స్ తో సర్క్యులర్ పంపించారు. గ్రామ సభల్లో కొత్త రేషన్ కార్డులతో పాటు ఇప్పటికే ఉన్న కార్డుల్లో పేర్లు చేర్చడానికి దరఖాస్తులు స్వీకరించాలి. ఒకే కుటుంబం నుంచి వేరే పడ్తున్న కుటుంబాలకు కొత్త కార్డులు ఇచ్చేందుకు అప్లికేషన్లు తీసుకోవాలి. కుటుంబ పెద్దతో పాటు ఇతర కుటుంబ సభ్యుల వివరాలు, వారి ఆధార్ కార్డులు, కులం, మొబైల్ నంబర్, చిరునామా వంటి వివరాలను తీసుకోవాలని గైడ్ లైన్స్ లో స్పష్టం చేశారు.

రాజీవ్ స్వగృహ ఇళ్లను కాపాడండి

అర్హులైన పేదలకు ఇవ్వండి : సిపిఐ

ఖమ్మం (జనంసాక్షి)

రాజీవ్ స్వగృహను కావాలని నిర్లక్ష్యం చేస్తూ ప్రభుత్వ ఆస్తులను ధనాన్ని వృధా చేస్తున్నారని ఎంతో మంది పేదలకు తలదాచుకోవటం కోసం గత రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం పేదల కళను సాకారం చేయటం కోసం కట్టుబడి చేసిన రాజీవ్ స్వగృహను నిర్లక్ష్యంతో శిథిలావస్థకు చేరినప్పటికి కనీసం పాలకులు పట్టించుకోవటం లేదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ సలాం తీవ్రంగా విమర్శించారు. సోమవారం సిపిఐ ప్రతినిధి బృందం రాజీవ్స్వగృహ ఇళ్ళను సందర్శించింది ఈ సందర్భంగా సలాం మాట్లాడుతూ భవనలు కట్టి 20సంవత్సరాలు కావస్తున్న నిధులు విడుదల చేయకుండా గత ప్రభుత్వం అడ్డుకుందని పేదలకు ఇళ్ళ కూడ ఇవ్వలేదని సిపిఐ పార్టీ అనేక సార్లు అధికారులకు పాలకుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ చేసి రాజీవ్ గృహ కల్ప పనులను పూర్తి చేసి తక్షణమే పేదలకు ఇవ్వాలని వేల మంది కుటుంబాలు తలదాచుకునే అవకాశం ఉంటుందని ఇప్పటికే ఇళ్ళ కోసం ఇళ్ళ స్థలాలు కోసం అనేక మంది దరఖాస్తు చేసుకున్నారని వీరిలో అర్హులను గుర్తించి పేదలకు ఇవ్వాలని లేకపోతే సిపిఐ పార్టీ రాజీవ్స్వగృహ ఇళ్ళను పేదలకు పంచుతామని హెచ్చరించారు.

ఆర్టీసీ బస్సుల్లో చోరీలకు పాల్పడుతున్న దంపతుల అరెస్టు

వరంగల్ బ్యూరో, జనవరి 20 (జనం సాక్షి)

ఆర్టీసీ బస్ ప్రయాణికులే లక్ష్యంగా చోరీలకు పాల్పడుతున్న భార్య భర్తలను హనుమకొండ పోలీసులు అరెస్టు చేసారు. వీరి నుండి సుమారు 8లక్షల 50వేల రూపాయల విలువల గల 100 గ్రాముల 5మిల్లీ గ్రాముల బంగారు అభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన దంపతులు ములుగు జిల్లా తాడ్వాయి మండలం, కాటారం గ్రామం, ప్రస్తుతం హనుమకొండ కుమార్ పల్లి నివాసం వుంటున్న చెల్ల స్వప్న (27), మద్దూరి సత్యనారయణ (38) లుగా గుర్తించడం జరిగింది. ఈ అరెస్టుకు సంబంధించి హనుమకొండ ఏసీపీ వివరాలను వెల్లడిస్తూ పోలీసులు అరెస్టు చేసిన దంపతుల్లో భర్త అయిన సత్యనారయణ కుల వృత్తి చేసుకుని జీవిస్తుండగా, భార్య స్వహ్న దివ్యాంగురాలు కావడంతో ఇంటి వద్దే వుండేది. సత్యనారయణకు వచ్చే అదాయం జల్సాలకు సరిపోకపోవడంతో సులభంగా డబ్బు సంపాదించాలన్నారు. ఇందు కోసం ఈ కీలాడీ దంపతులు ఆర్టీసీ బస్సులో ప్రయాణించే ప్రయాణికులే లక్ష్యంగా చేసుకోని చోరీలకు పాల్పడేందుకు సిద్దపడ్డారు. ఇందులో భాగం నిందితులు మొదటగా గత సంవత్సరం ఫిబ్రవరి, మార్చ్ నెల మరియు డిసెంబర్ నెలలలో హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ఆర్టీసీ బస్సు ఎక్కుతున్న మహిళ, వృద్దురాలి మెడలోని బంగారు పూస్తేల త్రదులను నిందితురాలు స్వప్న చోరీ చేసి తన భర్తకు అందజేసింది. ఈ దంపతులు గత నెల డిసెంబర్ నెలలో మారో మారు హనుమకొండ బస్టాండ్‌లో ఒకే రోజు బస్సు ఎక్కే క్రమంలో ఇద్దరు మహిళలల మెడల్లో మరియు సైడు బ్యాగులో బంగారు అభరణాలను చోరీ చేసారు. చోరీ చేసిన సోత్తును నిందితులు తాము నివాసం వుంటున్న ఇంటిలోనే భద్రపర్చేవారు. ఈ చోరీలపై అప్రమత్తమైన హనుమకొండ పోలీసులు సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా సూచనల మేరకు హనుమకొండ ఏసిపి దేవేందర్ రెడ్డి పర్యవేక్షణలో ప్రత్యేక దర్యాప్తు చేపట్టారు. పోలీసులకు అందుబాటులో టెక్నాలజీని వినియోగించుకోని బస్టాండ్లలో చోరికి పాల్పడుతున్న కీలాడీ దంపతులను గుర్తించారు. ఇందులో భాగంగా చోరీ చేసిన చోరీ సోత్తును విర్రుంచి సొమ్ము చేసుకోవాలని నిందితులు ఈ రోజు హనుమకొండ ట్రైలర్స్ స్ట్రీట్‌లో నడిచి వెళు ్తున్న సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులకు

ఈ దంపతులపై అనమానంగా అపి తనికి చేయగా వారి వద్ద బంగారు నగలు గుర్తించిన పోలీసులు కీలాడీ దంపతులను అదుపులోకి తీసుకోని విచారించగా వీరు పాల్పడిన చోరీలను అంగీకరించారు. నిందితుల పట్టుకొవడంలో ప్రతిభ కనబరిచిన హనుమకొండ ఇన్స్పెక్టర్ సతీష్, అడ్మిన్ యస్. ఐ అశోక్ కుమార్, క్రైమ్ ఎస్.ఐ కిషోర్, ఎ.ఓ సల్మాన్‌పాషా, హెడ్ కానిస్టేబుళ్ళు నారాయణ, రాహుఫ్, కానిస్టేబుళ్ళు మహేష్, అశోక్, వీరన్న భాస్కర్ లను ఏసీపీ అభినందించారు.

ఇంటింటి సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదాదేవి..

వరంగల్ ప్రతినిధి, జనవరి 20(జనం సాక్షి)

రేషన్ కార్డ్‌లు, ఇందిరమ్మ ఇండ్ల కోసం నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. సోమవారం వరంగల్ జిల్లా జిడబ్ల్యూఎంసీ పరిధిలోని 16వ డివిజన్ జాన్ పాక ప్రాంతంలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల జారీ కోసం నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం సర్వే కోసం నియమించిన బృందంతో కలెక్టర్ మాట్లాడుతూ సర్వే లో తప్పులు లేకుండా, పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. అర్హులైన వారు ఎవరు కూడా మిస్ కాకుండా చూడాలని, రిమార్కులు సరిగా రాయాలని అన్నారు. మిస్ అయిన వారు గ్రామసభల్లో దరకాస్తూ చేసుకోవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని కలెక్టర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 21 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించే వార్డు, గ్రామసభలకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా విస్తృత ఏర్పాట్లు చేయాలని సూచించారు. గతంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల మాదిరిగానే నిర్వహించాలని, రోజు ఒక వార్డు లో మాత్రమే వార్డు సభలు నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, ఉప కమిషనర్ కృష్ణారెడ్డి, రెవెన్యూ అధికారి శ్రీనివాస్, జీడబ్ల్యూఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రెసిడెన్షియల్ పాఠశాల అభివృద్ధి

మంత్రి సహకారం రూ.40 లక్షలు మంజూరు చేయించిన మంత్రి దామోదర్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య

రూ.40 లక్షల సిసి రోడ్ నిర్మాణ పనులకు భూమి పూజ

రాయికోడు జనవరి 20 (జనం సాక్షి)

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్రాజనర్సింహ సహకారంతో రెసిడెన్షియల్ పాఠశాల అభివృద్ధికి మరియు విద్యార్థుల భౌతిక వసతుల కల్పనకు నిధులు మంజూరైనట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సోమవారం అల్లాపూర్ చౌరస్తాలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలో 40 లక్షల రూపాయలతో మంజూరైన సిసి రోడ్డు నిర్మాణపాళ్లకు మండల ప్రత్యేక అధికారి జగదీష్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి వైస్ చైర్మన్ వినయ్ కుమార్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింహులు, పాఠశాల ప్రిన్సిపల్ దత్తురానిల తో కలిసి టెంకాయ కొట్టి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ మంత్రి సహకారంతో సిసి రోడ్డు పనులు కాకుండా విద్యార్థుల సౌకర్యార్థం మౌలిక వసతులు కల్పించేందుకు చెప్పారు పాఠశాల వద్ద గ్రౌండ్ పనులు హైమాస్ట్ లైట్లు పూర్తి చేసినట్లు చెప్పారు మండలంలోని అన్ని పాఠశాలల అభివృద్ధి కొరకు మంత్రి దామోదర్ రాజనర్సింహ తినలేని కృషి చేస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎంఎస్ షరీఫ్, యూత్ కాంగ్రెస్ మండల తాజా మాజీ అధ్యక్షులు ఏ ప్రభాకర్, మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు సతీష్,నాయకులు, చరణ్, తులసి దాస్, రాజు, రవి పాటిల్, వీరేశం, నజీర్ కుమార్ ఖాన్, జి విట్టల్ బాలయ్య, నాగభూషణం, ఆర్ రాజ్ కుమార్ రఫిక్, బస్సులింగ్, చాల్కి రాజు, సంతోష్, పలువురు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పాపయ్యపేట పల్లె దవఖానాలో నీటి కొరత...!

చెన్నారావుపేట, జనవరి 20 (జనం సాక్షి)

నిరుపయోగంగా మారిన నీటి సంపు, మంచినీటి ట్యాంకు...

వృధాగా మారిన మరుగుదొడ్లు, మూత్ర శాలలు...

ఇబ్బందులు పడుతున్న మహిళ ఉద్యోగులు,

: పల్లె దవఖానాలో నీటి కొరతతో మహిళా ఉద్యోగులు, సిబ్బంది, రోగులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. లక్షల రూపాయలు వెచ్చించి భవనాన్ని నిర్మించారు కాని ఆ భవనంలో నీటి సౌకర్యం లేకపోవడంతో నాన అవస్థలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొంది. వివరాల్లోకి వెళితే...మండలంలోని పాపయ్యపేట గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ వైద్య సేవలు మౌలిక వసతుల సదుపాయాల సంస్థ నుండి రూ.20 లక్షలు వెచ్చించి పల్లె దవాఖాన భవనాన్ని నిర్మించారు. ఈ భవనాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి 2024 సెప్టెంబర్ 23న ప్రారంభించారు. ఈ పల్లె దవఖానాలో ఎంఎల్ హెచ్ పి, ఇద్దరు ఏఎన్ఎంలు, ఆరుగురు ఆశా కార్యకర్తలు ప్రతిరోజు విధులను నిర్వర్తిస్తున్నారు. ఈ పల్లె దవాఖానకు పాపయ్యపేట, ధర్మ తండా, అమృతండా, బోజేర్వు, పుల్లయ్య బోడు తండ గ్రామాల ప్రజలు నిత్యం వైద్య సేవల కోసం ప్రతి రోజు వస్తుంటారు. కాని ఈ పల్లె దవఖానాలో వాటర్ సంపును ఏర్పాటు చేసి మిషన్ భగీరథ నల్లాను కూడా అమర్చారు. కాని వాటర్ సంపులోకి మిషన్ భగీరథ నల్లా ద్వారా నీళ్లు మాత్రం రావడం లేదు. అంతేకాక పల్లె దావఖాన పైన ఉన్న వాటర్ ట్యాంక్ లోకి నీళ్లు ఎక్కించడానికి విద్యుత్ మోటార్ కూడా లేకపోవడంతో వాటర్ ట్యాంక్ నిరుపయోగంగా మారింది. దీంతో పల్లె దవఖానాలోని మూత్రశాలలు, మరుగుదొడ్లు కూడా నిరుపయోగంగా మారాయి. పల్లె దవఖానాలో పనిచేసే మహిళా సిబ్బంది మలమూత్ర విసర్జనకు వెళ్లాలంటే నీటి సౌకర్యం లేకపోవడంతో నానా ఇబ్బందులు పడాల్సి వస్తుందని మా బాధ ఎవరికి చెప్పుకునేటట్టు కూడా లేదని మహిళా ఉద్యోగులు, సిబ్బంది, పల్లె దవఖానకు వచ్చే రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పల్లె దవఖాన ప్రారంభమై ఐదు నెలలు గడుస్తున్నా నీటి కొరతతో నాన అవస్థలు ఎదుర్కొంటున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నిరుపయోగంగా మారిన వాటర్ సంపులోకి నల్లా ద్వారా మిషన్ భగీరథ నీటిని వచ్చేలా చూసి సంపులోని నీటిని ట్యాంకులోకి ఎక్కించడానికి విద్యుత్ మోటార్ ను ఏర్పాటు చేసి పల్లె దవఖానాలోని మూత్ర శాలలు, మరుగుదొడ్లలో మంచినీటి కొరత లేకుండా చూసి సమ స్యను వెంటనే పరిష్కరించాలని మహిళా ఉద్యోగులు, సిబ్బంది, ఆసుపత్రికి వచ్చే రోగులు కోరుతున్నారు.

అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం...

భవాని, ఎం ఎల్ హెచ్ పి, పల్లె దవఖాన, పాపయ్యపేట.

పల్లె దవఖానలో నీటి కొరతతో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాం. పల్లె దవఖాన ప్రారంభ మైనప్పటి నుండి నీటి కొరత సమస్య తీవ్రంగా ఉంది. నీటి కొరతతో మరుగుదొడ్లు, మూత్రశాలల్లో నీళ్లు లేకపోవడంతో నాన అవస్థలను ఎదుర్కొంటున్నాం. పల్లె దవఖానకు వచ్చే రోగులు కూడా అత్యవసర పరిస్థితుల్లో నీటి సౌకర్యం లేక అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుంది. వెంటనే పల్లె దవఖానాలో నీటి కొరత సమస్యను పరిష్కరించాలి.

మోడల్ ఇందిరమ్మ గృహ నిర్మాణానికి భూమి పూజ

సిర్పూర్ టి జనవరి 21 (జనం సాక్షి)

మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో మోడల్ ఇందిరమ్మ గృహ నిర్మాణానికి భాజపా ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, ఎమ్మెల్సీ దండే విట్టల్, సోమవారం భూమి పూజ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పేద ప్రజలకు ఫ్యామిలీ డిజిటల్ కార్డ్ అందజేస్తామని అన్నారు, నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు కావడం జరిగిందన్నారు. 70 గజాల భూమిలో 400 స్క్వార్ యాడ్ భూమిలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించడం జరుగుతుందన్నారు. రెండవ విడత లో భూమిలేని నిరుపేదలకు 120 గజాలలో ఇల్లు కట్టిస్తామన్నారు. జనవరి 26న రిపబ్లిక్ డే రోజున ఈ నాలుగు స్కీం లను కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వబోతున్నామని తెలియజేశారు. వ్యవసాయ భూమిలేని కూలీలకు సంవత్సరానికి 12000 రూపాయలు రెండు విడుదలగా కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తామన్నారు. అదేవిధంగా వ్యవసాయానికి యోగ్యంగా ఉన్న భూమంతటికి రైతుబంధు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భావన నిర్మాణ డి వేణుగోపాల్, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో సత్యనారాయణ, ఇరు వర్గాల కార్యకర్తలు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభలను సక్సెస్ చేయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):

గ్రామసభలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. గ్రామసభల నిర్వహణపై సోమవారం ఐడిఓసి కార్యాలయం నుండి మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడివోలు, మున్సిపల్ కమిషనర్, గ్రామ పంచాయతి ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మొదటిదశలో క్షేత్రస్థాయి విచారణ సజావుగా, సక్రమంగా చేశారని అదే స్ఫూర్తితో గ్రామసభలు విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. 16 నుండి 20 వరకు జరిగిన క్షేత్రస్థాయి విచారణ పట్ల భాగస్వాములైన అధికారులను, సిబ్బందిని అభినందించారు. ప్రజలు కూడా సహకారం అందించారని అభినందించారు. 21 నుండి 24 వరకు నిర్వహించనున్న గ్రామసభల్లో ఇందిరమ్మ కమిటీలను భాగస్వాములను చేయాలని ముందస్తు సమాచారం అందించి ఆహ్వానించాలని సూచించారు. గ్రామసభలు ప్రారంభానికి ముందు ప్రభుత్వం నుండి వచ్చిన సందేశాన్ని చదివి వినిపించాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలు, భూపాలపల్లి మున్సిపాలిటీతో సహా 72 గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామసభలు నిర్వహణకు నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం 26 నుండి రైతు భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరణకు ప్రత్యేకంగా 4 కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. వచ్చిన ప్రతి దరఖాస్తును రిజిస్టర్లులో నమోదులు చేయాలని సూచించారు. గ్రామసభల నిర్వహణలో పారదర్శకత పాటించి, ప్రజలతో సానుకూలంగా వ్యవహరించాలని ఆదేశించారు. అన్ని గ్రామసభలలో అర్హులైన కుటుంబాల ముసాయిదా జాబితా ప్రదర్శించాలని తెలిపారు. లబ్దిదారుల జాబితాను చదివి వినిపించిన తర్వాత తుది జాబితాకు గ్రామ సభ ఆమోదం పొందాలని, అట్టి జాబితాలో పొందుపర్చిన వివరాలపై ఏవైనా అభ్యంతరాలు స్వీకరించాలని తెలిపారు.

గ్రామసభలో ముసాయిదా లబ్ధిదారుల జాబితాలో అభ్యర్థనలు వచ్చినచో, అట్టి అభ్యర్థనలను స్వీకరించి సాఫ్ట్-వేర్ లో అదే రోజు డాటా ఎంట్రీ చేయాలన్నారు. గ్రామసభల నిర్వహణపై టామ్ టామ్ ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు. గ్రామసభల్లో గ్రామ పంచాయతీ, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓ లు తప్పని సరిగా పాల్గొనాలని ఆయన సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, పౌర సరఫరాల అధికారి శ్రీనాద్, డిఆర్డీఓ నరేష్, డిపిఓ నారాయణ రావు, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడివోలు, గ్రామ పంచాయతి ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు అందిస్తాం

టేక్మాల్ జనవరి 20 జనం సాక్షి

టేక్మాల్ మండల కేంద్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా,ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ద్వారా అర్హులైన వారికి క్షేత్రస్థాయి పరిశీలన జరిపి పథకాలు అందరికీ అందేలా చూస్తామన్నారు. వ్యవసాయ యోగ్యం గాని భూములను సందర్శించిన కలెక్టర్, సంబంధిత వివరాలతో కూడిన రిజిస్టర్లను తనిఖీ చేసి, గ్రామ సభల నిర్వహణపై అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామసభలు నిర్వహణ సమాచారం ప్రజలకు తెలిసేలా టామ్ టామ్ ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు.16వ తేదీ నుండి 20 వ తేదీ వరకు రెవెన్యూ, వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో వ్యవసాయ యోగ్యమైన, వ్యవసాయం చేయని భూముల సమగ్ర సమాచారం సేకరణ చేసారని తెలిపారు. అట్టి జాబితాను గ్రామసభల్లో లబ్ధిదారుల జాభితా చదివి వినిపినించి తుది జాభితా తయారు చేయనున్నట్లు తెలిపారు. రేషన్ కార్డు రానివారు నూతన రేషన్ కార్డులకు గ్రామ సభలలో దరఖాస్తు అధికారులు స్వీకరిస్తారని తెలిపారు. రేషన్ కార్డులు జారీ అనేది నిరంతర ప్రక్రియని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ తులసిరామ్, ఎంపీడీవో విటల్, ఏవో రాంప్రసాద్, డిటి కిషోర్, ఆర్ఐ శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి రాకేష్,పాల్గొన్నారు.

ఇంటింటా కొత్త రేషన్ కార్డుల సర్వే ప్రక్రియ ప్రారంభం.

ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను తనిఖీచేసిన సబ్ కలెక్టర్. మాయాంక్ సింగ్.

మహదేవపూర్, జనవరి20 (జనంసాక్షి)

ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కొత్త రేషన్ కార్డుల ఇంటింటా వెరిఫికేషన్ టీం తో కలిసి సర్వే ప్రక్రియ మహదేవపూర్ మండలంలో చేపట్టినారు. సర్వే ప్రక్రియలో ప్రత్యేక అధికారులు. అగ్రికల్చర్ ఏవో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. సోమవారం రోజున మహదేవపూర్ ఎడపల్లి గ్రామపంచాయతీలలో లో కొత్త రేషన్ కార్డులు ఫీల్డ్ వెరిఫికేషన్ సర్వే ప్రక్రియను సబ్ కలెక్టర్ మాయాక్ సింగ్ తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అందించడం జరుగుతుందని. గతంలో వచ్చిన దరఖాస్తుల జాబితా సమగ్ర కుటుంబ సర్వే బితాలో విచారణ చేపట్టడం జరుగుతుంది అని జాబితాలో పేర్లు లేని లబ్ధిదారులు ఆందోళన చెందవద్దని ఈనెల 21 నుండి 24 తేదీ మధ్యల నిర్వహిస్తున్న గ్రామ సభల్లో రేషన్ కార్డులు లేని వారు దరఖాస్తులు చేసుకోవచ్చని సబ్ కలెక్టర్ అన్నారు. ఆయన వేంట మహాదేవపూర్ ప్రత్యేక అధికారి వీరభద్రయ్య. ఎంపీడీవో వెంకటేశ్వర్లు డిప్యూటీ తాసిల్దార్ కృష్ణ. పంచాయతీ కార్యదర్శి కల్పన ఉన్నారు.

కాపు కాచి.. బంగారు గొలుసు కొట్టేసి..

అదిలాబాద్ ప్రతినిది. (జనంసాక్షి).

అదిలాబాద్ జిల్లా కేంద్రంలో మళ్ళీ చైన్ స్నాచర్ల బెడద మొదలైంది. ఒంటరి మహిళ కన్పిస్తే చాలు కాపు కాచి వెంబడించి మహిళల మెడలోంచి బంగారు గొలుసులను కొట్టేస్తున్నారు. దొంగలు ఉదయం ఇంక సాయంత్రం వేళలో ఒంటరిగా ఉన్న మహిళలనే టార్గెట్ చేస్తున్నారు. బైక్ పై వచ్చి ఒక్కసారిగా మెడలోంచి గొలుసులను లాక్కెళ్తున్నారు. దీంతోబయటకు వెళ్లాలంటేనే మహిళలు భయపడిపోతున్నారు. తాజాగ ఆదివారం రాత్రి అలాంటి సంఘటనే జరిగింది. జిల్లా కేంద్రంలోని లిటిల్ స్టార్ ప్రైవేట్ పాఠశాల రెండవ గేటు వద్ద స్వప్న అనే మహిళ మెడలోంచి గుర్తు తెలియని దుండగులు బంగారు గొలుసును లాక్కుని పరారయ్యారు. సదరు మహిళ స్కూటీ పై వెళ్లడాన్ని గమనించిన ఇద్దరు దుండగులు బైక్ పై వస్తూ ఆమెను నెమ్మదిగా వెంబడిస్తూ ఆమె వెనకాలే కాపు

కాస్తూ వచ్చారు. సదరు మహిళ ఇంటికి చేరే క్రమంలో స్కూటీని ఆపివేయడం గమనించిన దొంగలు ఎవరు లేని సమయం చూసి మెడలోంచి బంగారు గొలుసునుఎత్తు కెళ్ళారు. బాధిత మహిళా స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చెయ్యగ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసును దర్యాప్తు చేస్తున్నట్లు యస్ ఐ అశోక్ తెలిపారు.

ప్రతి ఒక్కరు పుస్తకాలను పఠించే అలవాటు చేసుకోవాలి

రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 20 (జనంసాక్షి):

ప్రతి ఒక్కరు పుస్తకాలను పఠించే అలవాటు చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి అన్నారు.సోమవారం షాద్ నగర్ నగరంలోని గ్రంథాలయాన్ని ఆకస్మికంగా చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి తనిఖీ చేశారు .ఈ సందర్భంగా గ్రంథాయంలోని పలు రికార్డులను పరిశీలించారు.గ్రంథాలయంలో పాఠకులకు ఏమేమి పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి, ఎంతమంది పాఠకులు వస్తున్నారు అన్న వాటిపై వివరాలు సేకరించారు.సమయ పాలన పాటించాలని, పాఠకులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని ఆదేశించారు.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
21 జనవరి 2025

ఎఫ్‌టీఎల్ నిర్ధారణతోనే సమస్యలకు పరిష్కారం

- నాలుగైదు నెలల్లో పూర్తిచేస్తామన్న హైడ్రా కమిషనర్
- ప్రజావాణిలో మొత్తం 89 ఫిర్యాదుల పరిశీలన

హైదరాబాద్, జనవరి 20 (జనంసాక్షి) : నగరంతో పాటు ఓఆర్ ఆర్ పరిధిలోని చెరువుల ఫుల్ ట్యాంక్ లెవెల్(ఎఫ్ టీఎల్) నిర్ధారణ పూర్తయితే చాలావరకు సమస్యలు పరిష్కారమౌతాయని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ చెప్పారు. నాలుగైదు నెలల్లో ఓఆర్ ఆర్ పరిధిలోని అన్ని చెరువులకు ఎలాంటి సందేహాలకు ఆస్కారం లేకుండా ఎఫ్‌టీఎల్ నిర్ధారణ జరుగుతుందని.. భవిష్యత్తులో చెరువుల కబ్జాకు ఆస్కారం లేకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. బుద్ధభవన్‌లోని హైడ్రా కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఉదయం 11 గంటల నుంచి రాత్రి 7.30 గంటల వరకూ హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించారు. మొత్తం 89 ఫిర్యాదులను హైడ్రా కమిషనర్ పరిశీలించారు. నేరుగా కమిషనర్ ఫిర్యాదులు స్వీకరించి.. అక్కడికక్కడే ఆయా ప్రాంతాలకు చెందిన అధికారులకు వాటిని కేటాయించడంతో పాటు.. క్షేత్ర స్థాయిలో విచారణ చేపడతామని హామీ ఇవ్వడంతో ఫిర్యాదుదారులు సంతోషం వ్యక్తం చేశారు. చెరువులు, పార్కులు, ప్రభుత్వ స్థలాల కబ్జాపై వచ్చిన ఫిర్యాదులను అక్కడికక్కడే క్షుణ్ణంగా పరిశీలించి.. గూగుల్ మ్యాప్స్‌తో పాటు సర్వే ఆఫ్ ఇండియా, ఎన్ ఆర్ ఎస్ సీ(నేషనల్ రిమోట్ సెన్సింగ్) ఇమేజీలను పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఫిర్యాదుదారులకు చూపించి అందులో వాస్తవాలను వాకబు చేశారు. గతంలో ఆయా చెరువులు, ప్రభుత్వ స్థలాలు, పార్కులు ఎలా ఉండేవి.. హైడ్రా వచ్చిన తర్వాత ఎలా ఉన్నాయనేది గూగుల్ మ్యాప్స్, ఎన్ ఆర్ ఎస్ సీ ఇమేజీలను పరిశీలిస్తామన్నారు. హైడ్రా వచ్చిన తర్వాత వెలసిన నిర్మాణాలను (అనుమతులు లేకుంటే) కూల్చివేస్తామన్నారు. అమీన్‌పూర్ చుట్టూ అనేక ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఆ మున్సిపాలిటీ పరిధిలో పూర్తి స్థాయి సర్వే చేయిస్తామన్నారు. మేడ్చల్ జిల్లా నిజాంపేట మున్సిపాలిటీ పరిధిలోనే మేడికుంట చెరువు 45 ఎకరాలా పరిధిలో ఉండేదని.. క్రమీణ కబ్జాలు జరిగి చెరువు కుంచించుకుపోయిందని అక్కడ నివాసం ఉన్న వృద్ధ దంపతులు కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. మేడికుంట చెరువుకు హద్దులు నిర్ధారించి.. ప్రజావసరాలకు బఫర్ జోన్ వినియోగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మేడ్చల్ జిల్లా మల్కాజిగిరి నియోజకవర్గంలోని డిఫెన్స్ కాలనీలో ప్రజావసరాలకు కేటాయించిన వెయ్యి గజాల వరకూ ఉండే స్థలాన్ని స్థానిక ప్రజాప్రతినిధి కబ్జా చేసుకుంటూ వస్తున్నారని డిఫెన్స్ కాలనీ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. మూసాపేటలోని ఆంజనేయనగర్ రోడ్డు నంబరు 9లో 2 వేల గజాల పార్కు స్థలం కబ్జాకు గురి అవుతోందని.. అడ్డుకున్న తమపై దాడికి దిగుతున్నారని స్థానికంగా ఉండే భార్యాభర్తలు వచ్చి ఫిర్యాదు చేశారు. ఈ పార్కును అభివృద్ధి చేయడానికి రూ. 50 లక్షలు ప్రభుత్వం విడుదల చేయడం, శిలాఫలకం వేయడం కూడా జరిగిందన్నారు. ప్రహరీ నిర్మాణానికి జీహెచ్ ఎంసీ ప్రయత్నిస్తుంటే అడ్డుకున్నారని వాపోయారు.

ఇథనాల్ ఫ్యాక్టరీ వద్దేవద్దు!

ఎస్పీ కార్యాలయం వద్ద ఆయా గ్రామాల రైతులు

- జిల్లా అధికారులకు మరోసారి వినతి పత్రాన్ని సమర్పించిన ఆయా గ్రామాల ప్రజలు
- ప్రజల అభిప్రాయం లేకుండా ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టొద్దు : కలెక్టర్, ఎస్పీ

రాజోలి, జనవరి 20 (జనంసాక్షి) : మహమ్మారి ఫ్యాక్టరీ వల్ల తమ గ్రామ సరిహద్దు ప్రాంతంలో నిర్మాణం చేపట్టొద్దని, ఫ్యాక్టరీ అనుమతులను రద్దు పరచాలని లేదంటే తమ ప్రాణాలు తెగించి పోరాటాలు చేస్తామంటూ జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆయా గ్రామాల రైతులు కలెక్టర్ బి.యం సంతోష్, జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావులకు వినతి పత్రాన్ని సమర్పించారు. తమ గ్రామ సరిహద్దు ప్రాంతంలో ఇథనాల్ కంపెనీ వారి వ్యర్థపదార్థాల నిల్వల కోసం పనులు ప్రారంభిస్తున్నారని వాటిని వెంటనే నిలిపివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద ధన్వాడ మాజీ సర్పంచ్ జయరాం రెడ్డి, నరసింహులు, చిన్న ధన్వాడ మాజీ సర్పంచ్ జెమిష్, మాజీ సర్పంచ్ హనుమంతు, చిన్న ధన్వాడ మాజీ సర్పంచ్ కుర్వ లక్ష్మీనారాయణ, మానుదొడ్డి మాజీ సర్పంచ్ సవారీ, సింహ రెడ్డి, పరమేష్ గౌడ్, చిన్నయ్య, తిమ్మప్ప, మహేష్, ఈరన్న గౌడ్, పవన్, దిలీప్ రెడ్డి, శేషి రెడ్డి, రాజాశేఖర్, మహేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ తిరుమల్ రెడ్డి, కుమార్, మానుదొడ్డి, చిన్న తాండ్రపాడు, నౌరోజి క్యాంప్, నసనూరు, చిన్న ధన్వాడ, పచ్చర్ల ఆయా గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకోండి : ఎస్పీ

జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ఇథనాల్ యాజమాన్యంతో మాట్లాడారు. ప్రజల అభిప్రాయం లేకుండా ఫ్యాక్టరీ నిర్మించొద్దని హెచ్చరించినట్లు ఆయన తెలిపారు. ఇథనాల్ ఫ్యాక్టరీ వలన ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటమన్నారు.

జిల్లా కలెక్టర్ సంతోష్ కు వినతి పత్రాన్ని అందజేస్తున్న ఆయా గ్రామాల రైతులు

జగిత్యాల ప్రభుత్వ దవాఖానాలో
అమానవీయ సంఘటన

- చావు బతుకుల్లో ఉన్న వ్యక్తిని పట్టించుకోని వైద్యులు

జగిత్యాల, జనవరి 20 (జనంసాక్షి) : జగిత్యాల జిల్లా ప్రభుత్వ దవాఖానాలో అమానవీయ సంఘటన చోటు చేసుకుంది. ప్రాణం పోయాల్సిన వైద్యులే పట్టనట్లుగా వ్యవహరించారు. బైడ్ పై నుంచి కిందపడి ఓ రోగి చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నా.. ఎంతమందిని పిలిచినా ఎవరు స్పందించలేదు. గంటకు పైగా భూమయ్య బెడ్ కిందే పడిపోయి నరకయాతన అనుభవించాడు. నేను చచ్చిపోతున్న పట్టించుకోవాలని రోదించినా దవాఖాన సిబ్బందిలోని ఏ ఒక్కరి హృదయాన్ని కదిలించలేక పోయింది. ఆయన ఆర్తనాదం అరణ్య రోదనగానే మిగిలిపోయింది. కాగా, బీఆర్ఎస్ హయాంలో ఓ వెలుగు వెలిగిన ప్రభుత్వ దవాఖానులు నేడు పట్టించుకునే నాథుడే లేడని ప్రజలు చర్చించుకుంటున్నారు. వైద్య సిబ్బంది నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

బోధన చేస్తూ గుండెపోటుతో
టీచర్ హఠాన్మరణం

- భద్రాద్రి జిల్లాలో విషాద ఘటన



భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 20 (జనంసాక్షి) : ప్రస్తుతకాలంలో రోజురోజుకీ గుండెపోటు మరణాలు ఎక్కువ అవుతున్నాయి. ఆ వయస్సు..ఈ వయస్సు అనే తేడా లేకుండా..చిన్న పిల్లలు నుంచి పెద్ద వయస్సు వరకు హార్ట్ స్ట్రోక్‌తో మరణిస్తున్నారు..ఇది ఆందోళన కలిగిస్తోంది..ఉరుకుల పరుగుల జీవితం, స్ట్రెస్ ఆహారపు అలవాట్లు ఇవ్వన్నీ గుండెపోటుకు కారణం అవుతున్నాయి. అప్పటి వరకు హుషారుగా పని చేస్తూ..అందరితో కలివిడిగా గడిపిన వారు ఒక్కసారిగా కుప్పకూలి మరణిస్తున్నారు.. తాజాగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో క్లాస్ రూమ్‌లో పాఠాలు బోధిస్తూ ఉపాధ్యాయుడు పిల్లి రమేష్(44) ఒక్కసారిగా కుప్పకూలి గుండెపోటుతో మరణించాడు ప్రభుత్వ ఉపాధ్యాయుడు. దీంతో విద్యార్థులు ,తోటి ఉపాధ్యాయులు.. ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. రమేష్ ప్రతి రోజూ ఖమ్మం నుంచి ఇల్లందు ప్రభుత్వ పాఠశాలకు వచ్చి విధులు నిర్వర్తిస్తున్నారు. సోమవారం ఉదయం ఉపాధ్యాయుడు రమేష్ ఎప్పటి లాగానే ఇల్లందుకు చేరుకోగానే చాతిలో కొంచెం నొప్పి అనిపించడంతో.. ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి గ్యాస్ సమస్యకు సంబంధించిన టాబ్లెట్స్ తీసుకొని వేసుకున్నారు. కాస్త ఉపశమనం అనిపించగానే పాఠశాలకు వెళ్లాడు. పాఠశాలకు వెళ్లి క్లాస్ రూమ్‌లో విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ ఒక్కసారిగా కుప్పకూలిపోయారు.తోటి ఉపాధ్యాయులు ఆయన్ను హుటాహుటిన ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడి డాక్టర్లు సిపిఆర్ చేసి విశ్వప్రయత్నం చేసినప్పటికీ ప్రాణాలు నిలవలేదు. పరీక్షించిన వైద్యులు ఉపాధ్యాయుడు మృతి చెందాడని తెలపగానే తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు కన్నీటి పర్యంతం అయ్యారు. మృతి చెందిన ఉపాధ్యాయుడు స్కూల్ అసిస్టెంట్ హోదాలో ఫిజిక్స్ బోధిస్తున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

కవితమ్మ డాక్టర్‌కు చూపించుకుంటే మంచిది

- పసుపుబోర్డు వ్యాఖ్యలపై రఘునందన్ రావు సెటైర్లు

సంగారెడ్డి, జనవరి20 (జనంసాక్షి) : పసుపు బోర్డు తమ వల్లే వచ్చిందన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై బీజేపీ ఎంపీ రఘునందన్ రావు సెటైర్లు వేశారు. కవిత మంచి డాక్టర్ కు చూపెట్టుకుని తర్వాత మాట్లాడాలని సూచించారు. జైల్లో ఉన్నప్పుడు కవిత ఆరోగ్యం బాగోలేదని వార్తలు వచ్చాయి... చెల్లె కవిత ఇప్పటికి ఆస్పత్రుల చుట్టూ తిరుగుతుంది... మంచి డాక్టర్ కి చూపిస్తే ఆమె ఆరోగ్యం బాగుపడుతుంది. ఆ తర్వాత ప్రెస్ మీట్ పెడితే బాగుంటుందని రఘునందన్ రావు అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు కేటీఆర్ కి రైతులు ఎందుకు గుర్తుకు రాలేదని రఘునందన్ రావు ప్రశ్నించారు. ఎర్రవల్లి ఫామ్ హౌస్ చుట్టూ ఉన్న గ్రామాల్లో రైతులు ఆత్మహత్య చేసుకున్నప్పుడు కేటీఆర్ ఎందుకు స్పందించలేదు. అధికారం పోయాక రైతులపై కేటీఆర్ కి ప్రేమ పెరిగి రైతు ధర్నాలు చేస్తున్నాడని విమర్శలు చేశారు. కాంగ్రెస్ పార్టీ హయాం లోనే అంబేద్కర్ కి అవమానం జరిగింది. కాంగ్రెస్ ఐదున్నర దశాబ్దాలు అధికారంలో ఉండి ఏనాడూ అంబేద్కర్ ని గౌరవించలేదు.కేవలం అంబేద్కర్ జయంతి, వర్ధంతులు తప్ప కాంగ్రెస్ పార్టీ చేసింది ఏమి లేదు. 1950 లో నామినేటెడ్ ప్రధానిగా ఉన్నప్పుడే జవహర్ లాల్ నెహ్రూ రాజ్యాంగానికి తూట్లు పొడిచారు. రెండోసారి ప్రధానిగా ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ తీసుకువచ్చి రాజ్యాంగాన్ని తుంగలో తొక్కారని రఘునందన్ రావు విమర్శించారు.

సాగునీటి మంత్రి ఉత్తమ్ ఇలాఖాలో నీటి ఎద్దడి

- బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు

హైదరాబాద్, జనవరి20 (జనంసాక్షి) : కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది.. రైతన్నకు క'న్నీటి' గోసను తెచ్చిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. పంట పొలాలకు నీళ్ల కోసం రోడ్డెక్కి ఆందోళన చేయాల్సిని దుస్థితిని కల్పించిందని విమర్శించారు. సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సొంత జిల్లా సూర్యాపేటలోనే రైతుల పరిస్థితి ఇలా ఉంటే, రాష్ట్ర వ్యాప్తంగా పరిస్థితి ఏంటని నిలదీశారు. యాసంగి సాగునీటి విడుదల షెడ్యూల్ పేరిట కోట్ల ప్రజాధనం వెచ్చించి ప్రకటనలు ఇచ్చారని హరీశ్‌రావు గుర్తుచేశారు. స్టేజ్ -2 లో భాగంగా తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ తదితర నియోజక వర్గాల్లోని 3,36,630 ఎకరాలకు సాగునీటిని విడుదల చేస్తామని ప్రకటనల్లో పేర్కొన్నారని తెలిపారు. ప్రచారం చేసుకున్నారు గానీ, రైతన్నల పంట పొలాలకు నీళ్లు మాత్రం విడుదల చేయడం లేదని విమర్శించారు. మా ప్రభుత్వ మాటలు నమ్మి నాట్లు వేసిన రైతుల పరిస్థితి ఏం కావాలని సీఎం రేవంత్ రెడ్డిని ఆయన ప్రశ్నించారు. నాట్ల దశలోనే సాగునీటికి గోస పడితే, మన్ముందు సాగు నీరు నీటి సరఫరా ఎలా చేస్తారని నిలదీశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సహా మంత్రుల మాటలు కోటలు దాటితే, చేతలు గడప దాటవు అని మరోసారి రుజువైందని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. అద్భుతాలు చేస్తున్నట్లు భ్రమలు కల్పించడం మానేసి, ఇప్పటికైనా ఆచరణకు దిగాలని హితవుపలికారు. రాజకీయ కక్ష సాధింపు చర్యలు, ప్రతిపక్షాల మీద ఆరోపణలు చేయడం మానేసి, పంట పొలాలకు నీళ్లు అందించాలని సూచించారు. ఆందోళనలో ఉన్న రైతన్నకు దన్నుగా నిలవాలన్నారు. మరోవైపు కాళేశ్వరం జలాలతో నిండుకుండలా రంగనాయక సాగర్ ప్రాజెక్టు డ్రోన్ వీడియోను హరీశ్‌రావు ట్విట్టర్‌లో పెట్టారు. వందలాది కిలోమీటర్లు ప్రయాణించి, రంగనాయక సాగర్‌కు గోదావరి గంగ చేరిందని అన్నారు. ఇది కాళేశ్వరం సృష్టించిన అపురూప దృశ్యం.. అద్భుత జల సౌందర్యమని పేర్కొన్నారు. కాళేశ్వరాన్ని బదనాం చేస్తున్న కబోదుల్లారా.. కన్నులు తెరిచి ఈ సుందర దృశ్యం చూడాలని మండిపడ్డారు. కాళేశ్వరం తెలంగాణకు ప్రాణధార అనే సత్యాన్ని చెరిపేయలేమని గుర్తించాలని సూచించారు.

మళ్లీ సత్య లాంటి మంచి సినిమాలే తీస్తా

- దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ ఎమోషన్

హైదరాబాద్, జనవరి 20 (జనంసాక్షి) : టాలీవుడ్ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ తెరకెక్కించిన 'సత్య' 1998లో విడుదలై బ్లాక్ బస్టర్ హిట్ సాధించిన విషయం తెలిసిందే. మళ్లీ 27 ఏళ్ల తర్వాత ఈ మూవీ మరోసారి థియేటర్స్‌లోకి వచ్చింది. ఈ నేపథ్యంలో.. వర్మ ఎమోషనల్ అవుతూ సోషల్‌మీడియాలో ఓ నోట్ షేర్ చేశారు. 'ఒక సినిమా తీయడమంటే బిడ్డకు జన్మనివ్వడంలాంటిదే. ముక్కలు ముక్కలుగా చిత్రీకరిస్తూ ఉంటాం. కాబట్టి ఫైనల్ అవుట్‌పుట్ ఎలా వస్తుందనేది తెలియదు. షూటింగ్ అయ్యాక దాన్ని చూసినవాళ్లు ఇది హిట్టనో, ఫట్టనో అంటారు. నేను మాత్రం సృష్టించిన అందాన్ని అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తాను. ఎంతోమందికి ఇన్‌స్పిరేషన్‌గా నిలిచిన నా సినిమాను లక్ష్యం లేని నా ప్రయాణంలో ఓ అడుగుగా మాత్రమే భావించారు. రెండు రోజుల క్రితం వరకూ అదే అభిప్రాయంతో ఉన్నాను. నేను సత్య మూవీలోని విషాదం చూసి చలించిపోలేదు. నన్ను నేను చూసుకుని ఏడ్చాను. నన్ను నమ్మిన వారందరికీ చేసిన ద్రోహాన్ని తలుచుకుని అపరాధ భావనతో కుమిలిపోయాను. సక్సెస్, అహంకారం తలకెక్కించుకుని తాగుబోతు నయ్యాను. రంగీలా, సత్య హిట్ అవడంతో నా కళ్లు నెత్తికెక్కాయి. అప్పుడే నా విజన్‌ను కోల్పోయాను. ఎలాగో ఆ తప్పులను సరిదిద్దుకోలేను. కాబట్టి దర్శకుడిగా మొదటి స్థానంలో నిలబెట్టే సినిమాలే తీస్తాను. రెండు రోజుల క్రితం నా కన్నీళ్లు తుడుచుకుంటూ నాకు నేను ఇచ్చుకున్న మాట ఇది. 'సత్య' లాంటి సినిమా తీయలేకపోయినా.. అలాంటివి మీ ముందుకు తేవాలనే ఆలోచన కూడా క్షమించరాని నేరం. దీనర్థం నేను 'సత్య' లాంటి చిత్రాలు తీస్తానని కాదు. ఇందులో చూపించిన నిజాయితీ ఇక మీదట ప్రతి మూవీలో చూపిస్తాను. విలువైన సినిమాలే అందిస్తానని మాటిస్తున్నా' అని రాసుకొచ్చారు.

హామీలు అమలు చేతకాక నిరసనలు అడ్డుకోవడం సిగ్గుచేటు

- మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

హైదరాబాద్, జనవరి20 (జనంసాక్షి) : రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పాలన చేతకాక, ఇచ్చిన హామీలను నెరవేర్చలేక ప్రజల నిరసనను అడ్డుకుంటున్నారని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ సర్కార్ రైతులకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నల్లగొండలో బీఆర్ఎస్ పార్టీ తలపెట్టిన రైతు మహాధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజల పక్షాన పని చేయటం పార్టీల హక్కు అని తెలిపారు. తెలంగాణలో అప్రకటిత ఎమర్జెన్సీ పరిస్థితులు కనిపిస్తున్నాయన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఏ కార్యక్రమం తీసుకున్నదని ప్రభుత్వం అడ్డుకుంటున్నదని ఆరోపించారు. కేటీఆర్ ఏ కార్యక్రమం చేపట్టినా రేవంత్ రెడ్డికి ఎందుకు వణుకు పుడుతుందని ప్రశ్నించారు. నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. కండ్లముందే పంటలు ఎండిపోతుంటే రైతులు పంట చేలకు నిప్పు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను మోసం చేసినందుకు బీఆర్ఎస్ పార్టీ రైతు దీక్షలు రాష్ట్ర వ్యాప్తంగా చేస్తుంది. రేపు నల్గొండలో సభ నిర్వహిస్తామంటే ఈ రోజు పోలీసులు అనుమతి నిరాకరించారు. చేసిన వాగ్దానాలు అమలు చేయాలని ప్రజాస్వామ్యయుతంగా పోరాడుతుంటే అనుమతులు నిరాకరించడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. పోలీసుల తీరును తప్పు పడుతూ కోర్టుకు వెళ్లైనా ధర్నా చేపడుతామని స్పష్టం చేశారు. గతంలో కూడా కుంటి సాకులు చెప్పి అనుమతులు నిరాకరిస్తే కోర్టుకు వెళ్లి మరీ శాంతియుతంగా ధర్నా చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. కేటీఆర్ ఎక్కడికి వెళ్లినా శాంతియుతంగానే ప్రజలు కూడా నిరసన కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా, ఎంత అడ్డుకున్నా రేపటి దీక్ష కొనసాగుతుందని స్పష్టం చేశారు.

ప్రభుత్వ పథకాలపై భారాస నేతలు దుష్ప్రచారం

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మండిపాటు

హైదరాబాద్, జనవరి 20 (జనంసాక్షి) : ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం వ్యవసాయ కూలీలకు రూ.12వేల ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు. హైదరాబా ద్‌లోని గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పథకాలపై భారాస నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. మూడు, నాలుగు కేజీలు అధికంగా తీసుకునేవారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వంలో అధికంగా తూకం వేయడానికి తావులేకుండా కఠిన నిబంధనలు అమలు చేశాం. ఇప్పుడు భారాస నేతలు ప్రతి జిల్లాకు వెళ్లి అస త్యాలు ప్రచారం చేస్తున్నారు. ఇది సరి కాదు. దేశవ్యాప్తంగా రైతులకు ఎప్పుడైనా మేలు జరిగిందంటే అది కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రైతు ప్రయోజనాలకు పెద్దపీట వేస్తూ ముందుకెళ్తాం. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే రూ. 61 వేల కోట్లు రైతుల ప్రయోజనాల కోసం ఖర్చు చేయడమే అందుకు నిదర్శనం' అని ఆది శ్రీనివాస్ తెలిపారు.

బీడీ కార్మికుల ఆందోళన

నిజామాబాద్, జనవరి20 (జనంసాక్షి) : బీడీ కార్మికులకు కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం జీవన భృతి నెలకు 4016 చెల్లించాలని కోరుతూ మెండోరాలో తెలంగాణ బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం బీడీ కార్మికులు ఆందోళన చేశారు. స్థానిక మార్కెట్ నుంచి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఎంపిడీవో వనజ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ముతేన్న మాట్లాడు తు ఎన్నిక ల సమయం లో హామీ ఇచ్చి ఏడాది గడిచిన జీవన భృతి ని పెంచలేదని అన్నారు. రూ.4016 కు పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే పిఎఫ్ కల్గి ఉన్న బీడీ కార్మికులందరికి జీవన భృతి చెల్లించాలని అన్నారు. కార్మిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని ధర్నా

నిజామాబాద్, జనవరి 20 (జనంసాక్షి): మెండోరా మండలం సోన్ పేట్ లో గ్రామభివృద్ధి కమిటీ కి చెందిన ఎకరం భూమిని ప్రభాకర్ అనే వ్యక్తి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని పేర్కొంటూ గ్రామస్తులు సోమవారం మెండోరా తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. గ్రామానికి చెందాల్సిన భూమి గ్రామానికే కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ విషయం పై పోలీస్ స్టేషన్ లో సంప్రదించిన ఎస్ ఐ ప్రభాకర్ కు మద్దతుగా మాట్లాడుతున్నాడని విన్నవించారు. అక్రమ రిజిస్ట్రేషన్ పై చర్యలు తీసుకోని గ్రామభి వృద్ధి కమిటీ పేరా ఎకరం భూమి ని రిజిస్ట్రేషన్ చేయాలని కోరారు. తహసీల్దార్ సంతోష్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఆర్మూర్ గ్రామీణ సీఐ శ్రీధర్ రెడ్డి, ముప్కాల్ ఎస్ఐ రజనీకాంత్ లు వచ్చి ఆందోళన చేస్తున్న వారితో మాట్లాడి ఆందోళన విరమించారు.

కాంగ్రెస్ నేతల పల్లె నిద్ర

నిజామాబాద్, జనవరి 20 (జనంసాక్షి) : స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు పోచారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు వేముల కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపడుతున్న పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల గురించి గ్రామంలో కలియ తిరుగుతూ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మేకల రమేష్ కళాలి అశోక్ గౌడ్ రాజు జగన్ రెడ్డి గ్రామ యూత్ అధ్యక్షుడు ఆసిఫ్ మూడ రాజు తదితరులు పాల్గొన్నారు

త్రిలింగ రామేశ్వరుని దర్శించుకున్న మాలధారులు

నిజామాబాద్, జనవరి20 (జనంసాక్షి) : అతి పురాతన మహిమాన్విత శైవ క్షేత్రమైన తాండూరు త్రిలింగ రామేశ్వర స్వామి శివదీక్ష మాలధారులు సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గం లోని వివిధ గ్రామాలకు చెందిన 30 మంది శివ స్వాములు స్వామివారికి ప్రత్యేక పూజలు , అభిషేకాలు నిర్వహించారు. ఈ ఆలయం శివదీక్ష పరుల కీర్తనలతో మారు మోగింది. అనంతరం అన్న ప్రసాద వితరణను శివమాలదారులు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, మహిళలు, శివదీక్ష స్వాములు పాల్గొన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370